ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital

చవితి వేడుకల్లో అపశ్రుతి
డ్యాన్స్ చేస్తూ 22 యేళ్ల యువకుడు మృతి! 2

భారత్, సింగపూర్ సంబంధాలు బలోపేతం 5

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-9-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 215 పేజీలు: 16 వెల: 6.50

# ప్రజలందరికి ఆరోగ్య బీమా

## ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యసేవలు

సిఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రి మండలి సమావేశం కీలక నిర్ణయం

**మొత్తం 3,257 చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం**

రాష్ట్రంలో కొత్తగా 10 వైద్య కళాశాలల ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం

గ్రామీణ మంచినీటి సరఫరా నిర్వహణ, పర్యవేక్షణ పాలసీలకు గ్రీన్‌సిగ్నల్



**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలందరికి ఆరోగ్య బీమాను ఏపీ ప్రభుత్వం కల్పించింది.ఈ మేరకు ఏపీ మంత్రి మండలి సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ సచివాలయంలో గురువారం కేబినెట్ సమావేశం జరిగింది.ఈ భేటీలో సుమారు 30 అంశాలకుపైగా ఎజెండాగా కేబినెట్ చర్చించింది.వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించే పలు బిల్లులు, చట్ట సవరణలకు ఆమోదం తెలపింది.ఈ క్రమంలోనే ఆయుష్మాన్ భారత్- ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం. ఆమోదం తెలిపింది.దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరక ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్రవేసింది.ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికి హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది.2,493 నెట్ వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యసేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5లక్షల నుంచి రూ.25లక్షల వరకు వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు,20లక్షల మంది ఇతర కుటుంబాలకు వర్తించేలా నూతన విధానాన్ని తీసుకుని వస్తున్నారు. ఇందుకు మంత్రివర్గ ఆమోదం తెలిపింది,ఆతిథ్య హోటళ్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై చర్చించింది, ఆ దిశలో కీలక నిర్ణయం తీసుకుంది. వాహన పన్ను చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. గ్రామీణ మంచినీటి సరఫరా నిర్వహణ, పర్యవేక్షణ పాలసీపై చర్చించి తీర్మానం చేసింది.. ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో పలు సవరణలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏబీ >>2

# 80 పోస్టుల భర్తీకి ఎపిపిఎస్సీ సన్నాహాలు

నెలాఖరులోగా నోటిఫికేషన్లు జారీ

**గ్రూప్1, 2 ఫలితాల జాప్యంపై స్పష్టత ఇచ్చిన ఎపిపిఎస్సీ**

**స్పోర్ట్స్ కోటా జాబితా అందకపోవడమే ఆలస్యానికి కారణమని వెల్లడి**


**7న అటవీ శాఖ ఉద్యోగాలకు స్క్రీనింగ్ టెస్ట్**

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వ ఉద్యో గాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఏపీపీఎస్సీ శుభవార్త అందించింది. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 80 పోస్టుల భర్తీకి త్వరలోనే 20 నోటిఫికేషన్లు జారీ చేయ నున్నట్లు ప్రకటించింది. ఇదే సమయంలో వేలాది మంది అభ్యర్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్రూప్1, గ్రూప్2 ఫలితాల జాప్యంపైనా స్పష్ట త ఇచ్చింది. విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు ఈ వివరాలు వెల్లడించారు. ఈ నెలాఖరు నాటికి కొత్త నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పోస్టుల సంఖ్య తక్కువగా ఉన్నందున, ఈ ప్రకటనలన్నింటికీ కలిపి ఒకే ఉమ్మడి పరీక్ష నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు ఆయన సూచనప్రాయంగా తెలిపారు.

గ్రూప్1, గ్రూప్2 తుది ఫలితాల జాప్యంపై రాజాబాబు మాట్లాడుతూ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) నుంచి స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల తుది జాబితా ఇంకా అందకపోవడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఆ జాబితా అందిన వెంటనే ఫలితాలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. స్పోర్ట్స్ కోటా మినహా మిగిలిన ప్రక్రియ మొత్తం పూర్తయిందని >>2

# 3 నెలల ముందే స్థానిక ఎన్నికలు!

**పురపాలక, పంచాయతిరాజ్ కమిషనర్లకు ఎస్ఇసి లేఖలు**




**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికలు మూడు నెలల ముందుగా 2026 జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. ఐదేళ్ళ పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందుగా ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నీలం సాహ్ని పంచాయితీరాజ్,పురపాలక శాఖల కమీషనర్లకు బుధవారం లేఖలు రాశారు. ప్రస్తుత సర్పంచుల పదవీ కాలం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో...నగరపాలక,పురపాలక సంస్థలు,నగర పంచాయితీల్లో కార్పొరేటర్లు,కౌన్సిలర్ల పదవీ కాలం వచ్చే ఏడాది మార్చితో ముగియనుంది. ఆలోగానే జనవరిలో ఎన్నికల నిర్వహణకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖ ప్రకారం ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు ఇలా ఉండవచ్చునంటున్నారు.2025 అక్టోబరు 15 లోగా వార్డుల పునర్విభజన,రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి.అక్టోబరు 16 నుంచి నవంబరు 15 లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేసి,ప్రచురించాలి.నవంబరు 1 నుంచి 15 లోగా ఎన్నికల >>2

# శ్రీశైలం నుంచి భారీగా లీకేజి



## 3,10 గేట్ల నుంచి దిగువకు వృధాగా పోతున్న నీరు

**హైదరాబాద్,సెప్టెంబరు4,ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు కు చెందిన 3,10నంబరు గేట్లులీక్ కావడంతో దిగువకు వృధాగా నీరు పోతున్నది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్వహణలో ఉన్న శ్రీశైలం డ్యామ్‌కు వర్షాకాలం ఆరంభంలో మరమ్మతులు చేశారు. గేట్లకు లక్షల రూపాయలు వ్యయంచేసి రబ్బరు సీళ్ళు బిగించారు. రెండునెలలుకూడా కాకముందే లీకేజి అరికట్టాల్సిన రబ్బరు సీళ్ళు విఫలమైనాయి. ఇంజనీర్ల పర్యవేక్షణ లేకవడంతో తూతూ మంత్రంగా ఆపరేషన్ అండ్ మేంటనెన్స్ పనులు చేయడంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైంది. శ్రీశైలం డ్యామ్ ఉనికి ప్రమాదంగా లీకేజి మారింది. ఈ సంవత్సరం శ్రీశైలం జలాశయం త్వరగా నిండింది. కానీ ఆ నీటిని నిలుపుకోలేని పరిస్థితి నెలకొంది.శ్రీశైల జలాశయానికి జూరాల నుంచి ఈ ఏడాది జూన్ 1 నుంచి, సుంకేసుల నుంచి జులై 5 నుంచి వరద ప్రవాహం ప్రారంభమైంది. బుధవారం నాటికి 1133.57 టీంఎంసీల వరద నీరు వచ్చి చేరింది. 43 రోజుల పాటు శ్రీశైల జలాశయం గేట్లు ఎత్తారు. వరద >>2

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు హైవేస్ మంత్రిత్వ శాఖ

డ్రైవింగ్ లైసెన్స్ హోల్డర్లు మరియు నమోదిత వాహన యజమానులు వాహన్ మరియు సారథి పోర్టల్‌లో వారి మొబైల్ నంబర్ తప్పక అప్‌డేట్ చేసుకోవలసినదిగా విన్నవించడమైనది. దీని వలన వివరాలు పూర్తిగా కచ్చితంగా మరియు అప్ టు డేట్‌గా ఉండే సహాయం పొందగలుగుతారు. RTOs కు వెళ్లనక్కర్లేకుండా పోర్టల్‌లో మొబైల్ నంబర్ అప్ డేట్ చేసుకొనే విధంగా ఆన్‌లైన్ సౌకర్యం ఏర్పాటు చేయబడింది.




సంబంధిత ఆసక్తి పరులు వివరాలను పరివాహన్ వెబ్‌సైట్ https://parivahan.gov.in/ పై వీక్షించవచ్చును.

మరింత ఎక్కువ స్పష్టతలకు దయచేసి ఇ-మెయిల్: id helpdesk-vahan[at]gov[dot] in మరియు helpdesk-sarathi[at]gov[dot]in కు చేయండి.

CBC 37101/13/0010/2526

05-09pg2fBVTK.qxdO/P:05-09pg2fBVTK.qxd 1/1/02 7:24 AM Page 1





అనంతనాగ్‌లో గురువారం నీట మునిగిన పలు కాలనీలు

## శ్రీశైలం నుంచి భారీగా లీకేజి

>> తగ్గడంతో గేట్లు మూసివేశారు. ప్రస్తుతం జలాశయంలో 883.20 అడుగులు, నీటినిల్వ 205.6627 టీఎంసీలుగా నమోదైంది. ఎగువ నుంచి( జూరాల, సుంకేసుల) 1,73,883 క్యూసెక్కుల వరద వస్తోంది. విద్యుదుత్పత్తి చేస్తూ 66,568 క్యూసెక్కులను నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

## 80 పోస్టుల భర్తీకి ఎపిపిఎస్సీ సన్నాహాలు

>> తెలిపారు. అలాగే గ్రూప్2కు సంబంధించి 1,634 మంది అభ్యర్థుల కంటిచూపు, 24 మంది వినికిడి సామర్థ్యానికి సంబంధించిన వైద్య నివేదికలు కూడా రావాల్సి ఉందని వివరించారు. ఫలితాలపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను నమ్మవద్దని అభ్యర్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక అటవీ శాఖ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి మాట్లాడుతూ.. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు ఈ నెల 7వ తేదీన స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు రాజాబాబు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 287 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు ఓఎంఆర్ షీట్‌పై వివరాలను జాగ్రత్తగా నింపాలని, వైట్‌నర్ వాడినా లేదా సమాధానాలు చెరిపివేసినా ఆ పత్రాలను పరిగణనలోకి తీసుకోబోమని హెచ్చరించారు. ప్రతి మూడు తప్పు సమాధానాలకు ఒక నెగటివ్ మార్కు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## 3 నెలల ముందే స్థానిక ఎన్నికలు!

>> అధికారుల నియామకం పూర్తి చేయాలి.నవంబరు 16 నుంచి 30 లోగా పోలింగ్ కేంద్రాల ఖరారు,ఈవీఎంలు సిద్ధం చేయడం,సేకరణ వంటివి పూర్తి చేయాలి. డిసెంబరు 15 లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి.డిసెంబరు చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి.2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి,అదే నెలలో ఫలితాలు ప్రకటించాలి.

## నేడు మదగడ గిరిజన గ్రామానికి డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 5వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు వ్యాలీ మండలం, మదగడ గిరిజన గ్రామాన్ని సందర్శిస్తారు. మదగడ గ్రామస్తులు నిర్వహించుకునే ఆదివాసీ సంప్రదాయ ఉత్సవం బలి పొరోబ్ లో పాల్గొంటారు. మదగడ గ్రామ పంచాయతీ పరిధిలో మాత్రమే 12 రోజులపాటు నిర్వహించే బలి పొరోబ్ ఉత్సవాలు గత నెల 25వ తేదీన ప్రారంభమయ్యాయి. అల్లూరి జిల్లాతోపాటు మన్యం జిల్లా, ఒడిశా రాష్ట్ర ఆదివాసీలు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. గిరి పుత్రుల ఆహ్వానం మేరకు చివరి రోజు ఉత్సవాలకు ప్రవన్ కళ్యాణ్ గారు హాజరవుతారు.

## మద్యం కుంభకోణంలో సజ్జల భార్గవ్‌రెడ్డి పాత్ర కీలకం!

### 12 కంపెనీల్లో సిట్ సోదాలు

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ గచ్చిబౌలిలో ఉన్న భీమ్ స్పేసెస్ ఎల్ఎల్‌పీ సంస్థ చిరునామాకు వెళ్లి తనిఖీలు చేయగా అక్కడ ఈషా ఇన్‌ఫ్రా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట మరో కంపెనీ కూడా ఉన్నట్లు తేలింది. భీమ్ స్పేసెస్ ఎల్ఎల్‌పీలో సజ్జల భార్గవరెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చంద్రపతి ప్రద్యుమ్న డైరెక్టర్లుగా ఉన్నారు. ఈషా ఇన్‌ఫ్రా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లోనూ ప్రద్యుమ్న డైరెక్టర్‌గా ఉన్నారు. మద్యం ముడుపుల సొమ్మును ఈ కంపెనీల ద్వారా రూటింగ్ చేసినట్లు సిట్ అనుమానిస్తోంది. ఎర్రచందనం స్మగ్లర్, చిత్తూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జి, ఆ పార్టీ తరఫున గత ఎన్నికల్లో పోటీచేసిన విజయానందరెడ్డికి చెందిన నిఖిలానంద అపార్ట్‌మెంట్‌లో సిట్ బృందాలు బుధవారం సోదాలు చేశాయి. అపార్ట్‌మెంట్ పైభాగంలో ఆయన ఇల్లు, కింద కార్యాలయం ఉన్నాయి. సోదాలు చేసినప్పుడు ఆయన కార్యాలయంలో లేరు. సీఎంఆర్ ప్రాజెక్ట్స్ సంస్థ చిత్తూరు నలందానగర్ బీవీరెడ్డి కాలనీలోని నిఖిలానంద అపార్ట్‌మెంట్, డోర్ నంబర్ 2 -1251-4 చిరునామాతో రిజిస్టర్ కావడంతో సిట్ బృందాలు అక్కడికి వెళ్లి తనిఖీలు చేశాయి.

## జిఎస్టీ సంస్కరణలు దసరా గిఫ్ట్

### ప్రజలకు దీపావళి కానుక కూడా ఇస్తాం

### విపక్షాల విమర్శలకు చెక్‌పెట్టిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జిఎస్టీలో తెచ్చిన తాజా సంస్కరణలపై స్పందించిన మోడీ విపక్షా లపై ధ్వజమెత్తారు. ప్రతి ఉత్పత్తి, వస్తువుపైనా కాంగ్రెస్ విపక్షాలు పన్నులువేసాయని, చిన్నపిల్లల వస్తువులు, చాక్లెట్లు మిఠాయిలను కూడా వదల్లేదని ఆయన ఆరోపించారు. నిత్యావసరాలు ఆహారం, వైద్యరంగంలోని మందులపైనా అత్యధిక పన్నులు వేసారని ఆరోపించారు. 2014లో తాను అధికారంలోకి రాకముందు కిచెన్‌లో వాడుకునే సామగ్రి, వ్యవసాయ ఉత్పత్తులు, మందులు, జీవితబీమా వంటి అన్నింటిపైనా పన్నులు ఎలాంటి మినహాయింపులేకుండా విధించారని ఆరోపించారు. టూత్‌పేస్ట్, సబ్బులు, హెయిరా యిల్‌లను 27శాతం పన్నులువేసారని, 18 నుంచి 28శాతం ఆహారం తినడానికి వాడే ప్లేట్లు, కప్‌ప్లేట్లు, స్పూన్లు, చివరకు పండ్లపొడిమీదకూడా 17శాతం పన్నువేసారన్నారు. ఇక చిన్నపిల్లలు తినుబండారాలపైనా కాంగ్రెస్ ప్రభుత్వం 21శాతం పన్నులువేసిందని దుయ్యబట్టారు. కోట్లాదిమంది ప్రజలు విభిన్న రంగాల నిపుణులు 17శాతానికి పన్ను తగ్గించాలనికోరారు. లక్షలాది మంది తల్లులు, సోదరీమణులు స్వయం ఉపాధికి 16శాతం సుంకాలు వేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఇళ్లనిర్మాణమే కష్టంగా మారిందని, 29శాతం సిమెంట్‌పై పన్నులువేసారన్నారు. అలాగే ప్రయాణాలుచేయడం కూడా మధ్యతరగతికి భారంగా ఉండేదని, హోటల్ గదులపై 14శాతం సుంకాలు వేసారన్నారు.

## పక్షి ఢీకొని నిలిచిపోయిన ఎయిరిండియా విమానం

**గన్నవరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** గన్నవరం విమానాశ్రయంలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. విమానం టేకాఫ్ అయ్యే సమయంలో పక్షి ఢీకొట్టడంతో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి విమానాన్ని నిలిపివేయటంతో ప్రమాదం తప్పింది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం బెంగుళూరు నుండి గురువారం ఉదయం 7.45 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంది. తిరుగు ప్రయాణంలో 100 ప్రయాణికులతో బయలుదేరిన విమానం గన్నవరం విమానాశ్రయంలో టేకాఫ్ కు రన్‌వేపై స్పీడ్ అందుకునే క్రమంలో విమానాన్ని పక్షి ఢీకొట్టింది. ప్రమాదాన్ని గమనించి అప్రమత్తమైన పైలట్ విమానానికి అత్యవసర బ్రేక్‌లు వేసి నిలిపివేసారు. వేగం అందుకుంటున్న క్రమంలో బ్రేక్‌లు వేయటంతో విమానం కుదుపులకు గురయ్యింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందగా విమానం నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన పైలట్ విమానాన్ని టాక్సీవేలోకి తీసుకువచ్చి నిలిపివేసారు.విమానంలోని ప్రయాణికులందరినీ టెర్మినల్ భవనంలోకి తరలించారు.కొంతమంది ప్రయాణికులు తమ ప్రయాణాన్ని రేపటికి వాయిదా వేసుకోగా మిగిలిని వారిని వేరే విమానంలో హైదరాబాద్ మీదుగా బెంగుళూరుపంపించారు. దెబ్బతిన్న విమానానికి మరమత్తులు చేపట్టారు.

## చవితి వేడుకల్లో అపశ్రుతి డ్యాన్స్ చేస్తూ 22 యేళ్ల యువకుడు మృతి!

**విజయనగరం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లా కేంద్రంలో జరుగుతున్న చవితి వేడుకల్లో విషాదం చోటు చేసుకుంది. వేడుకల్లో భాగంగా చెవులు దద్దరిల్లేలా వినిపిస్తున్న డీజే సౌండ్ మరో ప్రాణాన్ని బలిగొంది. అది కూడా నిండా పాతికేళ్ళు కూడా నిండని యువకుడిని బలి తీసుకుంది. జిల్లా కేంద్రంలోని బొబ్బాదిపేటలో వినాయక నిమజ్జనంలో డీజే సౌండ్ బాక్సుల ముందు డాన్స్ చేస్తూ బొబ్బాది హరీశ్ (22) అనే యువకుడు ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు. హుటాహుటిన ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. అప్పటికే అతడి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. ఆస్పత్రికి వచ్చేటప్పటికే అతడు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అతడు ఇటీవల క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగం కూడా సాధించాడు. సంబరాల సంగతి ఎలా ఉన్నా డీజేలో వచ్చే భారీ శబ్దాల ధ్వని గుండెపై ఎఫెక్ట్ చూపిస్తుందని వైద్యులు పదే పదే హెచ్చరిస్తున్నారు.

## వారం - వర్జ్యం

05-09-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి రా.3.11
శ్రవణ రా.11.34
వర్జ్యం : రా.3.27-తె.5.00
దు.ఉ.8.25-9.15, 2) మ.12.32-మ.1.22
శుభసమయం : ఉ.6.30-7.15,సా.7.30-8.10
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీకు సానుకూల పడని వ్యవహారాలు అనూహ్యంగా సానుకూలపడతాయి.

**వృషభం:** సమాజంలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించడానికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేసుకొంటారు.

**మిథునం:** తనఖాలో ఉంచిన డాక్యుమెంట్లను విడుదల చేసుకుంటారు. వాహనయోగం.

**కర్కాటకం :** ఇతరులకు సైతం సహాయ సహకారాలు అందించగలుగుతారు. వస్తు సేకరణ.

**సింహం:** వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు.

**కన్య :** వీసా పాస్‌పోర్ట్ అంశాలు కలిసి వస్తాయి. రాజకీయ విభేదములకు ఆస్కారమున్నది. జాగ్రత్త వహించండి.

**తుల :** స్వంత విషయములలో ఇతరుల జోక్యమును రానీయకండి. పంచాయితీలు మధ్యవర్తిత్వము రాణించరు.

**వృశ్చికం:** వ్యతిరేక వాతా వరణంలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** నష్టం రావలసిన చోట నష్టం రాదు. స్పెక్యులేషన్ మధ్యస్తంగా ఉంటుంది.

**మకరం:** కొద్దిపాటి మానసిక ఆందోళనకు గురి చేసినా, ఆచరణలో చెడుఫలితాలను మాత్రం ఇవ్వదు.

**కుంభం:** విదేశాలలోని మీ బంధుమిత్ర వర్గ సహాయసహకారాలు అందుతుంటారు.

**మీనం :** ముఖ్యమైన జటిలమైన సమస్యలు పరిష్కారమవుతాయి. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రజలందరికి ఆరోగ్య బీమా

>> పీఎం జేఏవై డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ స్కీమ్ హైబ్రెడ్ మోడ్‌లో యూనివర్శియల్ హెల్త్ పాలసీ తయారీ అమలుకు మంత్రిమండలిలో ఆమోదం తెలిపింది టెండర్ కమిటీలో స్వల్ప మార్పులు చేసి ప్రీబిడ్‌కు ఆమోదం తెలిపింది. జనవరి 1, 2025 తర్వాత చేయాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకోంది. ఏపీ మున్సిపాలిటీ యాక్ట్ 1965, ఏపీసీఆర్డీఏ యాక్ట్ 2014, ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్ 2016లను సవరణ చేయడంతోపాటు డ్రాఫ్ట్ ఆర్డినెన్స్ జారీ ద్వారా యూఎల్బీ, యూడీఏ, ఏపీసీఆర్డీఏ రాజధాని ప్రాంతం మినహాయించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన భవనాలకు ఫీనలైజేషన్ చేస్తూ రెగ్యూలరైజ్‌కు అవకాశం కల్పించింది ఆగస్టు 28వ తేదీన నిర్వహించిన ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా మదర్ డెయిరీ ఫ్రూట్ అండ్ వెజిటేబుల్ ప్రైవేట్ లిమిటెడ్, ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లకు కేబినెట్ ఆమోదం తెలపనుంది.

ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు, ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయ్యేలా చూసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, అధాని విల్మర్ లిమిటెడ్, ధైరోమర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, రామ్ సై బయో ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సర్వరాయ షుగర్స్ లిమిటెడ్, పట్టాడి ఆగ్రోఫుడ్స్‌లకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహం అందజేయడంపై చర్చించి నిర్ణయం తీసుకుంది. ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా అపోలో టైర్స్ లిమిటెడ్ సంస్థ గ్రౌండింగ్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది ఎస్ఐపీబీ నిర్ణయాల్లో భాగంగా వరాహ ఆక్వా ఫామ్స్ , అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రపెన్యూర్స్ ఆఫ్ ఇండియా, జె కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రతిపాదనల ద్వారా పీపీపీ పార్క్ పాలసీని అనుసరించి ప్రైవేటు ఎంఎస్‌ఎంఈ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలపింది. ఎస్ఐపీబీ నిర్ణయాల్లో భాగంగా పీపీపీ పార్క్ పాలసీని అనుసరించి ప్రైవేట్ మెగా ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు ఇఫ్కో కిషాన్ సెజ్ లిమిటెడ్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

**పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలలు**

కొత్త వైద్య కళాశాలల విషయంలోను కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. రెండో దశలో మిగిలిన ఆరు ప్రాంతాల్లోని వైద్య కళాశాలలను పీపీపీ కింద ఏర్పాటు చేసేందుకు ఫీజిబిలిటీ రిపోర్టు సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఆదోని, మదనపల్లి,మార్కాపురం, పులివెందుల, పెను గొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సిపట్నం, బాపట్ల , పార్వతీపురంలో నూతనంగా పది మెడికల్ కాలేజీలు ఏర్పాటుకు పీపీపీ మోడ్‌లో కేబినెట్‌ఆమోదించింది. వీటిలోఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందుల లో ఫేజ్1లో పీపీపీ మోడ్‌లో చేపట్టాలని నిర్ణయం తీసు కోంది మిగిలిన ఆరు మెడికల్ కళాశాలలకు ఫీజిబిలిటీ రిపోర్ట్, డ్రాఫ్ట్ ఆర్‌పీఎఫ్, కనెక్షన్ అగ్రిమెంట్ ఆమోదం తెలిపింది. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టు నివారణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు. భావ ప్రకటన స్వేచ్ఛ ఉండొచ్చు కానీ అది శృతి మించ కూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల నివారణకు తీసుకురావాల్సిన విధి విధానాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. హోంమంత్రి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని, పార్థసారథిలతో ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కొత్త చట్టం తీసుకొచ్చేందుకు నిబంధనల రూపకల్పనకు ఉపసంఘం కృషి చేయనుంది.తప్పుడు పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు ఉండేలా చట్టం ఉండాలని సీఎం వ్యాఖ్యానించారు. అక్రమ నిర్మాణాలు క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇకపై ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా అధికారులు కఠినంగా ఉండాలని చంద్రబాబు ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాల పై సహచరులతో చర్చించారు.జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రివర్గం అభినందనలు తెలిపింది. భారత్ త్వరలోనే ప్రపంచంలో తొలి 3 స్థానాల్లో ఉంటుందని సీఎం అభిప్రా యపడ్డారు. 2047 లక్ష్యాలకు అనుగుణంగా మొదటి స్థానంలో నిలుస్తామని సీఎం వెల్లడించారు. కేంద్రం తీసు కున్న ఈ నిర్ణయం భారతీయ సామాన్య,మధ్యతరగతి వర్గాలకు అత్యంత ప్రయోజనకరమన్నారు. మంత్రి వర్గ సమావేశం ముగిసిన సందర్భంలో సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులతో మాట్లాడుతూ మనం రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల లభ్యతను కల్పించామన్నారు.ఈ విషయంలో మంత్రులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఎరువులు రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## వరద వణుకులో ఉత్తరాది

### ఢిల్లీ, రాజస్థాన్, కాశ్మీర్, పంజాబ్, హిమాచల్‌లో భారీ వర్షాలు

### పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టిన ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్



ఢిల్లీ శివార్లలో యమునా నది ఉధృతికి నీటమునిగిన కాలనీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఉత్తరాది రాష్ట్రాలను జోరు వానలు వణికిస్తున్నాయి. దిల్లీ, జమ్మూకశ్మీర్, పంజాబ్‌లలో వరద ప్రభావం తీవ్రంగా ఉంది. దిల్లీలో యమునా నది ప్రమాద స్థాయి 205.33 మీటర్లు దాటి ప్రవహిస్తోంది. పాత రైల్వే వంతెన వద్ద యమునా నది ప్రవాహం 207 మీటర్లకు చేరుకుంది. దీనివల్ల నిగమ్‌బోధ్ ఘాట్, యమునా బజార్ ప్రాంతాలు చెరువులను తలపిస్తు న్నాయి. కాళిందికుంజ్‌లోని పలు ప్రాంతాలు, విశ్వకర్మ కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వదరలు అతలాకుతలంచేస్తుండటంతో లోతట్టు ప్రాంతాలప్రజ లను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఓల్డ్‌ఉస్మాన్‌పుర్, ఓల్డ్ గడీ మాండూ గ్రామాల్లోకి వరద చేరడంతో 2500 మందిని, వారి పెంపుడు జంతువులను సురక్షితప్రాంతాలకు తరలించారు.లోతట్టు ప్రాంతాలప్రజల్ని నాలుగు బృందా లు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. మరో 18 బృందాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో యమునా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. నోయిడా సెక్టార్ 167 సమీపంలోని ప్రాంతాలు జలమయమయ్యాయి. సరయూ నది కూడా ఉధృతంగా ప్రవహిస్తుండగా పరివా హక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. అటు రాజస్థాన్‌లోనూ జోరు వానలు కురుస్తున్నాయి. జైపుర్‌లోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. టోంక్ రోడ్ సమీపంలో జనజీవనం అస్తవ్యస్తమైంది. పంజాబ్, హరియాణాల్లోనూ వర్షాలు దంచికొడుతున్నాయి. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక సామగ్రిని పడవల ద్వారా చేరవేస్తున్నారు. జిరాక్‌పుర్‌లో భారీ వర్షం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పంజాబ్‌లో వరదల కారణంగా మృతుల సంఖ్య 30కి చేరింది. హరి యాణాలోని ఘగ్గర్ నదిలో నీటిమట్టం భారీగాపెరిగింది. చండీగఢ్‌లో జకీర్ హుస్సేన్ రోస్ గార్డెన్ వద్ద వరద పరిస్థితి తీవ్రంగా ఉంది. పంచ్‌కులలో పాఠశాల విద్యార్థులు వెళ్తున్న వాహనంపై చెట్టు విరిగిపడి, పలువురికి గాయాలయ్యాయి. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ఎగువప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. అఖ్నూర్‌లో చీనాబ్ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సమీపంలోని గర్ఖాల్ గ్రామంలోకి భారీగా వరద చేరగా పెద్ద సంఖ్యలో ఇళ్లు నీట మునిగాయి. సుమారు 50 మంది వరదల్లో చిక్కుకోగా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. ఉధంపూర్‌లోని ధార్డ్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి జమ్మూశ్రీనగర్ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లో పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఆర్మీ, విదీళినీ, లీదీళినీ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ఛత్తీస్‌గఢ్ బలరాంపుర్ జిల్లా ధనేష్‌పుర్ గ్రామంలో ఓ చిన్న డ్యామ్ కూలి ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు గల్లంతయ్యారు. మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోందని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని.. అధికారులను ఆదేశించారు.

# తురకపాలెంకు కదిలిన అధికార యంత్రాంగం

### మరణాలకు దారితీసిన అంశాల నమోదుకు చర్యలు

### రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ వెల్లడి

### గ్రామంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితోపాటు అధికార యంత్రాంగం పర్యటన



మీడియాతో గుంటూరు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 4:** గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో మరణాలకు దారితీసిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి కారణాల నమోదుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ తెలిపారు. గురువారం గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో గత రెండు నెలలలో 20 మరణాలకు దారితీసిన కారణాలను పరిశీలించడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మితో కలసి గ్రామంలో పర్యటించారు. తొలుత గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను పరిశీలించి అక్కడ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను, పరీక్షల వివరా లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ మీడి యా వారితో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని శాఖల నుండి మెకాని జంను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో ప్రతి రోజు సమీక్షించడం జరుగుతుందన్నారు. ఇది ఒకే గ్రామంలో జరగడం వలన దినపత్రికలల్లో, టీవీ న్యూస్ ఛానెల్స్‌లో ప్రసారం అవుతున్నందున ఇందుకు గల కారణాలను తెలుసుకోవడానికి నిపు ణుల బృందాన్ని రెండు రోజుల క్రితం ఏర్పాటు చేయడం జరిగిం దని, బృందం ప్రాథమిక నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. నివేదిక ప్రకారం నిర్ణయానికి రావడం సాధ్యపడదని, మెలైడియోసిస్ అని, ఆల్కహాల్ అని చెపుతున్నారని, రక్త నమూనాల పరీక్షల నివేదిక అనంతరం కారణాలను విశ్లేషించడం జరుగుతుందన్నారు. త్రాగుడు అలవాటు ఉన్నవారు 9 మంది చనిపోయారని చెపుతున్నారని, కేవలం త్రాగుడు వలనే చనిపోయారని చెప్పడం సరికాదన్నారు. గ్రామం గురించి సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రసారం చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు పరిస్తితి అదుపులోనే వుందని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదన్నారు. 12 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరి నుండి బ్లడ్, యూరిన్‌శాంపిల్స్ తీసుకుని 45 పారామీ టర్స్ క్రింద టెస్ట్ చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఎవరికైనా జ్వరం వుంటే బ్లడ్ కల్చర్ చేస్తున్నామని, ఇప్పటి వరకు 32 మందికి బ్లడ్ కల్చర్ కి శాంపిల్స్ సేకరించడం జరిగిందన్నారు. జ్వరం వున్నవారు మెడికల్ క్యాంపుకు వచ్చి రక్తనమూనాలు అం దించాలని, రాలేని వారు తెలియజేస్తే వైద్య బృందం ఇంటికి వెళ్ళి రక్త సేకరణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు కోసం 14 మందితో ల్యాబ్ టెక్నీషియన్స్‌తో బృందాన్ని నియమించడం జరిగిందన్నారు. కల్చర్ టెస్ట్‌రిపోర్ట్‌కు 72 గంటలు పడుతుందన్నా రు. రిపోర్ట్స్ వచ్చిన తరువాత ఎటువంటి యాక్షన్ ప్లాన్ రూపొం దించాలో నిర్ణయం తీసుకొని పకడ్బంధీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన పని లేద ని జిల్లా కలెక్టర్ చెప్పినట్లు ప్రతి నెల సాధారణ డెత్‌రేట్ వుం దన్నారు. జూలై, ఆగష్టు మాసాలలో ఎక్కువ మంది చనిపోయి నందున అందుకు గలకారణాలను విశ్లేషించడం జరుగు తున్నదన్నారు. రెండు మూడు రోజులలో కారణాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. చనిపోయిన బాధిత కుటుంబ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ బదులిస్తూ ప్రభుత్వం నుండి చనిపోయిన వారి మెడికల్ బిల్స్ తీసుకుని సీయంఆర్ఎఫ్ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ తురకపాలెం గ్రామంలో గత రెండు నెలలుగా మరణాలు ఎక్కువగా వున్నాయని , ప్రభుత్వం మెడికల్ టీం ను పంపి గ్రామంలో ఎంత మంది చనిపోయారు , ఏ వ్యాధి కారణంతో చనిపోయారు , ఏఏ ఆసుపత్రులలో చికిత్స తీసుకున్నారు తదితర అంశాలపై నివేదిక తీసుకోవడం జరిగిందన్నారు. జనాభా ప్రాతిపదికన సంభవించే సహజ మరణాల కన్నా జూలై , ఆగష్టు మాసాలలో ఎక్కువ మరణాలు సంభవించినందున ఇందుకు గల కారణాల అన్వేషణ కోసం జీజీహెచ్ , గుంటూరు మెడికల్ కళాశాల నుండి డాక్టర్స్ ను నియమించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 14 టీములను జనరల్ మెడిసిన్ , బయోకెమిస్ట్రీ , పాథాలజీ , మైక్రో బయోలాజీ , తదితర ఆరు విభాగాల నుండి బృందాలను నియమించడం జరిగిందన్నారు. వీరితో పాటు రెగ్యులర్ మెడికల్ స్టాఫ్ , ఆశా వర్కర్లను కూడా నియమించడం జరిగిందన్నారు. ఈ టీములన్ని ఈ నెల రెండవ తేదీ నుండి గ్రామంలో ఇంటింటికి మరియు మెడికల్ క్యాంప్ వద్ద సర్వే చేపట్టడం జరుగుతున్నదన్నారు. గ్రామంలో 870 గృహాలు వున్నాయని , ఇప్పటి వరకు 400 గృహాలను సర్వే చేయడం జరిగిందని , మిగిలిన గృహాలను రెండు రోజులలో సర్వే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మరణాలు ఇక్కడే ఎక్కువగా ఎందుకు జరుగుతున్నాయో మల్టీ డిపార్ట్మెంట్ ఎనాలసిస్ చేపట్టడం జరుగుతున్నదన్నారు. వాటర్ శాంప్లిల్స్ టెస్టింగ్ కు ఇవ్వడం జరిగిందని , కెమికల్ ఎనాలసిస్ రిపోర్ట్ సాధారణంగానే వుందన్నారు. బ్యాక్టీరియ లాజికల్ రిపోర్ట్ అందవలసి వుందన్నారు. సాయిల్ టెస్ట్ కూడా చేపట్టడం జరిగిందన్నారు. మరణాలకు గల కారణాలు తెలియాలంటే మూడు రోజులు సమయం పడుతుందన్నారు. మూఢనమ్మకాలపై ప్రజల్లో వున్న భయాలను పోగొట్టేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. క్వారీ నుండి ఏర్పడే పొల్యూషన్ ను అధ్యయనం చేయడానికి టీమును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చనిపోయిన వారికి సంబంధించి మెడికల్ బిల్స్ చెల్లింపుకు సీయంఆర్ఎఫ్ కు పంపడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, పత్రికలలో ప్రజలను భయాందోళనకు గురి చేసే విధంగా నిరాధార వార్తలు వ్యాప్తి చేయకుండా వుండాలని కోరుతున్నానన్నారు. ఈ పర్యటన కార్యక్రమంలో ఆర్ డి ఓ కె.శ్రీనివాస రావు , జెడ్ పీ సీఈఓ జ్యోతిబసు, డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**తురకపాలెంలోని మరణాల కారణాలపై సమగ్ర అధ్యయనం చేయాలి-మంత్రి శ్రీ సత్యకుమార్**

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఉన్నతాధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశాలుసర్వైలెన్స్ వ్యవస్థను పటిష్ఠం చేయాలి,తురకపాలెం మరణాలపై మంత్రి సమీక్ష.. గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలోని మరణాలకు దారితీసిన కారణాలను సమగ్రంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ న్యాయవాదుల పారితోషికంపై స్పష్టత

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు ధిక్కరణ కేసుల్లో అధికారుల తరపున వాదనలు వినిపించిన ప్రభుత్వ న్యాయవాదులకు జీపీకి చెల్లించే పారితోషికం రెమ్యూనరేషన్ విషయంలో స్పష్టతనిస్తూ ప్రభుత్వం బుధవారం జిఓ జారీ చేసింది. కోర్టు ధిక్కరణ కేసుల్లో ఎంత మంది ప్రతివాదులు,అధికారులు ఉంటే అంతమంది తరపునా జీపీలు వేర్వేరుగా వకాలత్‌లు దాఖలు చేసినట్లు,ఒక్కో అధికారికి రూ.5వేల చొప్పున రెమ్యూనరేషన్ చెల్లించాలంటూ కొన్ని శాఖల నుంచి క్లెయింలు వస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ఆయా కేసుల్లో ముఖ్య శాఖకు సంబంధించిన అధికారి విషయంలోనే జిపి పారితోషికం చెల్లిస్తారని, ఎంతమంది ప్రతివాదులు ఉంటే వారందరికీ కాదని స్పష్టం చేసింది. బహుళ చెల్లింపులను నిలువరించేందుకు,చెల్లింపుల్లో ఒకే విధానాన్ని అనుసరించేందుకు...కోర్టు ధిక్కరణ కేసులలో సంబంధిత శాఖ...క్రియాశీలక మైనది,ముఖ్య మైనది అని తెలుపుతూ మిడిల్ లెవల్ ఆఫీసర్ హోదాకు తగ్గని అధికారి సర్టిఫికేషన్ ఇవ్వాలని పేర్కొంది. ఈ విధానాన్ని అన్ని శాఖలూ పాటించాలని స్పష్టం చేసింది.

## జిఎస్టీ శ్లాబ్‌లు తగ్గిస్తూ కేంద్రం నిర్ణయంపై సిఎంచంద్రబాబు హర్షం



**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** జీఎస్టీ స్లాబ్‌లు తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. జీఎస్టీ స్లాబ్ లను మారుస్తూ తీసుకువచ్చిన సంస్కరణల్ని స్వాగతిస్తున్నట్టు ట్వీట్ లో సీఎం సేక్కొన్నారు. నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్యరంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పన్నులు గణనీయంగా తగ్గుతాయన్న సీఎం ఈ నిర్ణయం పేదలకు వరంగా, అభివృద్ధి కారకం. సమాజంలోని వేర్వేరు వర్గాలకు ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుందనీ పేర్కొన్న ముఖ్యమంత్రి విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి అభినందనలు తెలియచేస్తున్నాననీ ట్వీట్ లో పేర్కొన్న ముఖ్యమంత్రి పౌరులకు ఉపకరించేలా తీసుకున్న ఈ నెక్స్ట జనరేషన్ జీఎస్టీ సంస్కరణలు పన్నుల వ్యవస్థను వ్యూహాత్మకంగా మార్చడంతో పాటు ప్రతీ భారతీయుడి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయనీ స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు జీఎస్టీ స్లాబ్ లను మారుస్తూ తీసుకువచ్చిన సంస్కరణల్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. ఫలితంగా నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్య రంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పన్నులు గణనీయంగా తగ్గుతాయని చెప్పారు.ఈ నిర్ణయం పేదలకు వరంగా, అభివృద్ధి కారకంగా ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. సమాజంలోని వేర్వేరు వర్గాలకు, ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.. జీఎస్టీ స్లాబ్స్ తగ్గిస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి అభినందనలు తెలియచేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సవరణలపై ఇచ్చిన హామీని నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ఇప్పుడు జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా తదుపరి తరం సంస్కరణలను ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు పవన్ కల్యాణ్. పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల ఆరోగ్య సంరక్షణకు ఇది గణనీయమైన ఉపశమనమని చెప్పుకొచ్చారు. విద్య, బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించడం వల్ల ప్రజలకు భారం లేకుండా ఉంటుందని వెల్లడించారు. పేదల భవిష్యత్తును మరింత వృద్ధి చేయడాన్ని తాను ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.

జీఎస్టీపై కేంద్ర ప్రభుత్వం చేసిన సంస్కరణలు (బిళీగి ట్ట్కి) కోట్ల కుటుంబాల కష్టాలను తగ్గిస్తాయని కొనియాడారు. ప్రజల సంక్షేమంపై స్పష్టమైన దృష్టితో ఈ సంస్కరణలను తీసుకు వచ్చినందుకు ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రైల్వే వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి : జిఎం ఎస్‌కె శ్రీవాత్సవ



రైల్వే జోనల్ వినియోగదారుల సమావేశంలో మాట్లాడుతున్న జీఎం ఎస్‌కె శ్రీవాత్సవ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 4,ప్రభాతవార్త** రైల్వే వినియోగదారుల సమస్యల పరిష్కారానికి దక్షిణ మధ్య రైల్వే అహర్నిషలు కృషి చేస్తుందని జనరల్ మేనేజర్,జెడ్ఆర్‌యూసిసి చైర్మన్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ,డిప్యూటీ జనరల్ మేనేజర్,కార్యదర్శి ఉదయ్‌నాథ్ కోట్లలు అన్నారు. రైల్ నిలయంలో నిర్వహించిన 76వ జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఏపి రాష్ట్రానికి చెందిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, అమలాపురం ఎంపి జీఎం హరీష్ బాలయోగి,సభ్యులు రవి అగర్వాల్,కె నాగేశ్వర్ రావు, ఎ వెంకట రంగయ్య తో పాటు మరో 17మంది సభ్యులు,దక్షిణ మధ్య రైల్వేకి చెందిన వివిధ విభాగాల ప్రధాన అధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, కార్యదర్శి ఉదయ్‌నాథ్ కోట్లలు సమావేశంలో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ రైల్వే జోన్ సాధించిన విశేష పనితీరును వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే తొలి ఐదు మాసాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒరిజినేటింగ్ రెవెన్యూను రూ.8,593కోట్ల స్థూల ఆదాయాన్ని అర్జించామని తెలిపారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 60.4మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడంతో పాటు నిర్మాణంలో ఉన్న నూతన రైలు మార్గాలు మినహా వందశాతం విద్యుదీకరణ పూర్తి చేసామని,దక్షిణ మధ్య రైల్వే మీదుగా మొత్తం 6532రూట్ కి.మీలలో 4655రూట్ కి.మీలకు భారతీయ రైల్వేల స్వదేశీ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ అయిన కవచ్ తాజావర్షన్ 4.0మంజూరు చేయబడిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పన,అనుసంధానం పెంపు గురించి వివరిస్తూ ప్రత్యేక శ్రద్ధతో మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేశామని కాజీపేట-బల్హార్షా, కాజీపేట-విజయవాడ, విజయవాడ- గూడూరుల మధ్య త్రిప్లింగ్ రైలు మార్గాలు చివరి దశలో ఉన్నాయన్నారు. జోన్‌లో 78స్టేషన్లలో సిసిటివి నిఘా వ్యవస్థ ఏర్పాటు, మరో 453స్టేషన్లకు ప్రతిపాదనలు జరుగుతున్నాయి. స్టేషన్ పునరాభివృద్ధి,ప్రయాణికుల సౌకర్యాలు, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 119స్టేషన్ల పునరాభివృద్ధి జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ బేగంపేట, కరీంనగర్,వరంగల్లు స్టేషన్లను మే 2025లో ప్రారంభించారని తెలిపారు. ప్రయాణికులకు అధునాతన సౌకర్యాలను అందించడంలో భాగంగా 208లిఫ్టులు, 92ఎస్కలేటర్లు ప్రస్తుతం పనిచేస్తున్నాయని, ఈ ఏడాది మరో 7లిఫ్టులు,4 ఎస్కలేటర్లను ప్రారంభించామని భద్రతా వేగవంతం చేశామని చెబుతున్నారు.

## పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

### - మంత్రి ఎన్ఎండి ఫరూక్

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎటీ పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ అభ్యర్థులకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనార్టీస్ (సిఇడిఎం) ఆధ్వర్యాన ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మెగా డిఎస్‌సిలో సిఇడిఎం ఆధ్వర్యాన శిక్షణ పొందిన 152 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైనట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మైనార్టీ సంక్షేమశాఖ నేతృత్వంలో కేంద్ర, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే వివిధ ఉద్యోగాలకు జరగబోయే పోటీ పరీక్షల కోసం సిద్ధమయ్యే మైనార్టీ విద్యార్థులకు ప్రముఖ కోచింగ్ సెంటర్లలో నైపుణ్యం కలిగిన సిబ్బందితో శిక్షణ ఇస్తున్నామన్నారు. మెగా డిఎస్‌సి పరీక్షలకు సిఇడిఎం పర్యవేక్షణలో 1,780 మంది మైనార్టీ అభ్యర్థులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో 1,200 మంది అభ్యర్థులు అర్హత కంటే ఎక్కువ మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఉచిత శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని విజయం సాధించి ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన 152 మందిని ఆయన అభినందించారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1కోటి విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లలో ఒకటైన ఎస్వీప్రాణదాన ట్రస్ట్‌కు ఏకంగా ఓ దాత కోటిరూపాయలుపైగా విరాళం అందించాడు. తూర్పుగోదావరిజిల్లా వెలివెన్నుకు చెందిన శశి విద్యాసంస్థల అధినేత రవికుమార్ బురుగుపల్లి సంస్థ తరపున గురువారం ఉదయం ఈ భారీ మొత్తాన్ని అందజేశాడు. టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడును ఆయన క్యాంపు కార్యాలయంలో కలసిన శశివిద్యాసంస్థల అధినేత రవికుమార్ దంపతులు 1,01,11,111 రూపాయలు విరాళాల డిడిని అందజేశాడు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.

## శ్రీవారి చెంత తెలంగాణ సిఎస్ రామకృష్ణరావు



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణరాష్ట్రంనూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె.రామకృష్ణరావు గురువారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. ఇక్కడ పద్మావతి అతిదిగృహాల సముదాయంలో ఆయనకు టిటిడి వసతికల్పన విభాగం సాదర స్వాగతం పలికింది శుక్రవారం ఉదయం ఆయన శ్రీవారి దర్శనం చేసుకుంటారు.

## శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు మాజీ జడ్జి జాస్తి చలమేశ్వర్



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని గురూవారం ఉదయం నైవేద్య విరామ సమయంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టీస్ జాస్తి చలమేశ్వర్ కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు. కుటుంబంతో కలసి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో శుభాలు: ప్రముఖులు



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు సినీనటులు తెలిపారు. గురువారం ఉదయం సినీనటుడు వరుణ్‌సందేశ్ కుటుంబంతో కలసి, సినీనటి శ్వేతపరాశర్ తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.


भारत सरकार
GOVERNMENT OF INDIA
सत्यमेव जयते



ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణం దిశగా ఒక ముఖ్యమైన అడుగు

నెక్స్ట్-జెన్ GST:
2 స్లాబ్ విప్లవం

సరళీకృత సమ్మతులు & మెరుగైన ప్రపంచ పోటీతత్వం

"అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి, మేము ఆగము లేదా తలవంచము, మేము కష్టపడి పనిచేస్తూనే ఉంటాము మరియు 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మిస్తాము."

శ్రీ నరేంద్ర మోదీ
ప్రధాన మంత్రి

వ్యాపారాలకు లాభాలు

రెండు రేటు నిర్మాణం

పాలన కింద 99% కంటే ఎక్కువ వస్తువులు మరియు సేవలు ఇప్పుడు మినహాయింపు లేదా కిందకు వస్తాయి:

- 5% GST స్లాబ్
- 18% GST స్లాబ్

ఇది వర్గీకరణను సులభతరం చేస్తుంది మరియు వ్యాజ్యాలను గణనీయంగా తగ్గిస్తుంది.

నమోదు

దరఖాస్తుదారులకు 3 పని దినాలలోపు ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్:

- డేటా విశ్లేషణ ఆధారంగా సిస్టమ్ ద్వారా గుర్తించబడింది
- నెలకు రూ.2.5 లక్షలు దాటిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను ఎవరు పాస్ చేయరని నిర్ధారించుకుని, ఈ పథకాన్ని ఎంచుకుంటారు?

ఇది దాదాపు 96% కొత్త దరఖాస్తుదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

వాపసు

సిస్టమ్ ఆధారిత రిస్క్ మూల్యాంకనం ద్వారా సరైన అధికారి తాత్కాలిక రీఫండ్‌లను మంజూరు చేయడం:

- విలోమ సుంకం నిర్మాణంతో జీరో రేటెడ్
- సామాగ్రి సరఫరాలు

ఇది నగదు ప్రవాహ అడ్డంకులను తగ్గిస్తుంది మరియు భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంచుతుంది.

సవరించిన రేట్లు మరియు ఇతర GST మార్పుల పూర్తి జాబితా కోసం, దయచేసి స్కాన్ చేయండి

CBC 15502/13/0007/2526

@cbic_india @cbicindia @CBICINDIA @cbicindia @CBICIndia www.cbic.gov.in

5 -9 pg4.qxd:5 -9 pg4.qxd 1/1/02 6:13 AM Page 1



వార్త

ఐకమత్యం ద్వారా చిన్న చిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమౌతాయి.

న-టాల్‌స్టాయ్

# ధర్నాలతో సామాన్యులు విలవిల!


ఎం కిపెల్లో సుచ్చివాపుకు వచ్చిన్నట్టుండి ఎందరో నాయకులు ఆత్మబలిదానంతో నిర్విరామకృషి తో సాధించిపెట్టిన సమ్మె, రాస్తా రోకో, ధర్నా లు వంటి నిరసన కార్యక్రమాలు కొన్నిసార్లు సామా న్యుల జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఏ నిబంధనలు అంటూ లేకుండా ఎవరికి వారు ఎక్కడపడితే అక్కడ అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అవిభక్తంగా తమ సమస్య పరిష్కారం కోసం ఒక నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం ముందు తెలిపి సమ్మెలు, ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించడంలో కొంత అర్థముంది. అందుకు అన్ని వర్గాలు సహకరించాల్సిన అవసరం ఉంది. అదికూడా వర్గాల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు, మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పుపట్టలేం. కానీ చెప్పాపెట్టకుండా ఆకస్మికంగాఆలాంటి కార్యక్రమాలు చేపడితే సామాన్య ప్రజలు ఎంతటి ఇబ్బం దులకు గురవుతున్నారో పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం. ఎవరికి ఏ సమస్య వచ్చినా రోడ్లమీదకు వచ్చేస్తున్నారు. రాకపోకలను స్తంభింప చేస్తున్నారు. గంటల తరబడి రోడ్ల మీదనే గడపడం ప్రయాణికులకు తట్టుకోలేకపోతున్నారు. ఆస్పత్రిలో సరైన చికిత్స అంద లేదనో, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు పెరిగాయనో ఇక రకరకాల కారణాలతో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా సరే, జరగాని ముందు గుమ్మిగూడి రాకపోకలు స్తంభింప చేయడం మామూలైపోయింది. నగరాల్లోనే కాదు పట్ట ణాల్లోనూ కాదు, చివరకు పల్లెల్లో కూడా రోడ్లకు అడ్డం గా వస్తున్నారు. పోలీసు స్టేషన్‌లో దౌర్జన్యం జరిగిందని, ఆ పోలీసు అధికారిపై చర్య తీసుకోవాలని ఆ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు మూడుగంటలసేపు గ్రామస్తులు వాహనాలకు అంతరాయం కలిగించారు. ఇలా దేశవ్యా ప్తంగా రాస్తారోకోలు అంతేలేకుండాపోతున్నాయి. ఇందువల్ల ప్రయాణికులు ఎంత బాధపడుతున్నారో వారు గ్రహించ డం లేదు. ముఖ్యంగా ఆస్పత్రికి వెళ్లే రోడ్లు సకాలంలో చేరుకోలేక వైద్యసహాయం అందక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రతి సమస్యకు సమ్మె రాస్తారోకోలు చేసే తప్పు ప్రభుత్వ దృష్టిని ఆకర్షించలేమనే నమ్మకం రానురాను పెరిగిపోతుండడంతో ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. అసలు ప్రభుత్వాలు సకాలంలో చర్య లు తీసుకొని సమస్య పరిష్కారంవైపు అడుగులు వేస్తే ఇటువంటివి జరిగే అవకాశాలుండవు. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి యూరియా అవసరం ఉందనే విషయం పాలకులకు తెలియదనుకోరు. కొరత లేకుండా చూసుకుంటామని హామీ కూడాఇచ్చారు. కానీ తీరా వరినాట్లు అన్నీ పూర్తయి యూరియా వేయా ల్సిన తరుణంలో అధికారులు చేతులెత్తేశారు. దీంతో పలు రాష్ట్రాల్లోనూ ముఖ్యంగా తెలంగాణలో రైతులు రాత్రింబవళ్లు వేచిచూసి చివరకు ఎక్కడికక్కడ రాస్తారోకో లకు దిగారు. అన్నదాతలు ఎలాంటి సమస్యలు వచ్చినా తమలోతాము బాధపడడం తప్ప ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలు సహజంగా చేపట్టరు. కానీ వారు కూడా ఇప్పుడు ధర్నాలు చేస్తున్నారు. ఇలా రాస్తారోకోలు, ధర్నాలు చేస్తే తప్ప తమ సమస్యలవైపు పాలకపెద్దలు దృష్టి సారించరనే నమ్మకం వారిలో కూడా ఏర్పడింది. ఏదిఏమైనా ధర్నాలు, రాస్తారోకోలు రానురాను పెరిగిపో తున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజల్లో వీటిపట్ల అస హనం కూడా పెల్లుబుకుతున్నది. ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది. ఎన్నో పోరాటాల అనంతరం మహోన్నతులు మహాత్ములు అవిరామకృషి, త్యాగాలతో ఈ సమ్మె, నిరసన కార్యక్ర మాలు చేపట్టే హక్కు లభించింది. ఆనాటి సమ్మెలకు, నిరసన కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఉండేది.ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా సార్వజనీనంగా ప్రజలు ఇబ్బంది కలగకుండా చూసుకునేవారు.కొందరు ఈ హక్కు లను సద్వినియోగం చేసుకోకుండా లేదేమోననిపిస్తున్నది. ఇక పార్టీల గురించి చెప్పాల్సిన పనిలేదు. అధికారంలో ఉన్నప్పుడు ఒకతీరు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోక తీరుగా వ్యవహరిస్తున్నాయి. వ్యక్తిగత సమస్యలతో కూడా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇది గ్రామాలకు కూడా పాకింది. గ్రామాల్లో వీధి లైట్లు వెలగడం లేదని, మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని రోడ్లపైకి వచ్చే స్తున్నారు. అందువల్ల ప్రయాణికులు పడుతున్న కష్టాల ను, ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. చివరకు ఇంటి నుంచి బయలుదేరిన వారు గమ్యానికి చేరతారని ఎంత వరకు నమ్మకంతో ఉండలేని పరిస్థితి నెలకొంటున్నది. ఏ సమయంలో ఏ రాస్తారోకోలో ఇరుక్కుపోతామోనని, ఆ తర్వాత ట్రాఫిక్ ఎంతసేపటికి క్లియర్ అవుతుందో చెప్పలేని దుర్భర పరిస్థితుల్లో హైదరాబాద్ నగరవాసులు అల్లాడుతున్నారు. ముఖ్యంగా అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎంతో ముం దుగా టికెట్లు బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోలేక తపనపడుతున్నవారు. విమానప్రయాణి కులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు ఎన్నింటికోసమే ముఖ్యంగా పరీక్షా సమయం లో విద్యార్థులు పడుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. ఒకరిమీది రాస్తారోకోలో ఇరుక్కొని లక్షలది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం.సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఏమాత్రం తప్పులేదు.కాని దానికో పద్ధతి ఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకాని ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటం సమంజసం కాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏ రకంగా న్యాయం కాదు. పెద్దలందరూ విజ్ఞతతో ఆలోచించాల్సిన తరుణమిది.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

ఎక్కువ తక్కువలు, కుల, మత భేదాలు ఉండటం మానవ జాతికి అవమానకరం.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



## జాగ్రత్తే రక్షణ

ఇటీవలి కాలంలో పెట్టుబడుల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన కొన్నికేసులు డిజిటల్ ప్రపంచంలో మనం ఎంత అప్రమత్తంగా ఉండాలో గుర్తు చేస్తున్నాయి. మోసగాళ్లు ప్రముఖ ఆర్థిక సంస్థల పేర్లు వాడి సోషల్ మీడియాలో నకిలీ ప్రకటనలు పెడుతు న్నారు.ఆకర్షణీయమైన లింకుల ద్వారా వాట్సాప్ గ్రూపు లకు చేర్చి, పెట్టుబడులు పెట్టమని ప్రోత్సహిస్తున్నారు. ప్రారంభంలో చిన్న మొత్తాలు వెనక్కి ఇవ్వడం ద్వారా నమ్మకం కలిగించి, ఆ తర్వాత పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసి ఖాతాలను బ్లాక్ చేస్తున్నారు. ఈ విధంగా అనేక మంది తమ కష్టార్జిత సొమ్మును కోల్పోతున్నారు. అధికారుల ప్రకారం అసలు ఆర్థిక సంస్థలు ఎప్పుడూ మూడో వ్యక్తుల ఖాతాలకు డబ్బు పంపమని అడగవు.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## వైద్యులకు సదుపాయాలు కల్పించాలి

వైద్యుడు మనిషి ప్రాణం కాపాడే దేవుడు. ఆ అవకాశం అందరికీ రాదు. వైద్యవిద్య తర్వాత ఉన్నత పట్టా పొంది న వారికి సీనియారిటీ, మెరిట్ ప్రకారం వైద్యుల ఖాళీ లు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కూడా ఉండొచ్చు. ఆ పోస్టులకువారిని నియామకం జరిగినప్పుడు పట్టణ ప్రాం తాల్లో ఉన్నసదుపాయాలు అక్కడ ఉండవు. కావున ఆ విధి నిర్వ హణ ఒక అవకాశంగా తీసుకొని, యవ్వనంలో ఆ ప్రజలకు సేవచేసే భాగంగా వారు తమ సేవలను అందించి ప్రజల మన్ననలు పొందాలి. సదుపాయాలను సరిబెట్టుకోవటం మన అవగాహన,ఓపికమీదే ఉంటుంది.

- బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

## విధుల పట్ల నిర్లక్ష్యం

రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికా రుల్లో విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం నిత్యం పత్రికావార్తల్లో చోటు చేసుకుంటున్నాయి. మరో వైపు అసలు కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నా రు.ఈజాడ్యం అన్ని శాఖలకు విస్తరించింది. కొంతమంది అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి కావాలని తప్పుడు నిర్ణయాలు చేస్తున్న వైనాలు వెలుగు చూస్తున్నాయి.ప్రభుత్వంఇలాంటివారిని డిస్మిస్ చేయాలి.

- కె.రామారావు, నల్గొండజిల్లా

## అమెరికా వాగుడుకి ఎస్.సి.ఓ. విరుగుడు

ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా భద్రత, శాంతి, స్థిరత్వం, కీలక మని, మానవత్వానికే పెనుసవాలుగా ఉన్న ఉగ్రవాదం, వేర్పా టువాదంపై ఐక్యంగా పోరాడాలని, పరస్పర మన్నన, విశ్వా సం, సున్నితత్వంప్రాతిపదికన సంబంధాలను పెంచుకునేందు కు కట్టుబడాలన్న భారత్ పిలుపు, ఆర్థిక అభివృద్ధిపై కేంద్రీక రించి, ప్రత్యర్థులుగా కాకుండా భాగస్వాములుగా ఉండాలని, ఇరు దేశాల సంబంధాలు మరింతగా వృద్ధి చెందాలన్న చైనా ఆకాంక్ష పరస్పర ప్రాధాన్యతలకు అద్దంపట్టేవే. ప్రచ్ఛన్నయుద్ధ మానసిక స్థితి నుంచి బయటపడాలని, అంతర్జాతీయ సంబం ధాల్లో అదిరించే, బెదిరించే ఎత్తుగడలు, కూటముల ఘర్షణలు సాగవని,మనదేశంసంయమనంతో వ్యవహరిస్తున్నా, అంతర్గత వ్యవహారాల్లోతలదూర్చుతూ తరచూ వాచాలత్వం ప్రదర్శిస్తున్న ట్రంప్, అమెరికా వాణిజ్య సలహాదారు పీటర్ నవారో లాంటి వారిని ఈ పరిణామాలు మరింత కలవరపెట్టేవే.

-డా.దన్నాన అప్పలనాయుడు,చీపురుపల్లి

## విద్యార్థులపై ఒత్తిడి పెంచకండి

ప్రభుత్వ పాఠశాలలు,జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశా లలను ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు నిర్వహించాలి. వాటి నిర్వహణ తీరును చూసి ప్రభుత్వ అనుమతితో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ హెక్టార్లలో నడపబడుతున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ ప్రభుత్వం విధిస్తున్న మార్గదర్శకాలు విధిగా పాటించాలి. కానీ అందుకు విరుద్ధంగాఈరోజుల్లో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు తీరును ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థుల మీద ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మీద రుద్దాలని ఉన్నతాధికారు లు చూడడం సరైనదికాదు. ఎక్కువ సమయం పాఠశాలలో ఉండాలని, యూట్యూబ్లో వెబినియార్లు చూపించాలని చెబుతూ ఉన్నారు. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## మూర్ఛ అనేది వైకల్యం కాదు

మూర్ఛ అనేది వైకల్యంకాదు అని కేంద్రప్రభుత్వం స్పష్టం చేయ డం సంతోషకరం. తెలంగాణ రాష్ట్రంలో మూర్ఛ పేరుతో వైక ల్యం పేరుతోఆసరా పెన్షన్‌లను రద్దుచేయాలి.ప్రభుత్వం నుండి పొందిన రుణాలను వారి వ్యక్తిగత రుణాలుగా పరిగణించి వా యిదా పద్ధతిలో చెల్లించేవిధంగా ప్రభుత్వం చూడాలి. మూర్ఛ వ్యాధి పేరుతో ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నేర్పించాలంటే నేర్చుకోవాల్సిందే!

*తరగతి గదుల్లోనే భావి భారత పౌరుల భవిష్యత్తు తీర్చిదిద్దబడుతుందన్న విషయం తెలిసిందే. వారి భవితకు రూపకల్పన చేయడం ఒక్క గురువుకే సాధ్యపడుతుంది. గురుదేవోభ! ఈ మాట గురువులకు సంతరించిన దివ్యత్వాన్ని, మానసా వాచా కర్మణా తైత్తరీయ ఉపనిషత్తులో వ్యక్తీ కరించిన అంశం. విద్యా బోధనతోబాటు సదవగాహన కల్పించే విధేయత, వినయశీలత, నైపుణ్యశుద్ధి, విజయ కాంక్ష, వినయశీలత, దయ సానుభూతి, సహానుభూతి విధి నిర్వహణలో పటిష్ట ప్రమాణాలు పాటించాల్సిన తరుణం. మానవతా విలువలు మటు మాయమవుతున్న తర్ణునళంలో విద్యార్థులను తులసి మొక్కలుగా పెంచి సమాజానికి పనికి వచ్చే వ్యక్తులుగా తయారు చెయ్యాలి. ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యార్థులుగా తయారుచేయడంలో గురువులదే ప్రధాన బాధ్యత.బోధనా సరళిలో, శాస్త్రీయ సాంకేతిక పరిణామాలతో కూడిన అభ్యాసం నేడు ప్రతి విద్యార్థికి అవసరం. విద్యార్థులకు బోధనా పద్ధతులలో విస్తృత మార్పులు, కూర్పులు చేయాల్సి ఉంటుంది. అందులో ఉపాధ్యాయులకు తర్ఫీదు నివ్వాలి.*



పరిమి శ్యామలా రాధాకృష్ణ

స్వయంకృషితో గురువై, ఉత్తమ గురువై, అంచెలంచెలుగా ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ప్రథమ పౌరుని స్థానానికి ఎదిగి అందలాలు అందుకున్న కీర్తి శిఖరాయమానుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబరు 5న జన్మించారు. ప్రతి ఏటా ఇదే రోజు ఆయన స్ఫూర్తిగా తన జీవిత కాలంలో సాధించిన సమున్నతఅధ్యాపక వృత్తికి, అభ్యున్నతికి ఆలంబనగా 'ఉపాధ్యాయ దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీ. అదే గురుపూజోత్సవం వేడుక. ఆయన ప్రపంచానికే గురుతుల్యులు. సామాన్య కుటుంబంలోపుట్టిన ఆయన విద్యావేత్త, వేదాంతి కూడా. మానవ జీవితంలో సదాలోచనకు పునాదులు వేసేది తల్లితండ్రులైతే, వాటికి విజ్ఞాన పరిమళలందించి సదవగాహన కల్పించేది గురువే! ప్రతి విద్యార్థి మీద ఉపాధ్యాయుని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. తరగతి గదుల్లోనే భావి భారత పౌరుల భవిష్యత్తు తీర్చిదిద్దబడుతుందన్న విషయం తెలిసిందే. వారి భవితకు రూపకల్పన చేయడం ఒక్క గురువుకే సాధ్యపడుతుంది. గురుదేవోభ! ఈ మాట గురువులకు సంతరించిన దివ్యత్వాన్ని, మానసా వాచా కర్మణా తైత్తరీయ ఉపనిషత్తులో వ్యక్తీ కరించిన అంశం. విద్యా బోధనతోబాటు సదవగాహన కల్పించే విధేయత, వినయశీలత, నైపుణ్యశుద్ధి, విజయ కాంక్ష, వినయశీలత, దయ సానుభూతి, సహానుభూతి విధి నిర్వహణలో పటిష్ట ప్రమాణాలు పాటించాల్సిన తరుణం. మానవతా విలువలు మటు మాయమవుతున్న తర్ణునళంలో విద్యార్థులను తులసి మొక్కలుగా పెంచి సమాజానికి పనికి వచ్చే వ్యక్తులుగా తయారు చెయ్యాలి. ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యార్థులుగా తయారుచేయడంలో గురువులదే ప్రధాన బాధ్యత.బోధనా సరళిలో, శాస్త్రీయ సాంకేతిక పరిణామాలతో కూడిన అభ్యాసం నేడు ప్రతి విద్యార్థికి అవసరం. విద్యార్థులకు బోధనా పద్ధతులలో విస్తృత మార్పులు, కూర్పులు చేయాల్సి ఉంటుంది. అందులో ఉపాధ్యాయులకు తర్ఫీదు నివ్వాలి. ఇప్పుడు కృత్రిమ మేధ వంటి డిజిటల్ రంగంలోకి ప్రవేశించాం. బోధన ప్రమాణాల పెంపునకు ముందడుగు వేయాలి. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వంటి విధానాల ద్వారా విద్యాబోధనలో మౌలిక మార్పులు తీసుకురావడం అవసరం. ఇందుకోసం ప్రభుత్వాలు కూడా బాధ్యత తీసుకోవాలి. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుల్లోనూ మార్పు రావాలి. మారిన, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు బోధించేవారు కూడా నేర్చుకోవాలి. పరిణామం ఎంత సహజమో, అంతలా శాస్త్రీయ సాంకేతిక పరిణామాలతో బాటు నేడుఅందరినోట, అన్నిరంగాల్లో వేగంతో దూసుకుపోతుండగా, మరి మన ఉపాధ్యాయులు కూడా అందుకు సాటిగా తాము విద్యార్థులకు తమ బోధనా సరళిలో విస్తృత మార్పులు, కూర్పులు చేయడంలో తర్ఫీదు పొందాలి. ఒకప్పుడు డిజిటల్ ప్రపంచంలోకి ప్రవేశించడానికి ముందుడుగువేయని గురువులు నేడు కాలరీత్యా ప్రావీణ్యులవుతున్నారు. పవర్పాయింట్ ప్రెసెంటేషన్‌తో చిన్నారులకు నేర్పే డిజిటల్ యుగమిది. మనం కూడా భాగస్థులం కావడం బోధనా ప్రమాణాలకు ముందుస్థానమే కాకుండా, ప్రభుత్వాలు చేయూతనిస్తే అంకిత భావంతో పనిచేయగల మని,'తగ్గేదేలే' అని విద్యార్థుల్లో వ్యక్తిత్వం, గుణశీల లక్షణాయుత రేపటి పౌరులుగా



నేడు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

నాయకత్వ లక్షణాలను రంగరించి పోషించగలమని, ఎవరికి వారు ప్రతిన పూనుకుంటే, మానవ యత్నానికి దైవకృపా కటాక్షాలు ఉంటాయి. పరిశోధనలో ఏఐ వినియోగాన్ని నైతికంగా అనుసరించాలి. ఇదొక నూతన ప్రక్రియ.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చేరడానికి, ప్రాశస్త్యంలోకి రావడానికి సమయం పడుతుంది. ఉపాధ్యాయులు విచక్షణతో ఆలోచించి, తమ స్వీయ మేధనుపయోగించి విద్యార్థి అవగాహనను బట్టి అత్యంత జాగురూకులై ఉండాలి. ఏది ఏమైనా నేటి విద్య విధానంలో గురువు పాత్ర అత్యంత కీలకమైనది. ఎందుకంటే గురువు శిష్యుల జీవితాలను, భవిష్యత్తును తీర్చి దిద్దడంలో నైపుణ్యాలు, విలువల సంక్రమణలో, నిరంతర అభ్యసన ప్రక్రియలో మార్గదర్శకులుగా వ్యవహరిస్తారు. మారుతున్న ప్రపంచంలో, అందులోనూ, నేటి అస్తవ్యస్త జీవన విధానం, కౌమారంలో శారీరక మార్పులు, హార్మోన్ల ప్రభావంతో యువత మానసిక ఆందోళనల, అలజడులు, స్థిమితత్వానికి బ్రేకులు పడేస్తుంటే, తల్లితండ్రులకు, గురు వులకు, చెప్పుకోలేని పరిస్థితిలో ప్రతికూల దారులు త్రొక్కి, వాళ్ల మాదకద్రవ్యాలకులోనై, పర్యవసానంగా సంఘ విద్రోహక చర్యలకు వెనుకంజ వేయని మాయలో తమ జీవిత గమ్యం ఇది అని స్పష్టత లేక, జన్మనిచ్చినవారు, తోబుట్టువులు, తాము చదివే విద్యాలయాలు, గురువులను ప్రక్కకు పెట్టి, భవితను కోల్పోతున్న నేటి మన దేశమే కాదు విశ్వమంతా యువత వనరులకు చెద చేరిందా,యువతను తొలిచివేస్తున్నదా? అన్నట్లుంది సమాజం.దీనికి ఎవరు బాధ్యులు? పాఠశాలల్లో తొమ్మిది, పది తరగతుల పిల్లలకు ప్రధాన ఉపాధ్యాయులు, వైద్యుని, మనస్తత్వశాస్త్రజ్ఞుని సహాయంతో కౌన్సిలింగ్, తల్లితండ్రులకు కూడా ఇప్పించాల్సిన బాధ్యత ముమ్మాటికీ గురువుదే. రాజ్యాంగబద్ధమైన స్ఫూర్తిని పెంపొందించి, ఆధునిక సాంకేతికతను (ఐసిటి) బోధనలో ఉపయోగించుకుని, అభ్యసనాన్ని సులభతరం చేయడం గురువు చేతుల్లోనే వుంది, కాకపోతే అంకితభావం తో వృత్తికి న్యాయం చేస్తున్నామా అన్న ఆత్మావలోకనం గురువులకు అవసరం! విద్యార్థుల పురోగతికి గురువు ఆలంబన, మద్దతు,ఆధారం, పునాది, ప్రాథమికత. అందుకు గురువుకు తనపై తనకు విశ్వాసమే ఆలంబన! వారికి పుర స్కారాలు, పారితోషికాలు నిష్పక్షపాతంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానించడం ఆనవాయితీ. యోగ, ధ్యాన సాధన, ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లి, సదాలోచనలు, చుట్టూ ఉన్న వారి, అక్కడి పరిస్థితులపై సదవగాహన, నిజాయితీ వైఖరిగల జీవనశైలి,దయ, ఇచ్చిపుచ్చుకోవడం, స్త్రీపట్ల గౌరవం, సహనం, స్వామీ వివేకానంద ఆశలు,ఆశయాలన్నీ మన యువతపైనే ఉండేలా చూడాలి. 'మనదేశ సంస్కృతి విశిష్టత అది అత్యున్నతమైన జీవిత ఆదర్శాలను సాధిం చడానికి, ప్రతీఒక్కరి అభిరుచి, మనస్తత్వం, ప్రతిభలకూ తగిన విధానాలను అందిస్తుంది. అంతర్గత ప్రశాంతతకు, శారీరక మానసిక ఆరోగ్యాలకు ఏవిద్య అయినా గురు సమ్ముఖంలో రాణిస్తుంది. కాబట్టి పాఠశాలల్లో, విశ్వవిద్యా లయాల్లో ధారణాశక్తికి, ఏకాగ్రతకు 'ధ్యానం'అన్నప్రక్రియ బోధనా సరళిలో ఒక భాగమైపోవాలి. వయస్సు మళ్ళిన వారికి కాదు, చిన్నతనం నుండే ప్రార్థన ప్రాముఖ్యత తల్లి దండ్రులతో ఆరంభం కావాలి ! ప్రభుత్వాలు కూడా గురువు స్థాయి, స్థితి,శిష్యుని స్థితిని పరిఢవిల్లేలా చేయడం బాధ్యత ,కర్తవ్యం.తరగతులకన్నా పారిశుధ్యం, నిఘా,పర్యవేక్షణలు సర్వదా ఆవశ్యకం, విద్యాలయాలను గురువులను కర్తవ్య బద్ధులై నిర్వహణ లోపం లేకుండా మంచిప్రభుత్వాలుగా భారతమాత ముద్దుబిడ్డలను భావి నాయకులను చేయండి ! విద్యార్థుల్లో దేశం పట్లగౌరవం, అంకితభావం పెంచడం, దీనికి గురువే ఆలంబన, మూలస్తంభం, అని జాతీయ విద్యావిధానం 2020 ఆకాంక్షిస్తున్నది! గురుభ్యోన్నమః! గురువులకు పదవీచ్యుతి లేదు, స్థాన భ్రంశం లేదు,ఎన్ని నూతన పరిజ్ఞాన తెన్నులు విస్తరించినా, ఆచంద్రార్కము గురువులు నక్షత్రాలు,అజ్ఞాన తిమిరాన్ని తుడిచివేసే దివ్వెలు

# ఏఐ విప్లవం కొత్త యుగానికి నాంది

సాయికృష్ణ గుమ్మడిదారి

ఓకప్పటి కలలు ఇప్పుడు వాస్తవాలు అవుతున్నాయి. మనం ఊహించిన భవిష్యత్తు ఇప్పుడు మన కళ్లముందే రూపుదిద్దుకుంటుంది. మానవ చరిత్రలో ఎన్నో మార్పులు చూసాం. ఆదిమానవుడు నిప్పు కనుగొన్నటువంటి సమయం నుండి నేటి మానవుడు రూపొందించిన కృత్రిమ మేధస్సు వరకు ఎవరు ఊహించని మార్పులు చూసాం. ఈ కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం మానవ బుద్ధిని అనుకరిస్తూ నేర్చుకుంటూ తనను తాను మెరుగుపరుచుకుంటూ అనేక రంగాల్లో అసాధారమైన వేగంతో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. ఇది కేవలం ఒక సాంకేతిక ఆవిష్కరణ కాదు ఇది మన జీవన విధానాన్ని ఆలోచనలను నిర్ణయాలను అభివృద్ధి మార్గాన్ని సమూలంగా మార్చేస్తున్న శక్తి. ఇప్పుడు అన్ని రంగాలలో కృత్రిమ మేధస్సు విప్లవాలని సృష్టిస్తుంది. సాఫ్ట్‌వేర్ రంగం అనేది గత రెండు దశాబ్దాలుగా భారత దేశం వంటి దేశాలకు అభివృద్ధికి ప్రధాన నడిపిన శక్తి. కోడింగ్, డేటా ప్రాసెసింగ్, బాక్స్ ఫిక్సింగ్, డేటా ఎంట్రీ, క్లైంట్ సపోర్టింగ్ ఫోన్‌కాల్స్ అంటే విభిన్న పనులుపై ఆధారపడిన రంగం ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. ఈ మార్పు ఎంతో ఉన్నప్పటికీ ఉద్యోగాల భద్రతపై గంభీరమైన ప్రశ్నలు కూడా లేవనెత్తుతుంది. ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ డెవలపర్ కావాలంటే అనేక భాషలు నైపుణ్యం అవసరం కానీ ఇప్పుడు పైలెట్ టూల్స్‌ని ఉపయోగించి ఏఐ కోడ్స్ సృష్టించడం మాత్రం చాలా సులభం. కొన్ని సందర్భాల్లో చిన్న మొబైల్ యాప్ పూర్తిగా ఏఐ సహాయంతో తయారవుతున్నాయి. వైద్యరంగంలో కూడా ఏఐ పాత్ర కీలకంగా మారింది. మానవాళి భద్రతకు కేంద్ర బిందువుగా మారింది. ఒకప్పుడు డాక్టర్ల కృషి, పరీక్ష పద్ధతులు, రోగి పరిచర్యలే వైద్యవ్యవస్థ నడిపించేది. కానీ ఇప్పుడు కృత్రిమ మేధస్సు ఈ రంగంలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఇది ఆరోగ్య పరిరక్షణకు కొత్తదారులను తీసుకొస్తూ ప్రతి దశలో వేగాన్ని కచ్చితత్వాన్ని నమ్మకాన్ని పెంచుతుంది.మానవ తప్పిదాలను తగ్గించడంతోపాటు గ్రామీణ ప్రాంతంలో సైతం వైద్య సేవలను విస్తరించినందుకు ఈ సాంకేతికత ముఖ్య భూమిక పోషిస్తుంది. వైద్యుల పరిరక్షణలో పరీక్షల ద్వారా తెలియని అంశాలను ఏఐ ఆధారిత డయాగ్నెటిక్ స్టూల్స్ ఉచితంగా విశ్లేషించగలుగుతుంది. ఉత్పత్తి రంగంలో కూడా ఏఐ పాత్ర ఎక్కువగానే ఉంది. సమకాలిన పరిశ్రమలు ప్రొడక్షన్ రంగం సాఫీగా సమర్థవంతంగా నడవడానికి కృత్రిమ మేధస్సు ఎంతో కీలకపాత్ర పోషిస్తుంది. మానవ శ్రమను తగ్గించడమే కాక, ప్రతి దశలో ఖచ్చితమైన వేగవంతమైన సమాచారం అందించడం ద్వారా సంస్థల ఉత్పాదకత పెంచుతుంది. ప్రొడక్షన్ నుంచి లాజిస్టిక్స్ వరకు ఆర్థిక నిర్వహణ నుండి డేటా విశ్లేషణ వరకు ఏఐ ఆధారిత సాంకేతికత సంస్థల మరింత ఆధునికతవైపు దారితీస్తుంది.గతంలో మనుషులు చేతితో తయారు చేసిన స్టాక్ లెక్కింపు తప్పుడు గణనకు దారితీసేది. అయితే ఏఐ ఆధారిత సెన్సార్లు డివైస్ల ద్వారా నిల్వ ఉత్పత్తుల సంఖ్యను, వాటి వివరాలు రియల్ టైంలో తెలుసుకోవచ్చు. ఇది నిల్వ తగ్గించడం అధికంగా నిలువ పెట్టడం వంటి పొరపాట్లు నివారించి ఖర్చులను తగ్గిస్తుంది. ఉత్పత్తి దశలో ప్రగతి ఎటువంటి స్థాయిలో ఉందో ఏ ఆధారంగా సేకరించి తక్షణమే తెలుసుకోవచ్చు. సినిమా రంగంలో చలన చిత్రరంగంలో ఏఐ తెచ్చిన విప్లమాత్మక మార్పులు ప్రస్తుతం టెక్నాలజీ సామర్థ్యాలు పూర్తిగా తిరగరాస్తున్నాయి.సినిమాల రూపకల్పన నిర్మాణం ఎడిటింగ్,గ్రాఫిక్స్, డబ్బింగ్,నటీనటుల ముఖరూప సృష్టి మొదలైన విభాగంలో కృత్రిమ మేధస్సు ప్రభావం విపరీతంగా పెరిగింది. సినిమాల్లో గ్రాఫిక్స్ ఒక ముఖ్యమైన భాగం అయింది. వ్యాపార రంగంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుంది. చిన్న స్టార్ట్ అప్స్ నుండి భారీ మల్టీనేషన్ కంపెనీ వరకు ఏఐఆధారిత టూల్స్ వాడి వ్యాపారాలమరింత సమర్థవంతంగా,ఖర్చు తగ్గిస్తూ మార్కెట్లో ముందంజలో నిలబడుతున్నారు.

# సూడాన్ విపత్తుకు బాధ్యులెవరు?

డి జయరాం

రెండువేల ఇరవైఐదు ఆగస్టు 31న సూడాన్‌లోని మారుమూల గ్రామం తరాసిన్‌లో జరిగిన ఘోర కొండచరియల విపత్తు, కేవలం ఒక ప్రకృతి వైపరీత్యం మాత్రమే కాదు. ఇది వాతావరణ మార్పు, అంతర్యుద్ధం, ప్రభుత్వాల నిస్సహాయ వైఖరివల్ల సంభవించిన ఒక విషాదపరిణామం. ఒకవారం పాటు కురిసిన భారీ వర్షాలు ఈ విపత్తుకు కారణమైనప్పటికీ, దాని తీవ్రత, దానిపై వచ్చిన స్పందనలు అంతర్జాతీయ, స్థానిక రాజకీయాల వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఇలాంటి సంక్షోభాలను మనం ఎలా ఎదుర్కోవాలనే దానిపై ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విపత్తుకు కారణాలు వర్షం, అంతర్యుద్ధం, నిస్సహాయత. తరాసిన్ గ్రామం విపత్తుకు గురికావడానికి శాస్త్రీయ కారణం స్పష్టంగా ఉంది. జెబెల్ మర్రా పర్వతంలోని తూర్పు వాలులలో ఒక వారం పాటు కురిసిన భారీవర్షాలు, అక్కడి నేలను, రాతి పొరలను పూర్తిగా తడిపివేసి, భారీగా కూలిపోవడానికి దారితీశాయి. ఇలాంటి ఘటనలువాతావరణ మార్పుల వల్ల ఇప్పుడు సాధారణం అవుతున్నాయి.అయితే, తరాసిన్ విషాదాన్ని ఇతర విపత్తుల నుండి వేరు చేసే ఒక ముఖ్యమైన అంశం ఉంది. అదే సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం. మర్రా పర్వతాలు ఒక తిరుగుబాటు గ్రూపు ఆధీనంలో ఉన్నాయి. ఈ రాజకీయ వాస్తవం సహాయక చర్యలకు పెద్ద ఆటంకంగా మారింది. ఈ ప్రాంతంలోని భద్రతా సమస్యలు ఐక్యరాజ్యసమితి, డాక్టర్స్ వితౌట్ బోర్డర్స్ వంటి అంతర్జాతీయ సహాయ సంస్థలు సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకోవడం కష్టతరం చేశాయి. ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు, రాజకీయ నాయకులుత్వరగా ప్రకటనలు చేసి ఇతరులపై నిందలు వేయడం సహజం. తరాసిన్ విషయంలో, ప్రాంతాన్ని పాలించే తిరుగుబాటు గ్రూపు మొదట విపత్తును వెల్లడించింది. వారి తక్షణ స్పందన, సహాయం కోసం పిలుపు అంతర్జాతీయ సమాజం దృష్టిని ఆకర్షించాయి. మరోవైపు, డార్ఫర్ సైన్యంఅనుసంధాన గవర్నర్, ఈ సంఘటనను 'మానవతా విషాదం'గా అభివర్ణించారు. కానీ ఈ ప్రకటనలు, సమస్యకు మూల కారణమైన రాజకీయ, భద్రతా అంశాలను పరిష్కరించ లేకపోయాయి. తరాసిన్ విషాదం రాజకీయ మాటలకు, ఆచరణకు మధ్య ఉన్న లోతైన అంతరాన్ని బయటపెట్టింది. తిరుగుబాటు గ్రూపులు లేదా ప్రభుత్వ అధికారులు తరచుగా విపత్తు స్పందనలను వారి సొంత అజెండాల కోసం ఉపయోగిస్తారు. ఈ తిరుగుబాటు గ్రూపు తమ పాలనకు చట్టబద్ధతను, అంతర్జాతీయ మద్దతును పొందాలని ప్రయత్నిస్తే, సూడాన్ ప్రభుత్వం తమ అంతర్యుద్ధ పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని స్పందించే అవకాశం ఉంది. ఈ రాజకీయ ఆటలో బాధితులైన తరాసిన్ ప్రజలు కేవలం పావులుగా మిగిలిపోయారు. ఇలాంటి విపత్తుల నుండి బయటపడాలంటే, రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకోవాలి. కేవలం లక్షణాలను మాత్రమే కాకుండా, సమస్యలకు మూల కారణాలను పరి



ష్కరించే సమగ్ర విధానాలు అవసరం. తరాసిన్ విషాదం నుండి మనం నేర్చుకోవాల్సిన పాఠాలు చాలా ఉన్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాలు కావాలంటే, కేవలం తాత్కాలిక సహాయక చర్యలు సరిపోవు. సూడాన్ దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన రాజకీయ అస్థిరత, అంతర్యుద్ధం, వాతావరణ మార్పుల ప్రభావాలను ఒకేసారి పరిష్కరించే వ్యూహాలు అవసరం. సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం, అత్యవసర సహాయక చర్యలకు అతి పెద్ద ఆటంకం. తరాసిన్ వంటి ప్రాంతాలకు చేరుకోవడానికి అంతర్జాతీయ సంస్థలకు సాధ్యం కావడం లేదు. ఇది ఒక తీవ్రమైన మానవతా వైఫల్యం. ఈ సమస్యను పరిష్కరించడానికి,ఐక్యరాజ్యసమితి, ఆఫ్రికన్ యూనియన్ వంటి సంస్థలు సూడాన్ సాయుధ దళాలు, రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ తో చర్చించి, విపత్తు ప్రభావిత ప్రాంతాలలో సహాయం అందించడానికి తాత్కాలికంగా కాల్పుల విరమణను ఏర్పాటుచేయాలి. మానవతా సహాయం సురక్షితంగా ప్రజలకు చేరేలా ఒక తటస్థ, మూడవ పక్షం పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ఇది తిరుగుబాటు గ్రూపులు, ప్రభుత్వ దళాల మధ్య నమ్మకాన్ని పెంచేందుకు తోడ్పడుతుంది. అలాగే, మర్రా పర్వతాల వంటి తిరుగుబాటు గ్రూపుల ఆధీనంలో ఉన్న ప్రాంతాలకు సహాయం అందించడానికి, రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, ప్రజల ప్రాణాలను రక్షించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. సూడాన్ తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావాలకు గురవుతోంది. కరువులు, వరదలు, ఇప్పుడు కొండచరియల వంటి విపత్తులు సర్వసాధారణమవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి, జెబెల్ మర్రా వంటి పర్వత ప్రాంతాలలో అడవుల నరికివేతను ఆపడానికి, నేల క్షీణతను నివారించడానికి పెద్దఎత్తున అటవీకరణ కార్యక్రమాలను చేపట్టాలి. స్థానిక మొక్కలను నాటడం ద్వారా నేల స్థిరీకరణను పెంచవచ్చు. అనూహ్యంగా కురుస్తున్న భారీ వర్షాల నుండి వచ్చే వరదలను నివారించడానికి, మెరుగైన జల నిర్వహణ వ్యవస్థలను, డ్రెయినేజీ నిర్మాణాలను ఏర్పాటు చేయాలి. అంతే కాకుండా, వాతావరణ మార్పుల వల్ల సంభవించే విపత్తుల గురించి ప్రజలకు ముందుగానే హెచ్చరించడానికి, గ్రామీణ ప్రాంతాలకు చేరువయ్యేలా సరళమైన, సమర్థవంతమైన సమాచార, హెచ్చరికవ్యవస్థలను ఏర్పాటుచేయాలి. సూడాన్ వంటి దేశాలలో ప్రభుత్వ, తిరుగుబాటు గ్రూపుల మధ్య సమన్వయం లేకపోవడంవల్ల విపత్తు నిర్వహణ చాలా బలహీనంగా ఉంది. దీనిని మెరుగుపరచడానికి, తిరుగుబాటు గ్రూపుల వంటి స్థానిక పాలక సంస్థలకు విపత్తు నిర్వహణ, సహాయక చర్యలపై శిక్షణఇవ్వడానికి అంతర్జాతీయ సంస్థలు సహాయం అందించాలి. ఇది ప్రజ లకు తక్షణ సహాయం అందించడానికి వీలుకల్పిస్తుంది. శిథిలాల నుండి మృతదేహాలను, ప్రాణాలతో ఉన్నవారిని వెలికితీయడానికి అవసరమైన భారీ యంత్రాలు, శోధన, రక్షణ పరికరాలను అందించాలి. చివరిగా ఐక్యరాజ్యసమితి వంటిసంస్థలు, సూడాన్‌కు ప్రత్యేకంగా విపత్తు నిర్వహణకు నిధులు సమీకరించాలి. ఈ నిధులను అవినీతికి తావు లేకుండా, నేరుగా సహాయక చర్యలకు ఉపయోగించాలి. తరాసిన్ గ్రామం ఒక విషాదకరమైన ఉదాహరణ. కానీ అది సూడాన్ భవిష్యత్తుకు ఒక మేల్కొలుపు కావాలి. రాజకీయ నాయకులు, తిరుగుబాటు గ్రూపులు, అంతర్జాతీయ సమాజం స్వార్థ ప్రయోజనాలను పక్కన పెట్టి, ప్రజల భద్రత, శ్రేయస్సును మొదటి ప్రాధా

05-9Pg5.qxd:05-9Pg5.qxd 1/1/02 6:02 AM Page 1



# భారత్, సింగపూర్ సంబంధాలు బలోపేతం




ప్రధాని మోడీతో సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ భేటీ
ఆధునిక సాంకేతికత దిశగా ఉభయదేశాల పయనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్, సింగపూర్ మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాదని, ఇరు దేశాల భాగస్వామ్యం సాంప్రదాయ రంగాలను దాటి అత్యాధునిక సాంకేతిక రంగాల వైపు శరవేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో కలిసి గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా, శాంతి, శ్రేయస్సు అనే ఉమ్మడి దార్శనికతతో ముందుకు సాగుతున్నాయని మోదీ అన్నారు. సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లారెన్స్ వాంగ్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా ప్రధానిమోదీ మాట్లాడుతూ, 'భారత్ 'యాక్ట్ ఈస్ట్' విధానంలో సింగపూర్ ఒక కీలకమైన స్తంభం లాంటిది. ఇండోపసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం ఆయనతో కలిసి పనిచేయడం "కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు. భవిష్యత్ భాగస్వామ్యం కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు ప్రధాని వెల్లడించారు. ఇకపై సహకారం అధునాతన తయారీ, గ్రీన్ షిప్పింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, పట్టణ నీటి నిర్వహణ వంటి నూతన రంగాలకు విస్తరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సింగపూర్ సహకారంతో చెన్నైలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దుతామని వివరించారు. డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే విజయవంతమైన యూపీఐ-పేనౌ అనుసంధానంలో కొత్తగా మరో 13 భారతీయ బ్యాంకులు చేరినట్లు మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంతో పాటు, ఆసియాన్‌తో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కూడా నిర్ణీత సమయంలో సమీక్షించాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఇరు దేశాల స్టాక్ మార్కెట్లను కలుపుతూ ఒక వారధిగా నిలుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆగ్నేయాసియాలో సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని, రక్షణ సంబంధాలు కూడా రోజురోజుకు బలపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

## టారిఫ్‌ల కేసు విచారణ తక్షణమే జరపండి

### 'సుప్రీం'ను ఆశ్రయించిన అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** ప్రపంచ దేశాలపై ఇబ్బడిముబ్బడిగా పన్నులు విధించేందుకు బ్రేకులు పడుతుండటంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఫెడరల్ చట్టం ప్రకారం అధ్యక్షుడికి దిగుమతులపై సుంకాలు విధించే హక్కు ఉందని పేర్కొంటూ ఈ కేసును అత్యవసరంగా విచారణ జరపాలని కోరింది. ఎమర్జెన్సీ అధికార చట్టం ప్రకారం ట్రంప్ సుంకాలు విధించారని ఇటీవల అప్పీల్స్ కోర్టు తీర్పునిచ్చింది. ఈ సుంకాలు చట్ట విరుద్ధమని పేర్కొనడంతో ట్రంప్ యంత్రాంగం తాజాగా సుప్రీం తలుపుతట్టింది. దీనిపై గురువారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. నవంబరు ప్రారంభంలోనే ఈ కేసుపై వాదనలు వినాలని సొలిసిటర్ జనరల్ డి.జాన్ సావర్ న్యాయమూర్తిని కోరారు. 'అప్పీల్స్ కోర్టు నిర్ణయం అధ్యక్షుడు ఐదు నెలలుగా విదేశాలతో కొనసాగిస్తున్న చర్చలను అనిశ్చితిలో నెడుతుంది. ఇప్పటికే పూర్తయిన చర్చలను, జరగబోయే చర్చలను ప్రమాదంలో పడేస్తుంది' అని వ్యాఖ్యానించారు. ఈ వాదనను లిబర్టీ జస్టిస్ సెంటర్ వ్యాజ్య డైరెక్టర్, సీనియర్ న్యాయవాది జెఫ్రీ ష్వాబ్ తోసిపుచ్చారు. 'చట్టవిరుద్ధమైన సుంకాలు చిన్న వ్యాపారాలకు తీవ్ర హానీ కలిగిస్తున్నాయి. వాటి మనుగడ ప్రమాదంలో పడుతోంది. ఈ కేసులో మా క్లయింట్లకు సత్వరం పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై వ్యాపారవర్గాలు ఇప్పటికే రెండు న్యాయస్థానాల్లో పైచేయి సాధించాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారీగా సుంకాలు విధించడంతో ప్రపంచ మార్కెట్లు వణికిపోయాయి. అమెరికాతో దూరం పాటిస్తున్న దేశాలు, మిత్ర దేశాలపై ధరలు పెరుగుతాయని, ఆర్థికవృద్ధి మందగిస్తుందని భయాందోళనలు నెలకొన్నాయి. అయినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గకుండా పన్నులతో ఐరోపా యూనియన్‌పై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం భారత ఉత్పత్తులపై అమెరికా 50 శాతం సుంకాలు వసూలు చేస్తోంది. దీనిపై తాజాగా ట్రంప్ మాట్లాడుతూ రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై ఇంకా పూర్తి స్థాయిలో ఆంక్షల మోత మోగించలేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికే సెకండరీ సుంకాలను విధించానని, రెండు, మూడు విడతలను చేపట్టలేదని స్పష్టం చేశారు. సుంకాలతో అమెరికాను భారత్ చంపేస్తోందని ఆరోపించారు.



## సిసికెమెరాల పనితీరుపై సుప్రీం సుమోటో పిల్ విచారణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** దేశ వ్యాప్తంగా ఉన్న పలు పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు పని చేయకపోవటం లేదంటూ తాజాగా వెలువడిన వార్తా కథనాలపై సుప్రీంకోర్టు స్పందించింది. వెలువడింది. ఇందుకోసం సుమోటోగా పిల్‌ను స్వీకరించి సుమోటో పిల్ విచారణ చేపట్టడానికి సిద్ధమైంది. ఈ ఏడాది ఎనిమిది నెలల్లో ఒక్క రాజస్థాన్‌లోనే 11 పోలీస్ కస్టడీ మరణాలు సంభవించాయని బెంచ్‌లోని న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతా వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకుని సుమోటోగా పిల్‌ను స్వీకరించినట్లు తెలిపారు. 2020లోనే కీలక ఆదేశాలు జారీచేసిన సుప్రీం కోర్టు వాటి అమలును పునఃపరిశీలనచేసింది. నైట్ విజన్, ఆడియో రికార్డింగ్ ఉన్న సీసీటీవీ కెమెరాలను మాత్రమే వాడాలని స్పష్టం చేసింది. సీసీటీవీ ఫుటేజీ రికార్డులను కనీసం 18 నెలలపాటు భద్రపరచాలని తెలిపింది. కస్టోడియల్ వేధింపులు, మరణాలకు సంబంధించిన దర్యాప్తు సమయంలో ఆ సీసీటీవీ కెమెరాల రికార్డులు అందుబాటులో ఉండేలాగా చూసుకోవాలని పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాల బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలదే. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా దేశవ్యాప్తంగా ఉన్న చాలా పోలీస్ స్టేషన్లు పని చేయని సీసీటీవీ కెమెరాలతోటే కాలం వెల్లదీస్తున్నాయి. కస్టోడియల్ వేధింపుల సమయంలో సీసీటీవీ ఫుటేజీలు లేక దర్యాప్తునకు ఆటంకం ఏర్పడుతోంది. కస్టోడియల్ వేధింపుల సమయంలో సీసీటీవీ ఫుటేజీలు లేకపోవటం, టెక్నికల్ సమస్యలు దర్యాప్తునకు ఆటంకం కలిగిస్తున్నాయని పోలీస్ ఎజెన్సీలు తరచుగా చెబుతూ ఉన్నాయి.

## పౌరసత్వం రాకముందే సోనియాకు భారత్‌లో ఓటు హక్కు

### ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో కేసు దాఖలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. సోనియా గాంధీ పేరును 1980లో ఓటర్ల జాబితాలో చేర్చారని, 1983లో ఆమె భారత పౌరసత్వం పొందారని పిటిషనర్ పేర్కొన్నారు. భారత పౌరసత్వం పొందే ముందు ఓటరు హోదాను పొందేందుకు నకిలీ పత్రాలను సృష్టించారని ఆరోపించారు. గురువారం అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వైభవ్ చౌరాసియా పిటిషన్‌పై వాదనలు ఆలకించారు. ఆ తర్వాత సెప్టెంబర్ 10న తదుపరి విచారణకు ఆదేశించారు. ఈ పిటిషన్‌ను న్యాయవాది వికాస్ త్రిపాఠి దాఖలు చేశారు. 1983 ఏప్రిల్‌లో సోనియా భారత పౌరురాలు కావడానికి ముందే ఆమె ఓటు ఎలా వేయగలిగారనే దానిపై విచారణ చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు అనిల్ సోని, పవన్ నారంగ్ ఫిర్యాదుదారుడి తరపున హాజరయ్యారు. మొదట ఇటాలియన్ పౌరురాలు అయిన సోనియా గాంధీ 1983 ఏప్రిల్ 30న పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 5 కింద భారతీయ పౌరురాలు అయ్యారు. అయితే ఆమె పేరు 1981-82 నాటికే న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో కనిపించింది. ఆ సమయంలో ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన పత్రాల గురించి ప్రశ్నలు తలెత్తాయి. 1982లో సోనియాతోపాటు ఆమె దివంగత మరిది సంజయ్ గాంధీ పేరును ఎన్నికల జాబితా నుంచి తొలగించారని న్యాయవాది నారంగ్ ఎత్తి చూపారు. అలాంటి తొలగింపు ఆమె మునుపటి ఓటర్ల జాబితాలో నమోదు సక్రమంగా లేదని సూచిస్తుందని తెలిపారు. ఎందుకంటే భారతీయ పౌరులు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులు అని ఆయన వాదించారు. పిటిషన్ పత్రాలను ఉటంకిస్తూ, ఆమెకు పౌరసత్వం మంజూరు చేయడానికి ముందు నకిలీ లేదా తప్పుడు పత్రాలను ఉపయోగించి ఓటర్ల జాబితాలో చేర్చి ఉండవచ్చని ఆరోపించారు. ఒక ప్రభుత్వ అధికారిని తప్పుదారి పట్టించారని, మోసం జరిగినట్లు కనిపిస్తోందని కోర్టుకు తెలిపారు. పోలీసుల విచారణకు అర్హమైన కేసు, అది నేరమని ఆయన చెప్పారు. దిల్లీ పోలీసులు, సీనియర్ అధికారులను సంప్రదించినప్పటికీ, ఎటువంటి చర్య తీసుకోలేదని, పిటిషనర్ కోర్టును ఆశ్రయించడం తప్ప వేరే మార్గం లేదని ఆయన వాదించారు. అందువల్ల, ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఆరోపించిన నేరాలపై దర్యాప్తు కోసం దిశానిర్దేశం చేయాలని పిటిషనర్ కోరుతున్నట్లు తెలిపారు. 1985 అలహాబాద్ హైకోర్టు రాకేష్ సింగ్ వర్సెస్ సోనియా గాంధీ కేసులో ఇచ్చిన తీర్పుపై కూడా పిటిషన్ ఆధారపడి ఉందని చెప్పారు. 1983ఏప్రిల్ 30న రిజిస్ట్రేషన్ ద్వారా భారత పౌరురాలిగా మారిందని కోర్టు అప్పుడు తీర్పు ఇచ్చినప్పటికీ, ప్రస్తుత పిటిషన్ ఆ తేదీకి ముందు జరిగిన ఓటరు నమోదు చట్టవిరుద్ధమని అన్నారు. ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన పత్రాలను దర్యాప్తు చేయడానికి, రికార్డులను పరిశీలించడానికి పోలీసులను ఆదేశించాలని పిటిషనర్ కోర్టును కోరారు.

## వారు ఏకమవుతున్నారు.. సిద్ధంగా ఉండండి


### పెంటగాన్‌కు యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు



**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తరకొరియా అధినేత జోంగ్‌ఉన్ ఒకే వేదికపై కనపించడం అమెరికా అగ్రనేత ట్రంప్‌ను కలవరపాటుకు గురిచేసింది. అవసరమైతే చైనా, రష్యాలను అడ్డుకొనేందుకు సిద్ధంగా ఉండాలని పెంటగాన్‌ను ఆయన ఆదేశించారు. అమెరికా సేనల్లో భారీ స్థాయిలో మార్పులు చేయాలని సూచించారు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఓ ఛానల్‌తో మాట్లాడుతూ తనకు ట్రంప్ నుంచి ఈ మేరకు ఆదేశాలు వచ్చినట్లు అంగీకరించారు. మిలిటరీలో భారీ పునర్వ్యవస్థీకరణను చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేమీ యుద్ధం కోరుకుంటూ చేసేది కాదని వివరణ ఇచ్చారు. చైనా, రష్యా మరేదైనా దేశం విషయంలో తమ పాలసీ స్పష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం బీజింగ్‌లో విక్టరీ డే పెరేడ్ సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన తర్వాత ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. చైనా, ఉత్తర కొరియా, రష్యా దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయన్నారు. కానీ, అవి ఎటువంటివో మాత్రం ఆయన వెల్లడించలేదు. చైనాను విదేశీ పాలకుల నుంచి విడిపించడంలో అమెరికా కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. ఆ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ గుర్తిస్తారా, లేదా అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ పేర్కొన్నారు.

## ట్రంప్‌తో అలాస్కా చర్చలనే మోడీకి వివరించా..


### కారులో గుసగుసలపై స్పందించిన పుతిన్



**మాస్కో, సెప్టెంబరు 4:** షాంఘై సహకార సంస్థ సదస్సులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒకే కారులో ప్రయాణిస్తూ మాట్లాడుకున్న విషయం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ ఏకాంత భేటీలో వారిద్దరూ ఏం చర్చించుకున్నారనే దానిపై నెలకొన్న ఉత్కంఠకు పుతిన్ తాజాగా తెరదించారు. ఆ సంభాషణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తావన వచ్చినట్లు ఆయన వెల్లడించారు. చైనా పర్యటన ముగించుకున్న అనంతరం పుతిన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి, మోడీతో కారులో జరిగిన సంభాషణ గురించి ప్రశ్నించగా, అందులో దాచిపెట్టాల్సిన రహస్యమేమీ లేదు. అలాస్కాలో డొనాల్డ్ ట్రంప్‌తో నాకు జరిగిన చర్చల గురించి ప్రధాని మోదీకి వివరించానని పుతిన్ స్పష్టం చేశారు. ఇటీవల ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే అంశంపై పుతిన్, ట్రంప్ అలాస్కాలో సమావేశమయ్యారు. ఆ భేటీ వివరాలను కూడా పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ కేవలం 30సెకన్ల పాటు బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగిందని తెలిపారు. 'ట్రంప్‌ను ఆరోగ్యంగా చూసినందుకు సంతోషంగా ఉందని ఆయనతో చెప్పానని పుతిన్ పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సు సందర్భంగా పుతిన్ తన కాన్వాయ్‌తో వచ్చి, మోదీ కోసం దాదాపు పది నిమిషాలు వేచి చూశారు. అనంతరం మోదీని తన కారులోనే సదస్సు ప్రాంగణానికి తీసుకెళ్లారు. దాదాపు 45 నిమిషాల పాటు ఇరువురు నేతలు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ వర్గాలు అప్పట్లో తెలిపాయి. ఈ ప్రయాణం తర్వాత మోడీకూడా వేదికగా స్పందిస్తూ, పుతిన్‌తో చర్చలు ఎప్పటిలాగే అద్భుతంగా సాగాయని పేర్కొన్నారు. అమెరికా సుంకాల ప్రభావం ఎక్కువగా ఉన్న సమయంలో ఈ భేటీ జరగడం గమనార్హం.

## సంక్షిప్తంగా..

### జిఎస్టీ తగ్గించేందుకు ఎనిమిదేళ్లు పట్టిందా?: చిదంబరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కేంద్ర ప్రభుత్వం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి ఎనిమిదేళ్లు ఎందుకు పట్టిందంటూ ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇది ఎనిమిదేళ్ల ఆలస్యంగా తీసుకున్న నిర్ణయమని ఆయన వ్యాఖ్యానించారు. సోషల్‌మీడియా వేదికగా చిదంబరం స్పందిస్తూ ప్రస్తుత జీఎస్టీ విధానాన్ని, ఇప్పటిదాకా ఉన్న రేట్లను మొదట్లోనే ప్రవేశపెట్టి ఉండాల్సింది కాదని అభిప్రాయపడ్డారు. 2017లో జీఎస్టీని తీసుకొచ్చినప్పటి నుంచి తాము దీని డిజైన్, రేట్లపై హెచ్చరిస్తున్నా ప్రభుత్వం తమ మాటలను పెడచెవిన పెట్టిందని ఆయన ఆరోపించారు. ఇంతకాలం తర్వాత ప్రభుత్వం హఠాత్తుగా ఈ మార్పులు చేయడానికి గల కారణాలపై ఆయన పలు అనుమానాలు వ్యక్తంచేశారు. మందగించిన ఆర్థికవృద్ధి, పెరుగుతున్న కుటుంబ అప్పులు, పడిపోతున్న పొదుపు, త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికలు లేదా అమెరికా టారిఫ్‌ల ఒత్తిడి, వీటన్నింటిలో ఏదో ఒక కారణం ఉండి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

## అమరత్వం,ఆయుష్షులపై జిన్‌పింగ్ పుతిన్‌ల ముచ్చట్లు

### అంతర్జాతీయ మీడియాలో వీరి చిట్‌చాట్ వైరల్



**బీజింగ్, సెప్టెంబరు 4:** ప్రపంచ రాజకీయాల్లో ఇద్దరు బలమైన నేతలుగా ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య ఓ ఆసక్తికరమైన సంభాషణ చోటుచేసుకుంది. మనిషి ఆయుష్షు, అమరత్వం వంటి అంశాలపై వారిద్దరూ మాట్లాడుకోవడం చర్చనీయాంశం అయింది. చైనా రాజధాని బీజింగ్‌లోని తియానన్మెన్ స్క్వేర్‌లో నిన్న జరిగిన సైనిక పరేడ్‌ను చూడటానికి వెళుతున్న సమయంలో ఈ ఇద్దరు నేతల మధ్య ఈ మాటామంతీ నడిచింది. ఈ సంభాషణలో పుతిన్ మాట్లాడుతూ, బయోటెక్నాలజీ అభివృద్ధి వల్ల అవయవ మార్పిడులు సర్వసాధారణ మవుతాయని, దాని ద్వారా యవ్వనంగా ఉంటూ అమరత్వం సాధించవచ్చని వ్యాఖ్యానించారు. దీనికి జిన్‌పింగ్ స్పందిస్తూ, ఈ శతాబ్దంలో మానవులు 150 ఏళ్ల వరకు జీవించగలరనే అంచనాలు ఉన్నాయని తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ సమయంలో ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ వారిని చూసి నవ్వుతూ కనిపించినప్పటికీ, వారి సంభాషణలో పాలుపంచుకున్నారా లేదా అనే దానిపై స్పష్టత లేదు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఈ భారీ ఆయుధ ప్రదర్శనను నిర్వహించింది. దాదాపు 50 వేల మంది సందర్శకుల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో హైపర్‌సోనిక్ క్షిపణులు, అత్యాధునిక డ్రోన్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ, ప్రపంచానికి యుద్ధం కావాలో, శాంతికావాలో తేల్చుకోవాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి ముందు జరిగిన షాంఘై సహకార సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోడీతో పాటు 20 దేశాల అధినేతలు పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా పుతిన్, జిన్‌పింగ్ ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతంచేసే దిశగా 20 ఒప్పందాలపై సంతకాలు చేశారు. కృత్రిమ మేధ, గ్యాస్ పైప్‌లైన్ సహా పలు రంగాల్లో కలిసి పని చేయాలని నిర్ణయించారు.

## ఎనిమిదేళ్లకు మోడీ ప్రభుత్వానికి జ్ఞానోదయం

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జీఎస్టీ సంస్కరణల విషయంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ఎనిమిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జ్ఞానోదయం కలిగిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. ఇన్నాళ్లకు కేంద్ర ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర వీడి మేల్కొనడం మంచి విషయమేనంటూ ఆయన గురువారం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జీఎస్టీ కౌన్సిల్ ఇటీవల పన్ను స్లాబులలో కీలక మార్పులు చేసిన నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. గత దశాబ్ద కాలంగా జీఎస్టీని సరళీకరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూనే ఉందని ఖర్గే గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం ఒకే దేశం, ఒకే పన్ను అనే నినాదాన్ని ఒకే దేశం, 9 పన్నులుగా మార్చేసిందన్నారు. సరళమైన పన్నుల విధానంతో జీఎస్టీ 2.0ను తాము 2019, 2024 మేనిఫెస్టోలలోనే ప్రతిపాదించామని తెలిపారు. ఒకప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోడీనే జీఎస్టీని తీవ్రంగా వ్యతిరేకించారని ఖర్గే ఆరోపించారు. 2011లో అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్‌ముఖర్జీ జీఎస్టీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు బీజేపీ అడ్డుపడింది. కానీ ఇవాళ అదే బీజేపీ ప్రభుత్వం రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు జరిగాయని సంబరాలు చేసుకుంటోంది. సామాన్యుల నుంచి పన్నులు వసూలు చేయడం గొప్ప ఘనత అన్నట్లుగా వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు. వసూలవుతున్న మొత్తం జీఎస్టీలో 64 శాతం పేద, మధ్యతరగతి ప్రజల నుంచే వస్తోందని, కేవలం 3 శాతం మాత్రమే కుబేరుల నుంచి వస్తోందని ఆయన ఆరోపించారు. తాజాగా చేపట్టిన సంస్కరణల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోయే అవకాశం ఉన్నందున, 2024-25ను ఆధార సంవత్సరంగా తీసుకుని ఐదేళ్లపాటు పూర్తి పరిహారం చెల్లించాలని ఖర్గే డిమాండ్ చేశారు. అలాగే, సంక్లిష్టమైన జీఎస్టీ నిబంధనలను తొలగిస్తేనే ఎంఎస్‌ఎంఇరంగానికి నిజమైన ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రారంభించిన వెంటనే సముద్రంలో మునిగిన పర్యాటక నౌక



**అంకారా, సెప్టెంబరు 4:** తుర్కియేలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది.కొత్తగా నిర్మించి ప్రారంభించిన నిమిషాల్లోనే ఓ లగ్జరీ నౌక సముద్రంలో మునిగిపోయింది. ప్రసిద్ధ పర్యాటక ప్రదేశమైన జోంగుల్డక్ తీరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.దాదాపు పది లక్షల డాలర్లతో ఈ లగ్జరీ నౌకను నిర్మించారు. దీని ఖరీదు భారత కరెన్సీలో దాదాపు 8.74 కోట్లన్నమాట. 24 మీటర్ల పొడవున్న ఈ లగ్జరీ నౌకకు 'డోల్స్ వెంటో' అని పేరు పెట్టారు. తుర్కియేలోని మెడ్ యిల్మాజ్ షిప్‌యార్డ్‌లో ఈ నౌక్‌ను గ్రాండ్‌గా ప్రారంభించారు. కొంత మంది ప్రయాణికులు, సిబ్బందితో నౌక సముద్రంలో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. అయితే ప్రారంభమైన 15 నిమిషాలకే ఈ నౌక సముద్రంలో మునిగి పోయింది. ఊహించని ఈ ఘటనతో భయాందోళనకు గురైన ప్రయాణికులు, సిబ్బంది వెంటనే సముద్రంలోకి దూకేశారు. అనంతరం సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. యజమాని, కెప్టెన్ కూడా సముద్రంలో దూకి ప్రాణాలు కాపాడుకున్నారు.


## నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌కు మరమ్మతులు చేస్తున్న పాక్



**కరాచి, సెప్టెంబరు 4:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న కీలకమైన నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌కు మరమ్మతులుచేస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో దెబ్బతిన్న అన్ని ఎయిర్‌బేస్‌లను పాక్ ఇప్పుడు పునర్నిర్మిస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం జరిపిన దాడుల్లో ధ్వంసమైన నూర్‌ఖాన్ ఎయిర్ బేస్ పునర్నిర్మాణ పనులు చేపడుతోంది. ఇందుకు సంబంధించిన శాటిలైట్ చిత్రాలు బయటకు వచ్చాయి. పాక్ సైన్యం హెడ్‌క్వార్టర్స్ ఉన్న రావల్పిండిలో ఈ ఎయిర్‌బేస్ ఉంది. అంతేకాదు దేశ రాజధాని ఇస్లామాబాద్‌కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అందుకే ఈ ఎయిర్‌బేస్ రాజకీయంగా, సైనిక పరంగా ఎంతో సున్నితమైందిగా చెప్తారు. అన్ని ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లకు ఈ వైమానిక స్థావరమే అడ్డా.

## భారత్, చైనాలపై యుఎస్ స్వరం సరికాదు


### రష్యా అధినేత పుతిన్



**మాస్కో, సెప్టెంబరు 4:** భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్-అమెరికాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీనిపై తాజాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, చైనాలపై అమెరికా చర్యలు సరైనవి కావన్నారు. ఎస్ఇఒ సదస్సు, మిలిటరీ పెరేడ్‌లో పాల్గొనేందుకు ఆయన చైనాలో పర్యటించిన సంగతి తెలిసిందే. తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ట్రంప్ పరిపాలన ఆసియాలోని రెండు అతిపెద్ద శక్తులనూ అణగదొక్కేందుకు ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా ఉపయోగిస్తుందని ఆరోపించారు. భారత్-చైనాలు భాగస్వాములని పేర్కొంటూ వీరి ద్వైపాక్షికాన్ని ట్రంప్ బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారు. '1.5 బిలియన్ల మంది జనాభా కలిగిన భారత్, చైనాలు శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలు. ఆయా దేశాలకు ప్రత్యేక రాజకీయ వ్యవస్థలు, దేశీయ చట్టాలు ఉన్నాయి. టారిఫ్‌లతో వారిని శిక్షించే ప్రయత్నాలు చేస్తే అవి ఆ దేశ నాయకులను క్లిష్టతరంలోకి నెట్టేస్తాయి. ఈ క్రమంలో వారిలో ఎవరైనా బలహీనపడితే.. అతని రాజకీయ జీవితం ముగిసిపోతుంది. ఇరు దేశాల చరిత్రలో వలసవాదం వంటి కష్టతరమైన కాలం నడిచింది. వారి సార్వభౌమాధికారంపై చాలాకాలం పాటు పన్ను విధించారు. ఇప్పుడు వాటన్నింటికీ కాలం చెల్లింది. ఇంకా వాటిని అణగదొక్కేలా మాట్లాడటం సరైనది కాదు. భాగస్వాములతో మాట్లాడేప్పుడు సరైన పదాలు ఉపయోగించాలి' అని పుతిన్ పేర్కొన్నారు. కాగా ఈ ఉద్రిక్తతలు త్వరలో ముగుస్తాయన్నారు. మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో ట్రంప్ భారత్‌పై భారీగా సుంకాల భారాన్ని మోపారు. ఈ క్రమంలో అమెరికాలోని కొందరు నాయకులు భారత్‌పై నోరు పారేసుకుంటున్నారు.దీంతో ఇరు దేశాల మధ్యసంబంధాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అయితే, భారత్‌పై విధించింది సెకండరీ సుంకాల మాత్రమేనని ట్రంప్ అన్నారు. ఆ దేశంపై రెండు,మూడు విడతలు ఉన్నా యన్నారు.ఈ క్రమంలోభారత్‌తో కలిసే ఉన్నా మంటూనే ఆదేశం ప్రపంచంలోనే అత్యధికంగా సుంకాలు వసూలు చేస్తుందని ఆరోపించారు.

### టారిఫ్ వార్ నిలిపివేయక పోతే భారీ మూల్యం తప్పదు

#### అమెరికాకు శశిథరూర్ హెచ్చరిక



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్‌తో అనుసరిస్తున్న సుంకాల యుద్ధాన్ని అమెరికా తక్షణమే విరమించుకోకపోతే భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ హెచ్చరించారు. ఒకప్పుడు చైనాను ఎవరు కోల్పోయారు అని వాషింగ్టన్‌లో చర్చ జరిగినట్టు, భవిష్యత్తులో భారత్‌ను ఎవరు కోల్పోయారని బాధపడే పరిస్థితిని తెచ్చుకోవద్దని అని ఆయన అమెరికాకు హితవు పలికారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలు ఇరు దేశాలకే కాక, ప్రపంచానికి కూడా మంచిది కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఆంగ్ల పత్రికలో రాసినవ్యాసంలో శశిథరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ నుంచి దిగుమతులపై అమెరికా 50శాతం వరకు సుంకాలు విధించడం,ముఖ్యంగా రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అదనంగా 25శాతం సుంకం వేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.

## లారీని ఢీకొన్న కారు: ఐదుగురు వ్యాపారులు మృతి



**పాట్నా, సెప్టెంబరు 4:** వేగంగా వెళ్తున్న కారు లారీ వెనుక భాగాన్ని ఢీకొట్టింది. అందులో ప్రయాణించిన ఐదుగురు వ్యాపారులు ఈ ప్రమాదంలో మరణించారు. ఈసంఘటన బీహార్‌లో జరిగింది. రాజధాని పాట్నాతో పాటు పరిసర జిల్లాల్లో పురుగుమందులు, వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారం చేస్తున్న వీరు బిజినెస్ పని కోసం ఫతుహాకు కారులోవెళ్లారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాట్నాకు తిరిగి వస్తున్నారు. పర్సా బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుయా మోర్ సమీపంలో జాతీయ రహదారి నంబర్ 83పై వేగంగా వెళ్తున్న ఆ కారు లారీ వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. కారు ముందు భాగం లారీ కిందకు చొచ్చుకెళ్లి ఇరుక్కు పోయింది. పెద్ద శబ్దం విన్న స్థానికులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. గ్యాస్ కట్టర్లు, క్రేన్ సహాయంతో రెండు గంటలు శ్రమించిన తర్వాత మృతదేహాలను కారు నుంచి బయటకు తీశారు.

05-09pg6exHMNWJQE.qxd:05-09pg6exHMNWJQE.qxd 1/1/02 7:22 AM Page 1



# రాష్ట్రంలో సాఫీగా యూరియా సరఫరా

## వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సాఫీగా యూరియా సరఫరా సాగుతుందని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక , మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు ప్రకటించారు."ఎక్స్" వేదికగా ఆయన చేసిన పోస్టులో ఎరువుల పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని, ఎక్కడ నిరసనలు లేవని , వాటిని అణిచివేసే ధోరణి ఉత్పన్నం కాదని కూటమి ప్రభుత్వం అణిచివేత పనులు చేయదని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు .యూరియా సరఫరా లో గత ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేశామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవమని తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు.. గత ప్రభుత్వం లో మార్క్ ఫెడ్ ద్వారా సొసైటీలకు ఎరువుల సరఫరా నిర్వీర్యం చేస్తే... కూటమి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ను గాడిలో పెట్టి సొసైటీలకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేసాం.యూరియా సరఫరా, పంపిణీ పూర్తి పారదర్శకంగా అమలు చేస్తూ, గతానికి భిన్నంగా మార్క్ ఫెడ్ పనిచేస్తుందన్నారు.ప్రైవేట్ పంపిణీ నిష్పతి ని 50 : 50 నుండి 70:30 పెంచాం. మార్క్ ఫెడ్ ద్వారా (ఆర్ ఎస్ కే, పీఏసీఏస్) 20 ఎక్కువగా యూరియాను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు.2021- 22 నుండి 23 - 24 వరకు గత ప్రభుత్వం మూడు సంవత్సరాల సరాసరి యూరియా సరఫరా కేవలం 1,55,617 మెట్రిక్ టన్నులు కాగా ఈ ఒక్క సంవత్సరం (2025 26) లో ఆగస్టు చివరి నాటికి 2,04,096 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసామన్నారు.గతంతో పోలిస్తే ఈ సంవత్సరం యూరియా సరఫరా 31 శాతం గతం కంటే ఎక్కువ..విజిలెన్స్, రెవెన్యూ అధికారుల నిరంతర నిఘా, క్రమం తప్పని తనికీలు ద్వారా అందుబాటు ధరలోనే మార్కెట్ లో యూరియా ఉందన్నారు.. ఎటువంటి బ్లాక్ మార్కెట్ లేదని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.క్రమశిక్షణతో వరుసగా లైన్ లో సాగుతూ ఎరువులను తీసుకుంటున్న రైతులను మెచ్చుకుంటూ వాడుక భాషలో బఫె మాదిరిగా అన్న పదానికి వైసీసీ నేతలు వక్రభాష్యం పలకటం వారి చౌక బారుతనానికి నిదర్శనం..ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపిస్తూ ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరపడం ద్వారా మన రాష్ట్రానికి క్లిష్టమైన పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియాను కేంద్రం కేటాయించిందన్నారు.

.ఇదే సమయానికి గత సంవత్సరాల కన్నా 87,880 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ పంటలకు రాష్ట్ర రైతాంగం వినియోగించిందన్నారు,.నల్లబర్లీ పొగాకు ,కోకో ,తోతాపురి మామిడి ,ఉల్లి ధరల విషయంలో ఆ పంటలకు మద్దతు ధర లేకపోయినా సీఎం చంద్రబాబు చొరవతో వాటిని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిన విషయాన్ని గోవర్ధన్ రెడ్డి మంత్రి అచ్చెన్నాయుడు గుర్తించాలన్నారు.



రైల్వే జీఎంకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ

# దుర్గమ్మ ఆలయంలో తిరుమల తరహాలో భక్తులకు సేవలు

## - మంత్రి ఆనం రామనారాయణ

ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త దుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది జరగబోయే దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన దసరా ఉత్సవాల ఏర్పాట్లపై జమ్మిదొడ్డి కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 రోజుల పాటు జరిగే దసరా ఉత్సవాల్లో తిరుమల తరహాలో భక్తుల రద్దీ నియంత్రణ, సేవలందించాలన్నారు. మూలా నక్షత్రం రోజున ముఖ్యమంత్రి శ్రీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని దానికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూం ద్వారా భక్తులకు సేవలందించడానికి ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఉత్సవాల్లో ఎప్పటికప్పుడు సరైన సమాచారం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్నందున మహిళా భక్తులు పెరుగుతారని అంచనా వేస్తున్నామని ఆమేరకు వారికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలో రెవెన్యూ, దేవదాయ, హోం, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ముందుకెళతామన్నారు ఈనెల 15లోగా అన్ని పనులు పూర్తి చేయాలనే సంకల్పంతో అన్ని అనుమతులు త్వరితంగా ఇస్తున్నట్లు కమీషనర్ రామచంద్ర మోహన్ తెలిపారు. భక్తుల సంఖ్య పెరిగే అవకావం వుండడంతో వెస్ట్ బైపాస్ వినియోగించుకుని ట్రాఫిక్ ఇబ్బంది అధిగమిస్తామన్నారు. ఈ సమీక్షలో విజయవాడ సిపి రాజశేఖర్ బాబు, దేవదాయ శాఖ కమీషనర్ రామచంద్ర మోహన్, ఇఓ వికె శీనా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు. దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కించగా రు.4,57,31,258ల నగదుతో పాటు 400 గ్రాముల బంగారం, 7కెజిల 650 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ 524 యుఎస్ఎ డాలర్లు, 70 ఇంగ్లాండ్‌పౌండ్లు, 52 సింగపూర్ డాలర్లు, 60 ఆస్ట్రేలియా డాలర్లు, 590 యుఎఇ దిర్హమ్స్, 300 ఒమన్ బైసాలు, 73 ఖతార్ రియాల్స్, 210 మలేషియా రింగట్స్, 115యురోలు, 6.1/3 కువైట్ దినార్లు, 10 న్యూజిలాండ్ కరెన్సీ, 100 హాంకాంగ్ డాలర్స్,

270 కెనడా డాలర్లు లభించినట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. కార్యక్రమంలో శ్రీ దుర్గమ్మవారి భక్తులు, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీస్, ఆలయ సిబ్బంది, దేవదాయ ఏశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొనగా ఇఓ పర్యవేక్షించారు.

దుర్గమ్మవారిని దక్షిణమధ్య రైల్వే నూతన జిఎం సందీప్ మాధుర్ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు ఇఓ వికె శీనా నాయక్ శ్రీ అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# టోక్యో అంతర్జాతీయ గిఫ్ట్ షోలో ఆంధ్ర హ్యాండ్లూమ్స్

**విజయవాడ సెప్టెంబర్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మార్గదర్శకత్వంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (ఆప్కో ) జపాన్‌లోని అతిపెద్ద లైఫ్‌స్టైల్, గిఫ్ట్ ప్రదర్శన అయిన టోక్యో ఇంటర్నేషనల్ గిఫ్ట్ షోలో రాష్ట్ర చేనేత అద్భుత వారసత్వాన్ని ఆవిష్కరిస్తోంది. సెప్టెంబర్ 5 వ తేదీ వరకు ఈ ప్రదర్శన జరగనుంది. ఈ ప్రదర్శనలో ఆప్కో ప్రత్యేకంగా మహిళల దుస్తులు (టాప్స్, డ్రెస్సులు, జాకెట్లు, స్విమ్‌గౌన్లు - పులగుర్త, ఇస్కపల్లి, పొందూరు), పురుషుల షర్టింగ్ మరియు వస్త్రాలు (ప్లెయిడ్స్, గింగం - ఎథముక్కల, యెమ్మిoగన్నూరు, అంపోలు, ఇస్కపల్లి), గృహోపకరణాలు (కుషన్స్, కర్టెన్స్ - ఇస్కపల్లి), వంటింటి వస్త్రాలు (బ్లాక్ ప్రింటెడ్, ఎంబ్రాయిడరీ టేబుల్‌క్లోత్‌లు, రన్నర్లు, ప్లేస్‌మ్యాట్స్ - ఇస్కపల్లి, అంపోలు) ప్రదర్శిస్తోంది. సాంప్రదాయ వీవర్లను శక్తివంతం చేసి, వారికి గ్లోబల్ మార్కెట్లతో అనుసంధానం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది. ఈ అంతర్జాతీయ వేదికలో ఆంధ్రప్రదేశ్ చేనేతలను ప్రదర్శించడంలో చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా, కమిషనర్ రేఖా రాణి కీలకపాత్ర పోషించారు.

# చేనేత ఉత్పత్తులపై క్యూఆర్ కోడ్‌తో కూడిన వీవర్ కార్డు

## - చేనేత మంత్రి సవిత



**విజయవాడ.సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో అన్ని ప్రాంతాల నుంచి విభిన్న రకాల చేనేత వస్త్రాలను నగర ప్రజలకు అందుబాటులో ఉండేలా చేనేత మరియు హస్తకళల ప్రదర్శనలో ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ ల మంత్రి ఎస్. సవిత తెలిపారు. నగరంలో శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన "గాంధీ బునకర్ మేళా" (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2025) ను గురువారం మంత్రి ఎస్. సవిత, ఆంధ్రప్రదేశ్ గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు. నేతన్నల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నేతన్నలను ఆదుకునేలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి నెలా చేనేత, హస్తకళల అభివృద్ధికి ఎగ్జిబిషన్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తయారీదారులే ప్రత్యక్షంగా చేనేత ఉత్పత్తులను అమ్ముకునే విధంగా ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులకు తక్కువ ధరలకే చేనేత వస్త్రాలు లభిస్తాయన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టీ రామారావు దగ్గర నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు చేనేతకు ఆదరణ కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం నేతన్నలకు నెలకు రూ. 4,000 పెన్షన్ ను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా 90 శాతం సబ్సిడీతో ఉపకరణాలు అందించటంతోపాటు లేటెస్ట్ డిజైన్స్ కు సంబంధించి శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. ఆప్కో ద్వారా పలు డిజైన్స్ ను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రజల్లో కూడా చేనేత వస్త్రాలు ధరించేలా అవగాహనకు వస్తున్నారన్నారు. నేతన్నలను ఆదరించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రతి వారం చేనేతను ధరిస్తున్నారన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపండి

## కేంద్ర మంత్రి కుమారస్వామితో రామచంద్రయాదవ్ భేటీ



**ప్రభాతవార్త ప్రతినిధి పుంగనూరు, సెప్టెంబర్ 4** విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికుల తరుపున బిసివై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పోరాటానికి సన్నద్ధమయ్యారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా ఆపేందుకు తొలి అడుగు వేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన కేంద్ర ఉక్కుశాఖా మంత్రి కుమారస్వామితో గురువారం భేటీ అయ్యారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యవహారాన్ని ఆయన కుమారస్వామి దృష్టికి తీసుకువచ్చారు. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికుల మనోవేదనను వినతిపత్రం రూపంలో కుమారస్వామికి అందజేశారు. రామచంద్రయాదవ్ చేసిన విజ్ఞప్తికి మంత్రి కుమారస్వామి సానుకూలత వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ వద్ద జరుగుతున్న తాజా పరిణామాలతో పాటు ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై వివరాలు కావాలని ఆయన వెంటనే అధికారులను ఆదేశించారు. కాగా,ఇటీవల రామచంద్రయాదవ్ విశాఖ పర్యటనలో భాగంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మిక సంఘాల నేతలు భేటీ అయ్యారు. తమ సమస్యను రామచంద్రయాదవ్ కు వివరించారు. తీసుకువచ్చారు. దీంతో అప్పుడే రామచంద్రయాదవ్ ఉద్యోగ సంఘ నాయకులకు మాట ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా బిసివై పార్టీ పోరాటం చేస్తుందని ప్రకటించారు. అందులో భాగంగా ఆయన గురువారం కేంద్ర మంత్రి కుమారస్వామితో భేటీ అయ్యారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా ఆపాలను విజ్ఞప్తి చేశారు. రామచంద్రయాదవ్ తీసుకుంటున్న చొరవ పట్ల స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గుత్తి, తాడిపత్రి స్టేషన్లలో ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పిస్తూ ఆమోదం

**అనంతపురం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం పార్లమెంట్ పరిధిలో గుత్తి , తాడిపత్రి ప్రాంత ప్రజల విజ్ఞప్తుల మేరకు అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా కృషి చేయగా, రైల్వే బోర్డు స్పందించి పలు ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పిస్తూ ఆమోదం తెలిపింది.ఈ నిర్ణయం అనంతపురం పార్లమెంట్ పరిధి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. రాబోయే రోజుల్లో రైళ్ల గుత్తి , తాడిపత్రి స్టేషన్లలో ఆగనుండటం ద్వారా ప్రయాణికులకు సౌకర్యం కలగనుంది.గుత్తి రైల్వే స్టేషన్లో నాగర్ కోయిల్ ఎక్స్ప్రెస్ (ట్రైన్ నెంబర్ 16351) ఉదయం పూట 10.54 గంటలకు, ముంబై నుంచి నాగర్ కోయిల్ వెళ్ళు ఎక్స్ప్రెస్ ( ట్రైన్ నెంబర్ 16352) తెల్లవారుజామున 2. 14 గంటలకు గుత్తి స్టేషన్ లో ఇకనుంచి నిలబడుతుంది అని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. అదేవిధంగా తాడిపత్రి రైల్వే స్టేషన్లో ముంబై సి ఎస్ ఎం టి నాగర్ కోయిల్ ఎక్స్ప్రెస్ (16352) హాల్ట్ కల్పించిన రైళ్లు: తెల్లవారుజామున 1.29 గంటలకు తాడపత్రి రైల్వే స్టేషన్లో ఇకనుంచి నిలబడుతుంది అని ఎంపీ తెలిపారు. ఉంటుంది. తిరుపతి నుంచి ఔరంగాబాద్ వెళ్లే వారాంతపు ఎక్స్ప్రెస్ ( ట్రైన్ నెంబర్ 17622) 2.09 గంటలకు ఇకనుంచి తాడపత్రి లో నిలబడుతుంది. ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ నుంచి ఆమదాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్) ట్రైన్ నెంబర్ (20953) ఉదయం పూట 4.39 గంటలకు తరపతి టు నిలబడుతుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.అదేవిధంగా, అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఎంపీ అంబికా గారు చేసిన మరిన్ని విజ్ఞప్తులు కూడా రైల్వే బోర్డు పరిశీలనలో ఉన్నాయి. వాటికి కూడా త్వరలో అనుకూలమైన నిర్ణయాలు వస్తాయని ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "ప్రజల అవసరాలు నెరవేర్చడం నా ధ్యేయం. రైల్వే హాల్ట్‌ల ద్వారా గుత్తి, తాడిపత్రి ప్రయాణికులకు మరింత సౌకర్యం కలగనుంది. మిగతా విజ్ఞప్తులపై కూడా త్వరలో శుభవార్త రాబోతుంది" అని పేర్కొన్నారు. అనంతపురం, రాయల చెరువు పలు రైల్వే స్టేషన్లలో రైళ్ల హాల్ట్ కి సంబంధించిన ప్రతిపాదనలు అందించగా, రైల్వే శాఖ ఆమోదానికి సిద్ధంగా ఉంది ఆయన వెల్లడించారు..

# చెవిరెడ్డి ఇంట్లో కొనసాగిన సిట్ అధికారుల సోదాలు

## - ఆరు కంపెనీల రికార్డ్ల స్వాధీనం చేసుకున్న సిట్ అధికారులు



మీడియాతో మాట్లాడుతున్న సిట్ అధికారి

**తిరుపతిరూరల్,సెప్టెంబర్04 ప్రభాతవార్త:** లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొని, రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇంట్లో సిట్ అధికారుల బృందం సోదాలు నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి సిట్ అధికారుల బృందం దాదాపు 20మంది తుమ్మలగుంటలో ఉన్న చెవిరెడ్డి ఇంట్లో సోదాలు చేస్తున్నారు. మధ్యాహ్నం వరకు చెవిరెడ్డి కుటుంబ సభ్యులు, తనయులు మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డిలను మౌఖికంగా ప్రశించినట్లు సమాచారం. అనంతరం రికార్డ్స్ పరిశీలించి, వ్యాపార లావాదేవీలకు సంబందించి రికార్డ్స్ పరిశీలించి, కొన్ని రికార్డ్సును స్వాధినం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. నిన్న చెవిరెడ్డి కంపెనీలలో సోదాలు నిర్వహించి, తుమ్మలగుంటలో కూడా సోదాలు నిర్వహించటానికి రాగా కుటుంబ సభ్యులు ఇంట్లో లేనందున సిట్ అధికారులు వెనుతిరిగిన విషయం తెల్సిందే. మద్యం కుంభకోణం కేసులో 38వ ముద్దాయిగా 79రోజులుగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న విషయం తెల్సిందే. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి చెందిన ఆరు రకాల కంపెనీలకు సంబంధించిన రికార్డ్సను స్వాధీనం చేసుకుని సిట్ కార్యాలయానికి పంపుతామని సిట్ అధికారి తెలిపారు. తిరిగి ఎప్పుడు విచారణ చేస్తామనేది ఇంకా తెలియరాలేదన్నారు.

సిట్ అధికారులకు సహకరించాం : తుడ మాజీ ఛైర్మెన్ మోహిత్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎంతో కష్టపడి ఒకస్థాయికి వచ్చాడని, మీడియాలో లేనివి ఉన్నట్లుగా చూపించడం బాధాకరమని తుడ మాజీ ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వాపోయారు. సిట్ అధికారుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చామని, కొన్ని రికార్డ్స్ సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

# పారదర్శకతతో రెవెన్యూ పాలనలో తహసీల్దారుల పాత్ర

## - ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు




**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** నెల్లూరు బారాషాహీద్ దర్గా ఎదురుగా ఉన్న నెల్లూరు క్లబ్ సమావేశ మందిరంలో జిల్లాలోని ముఖ్యమైన తాసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్ పాల్గున్నారు ఈ కార్యక్రమంలో, తాసిల్దార్లు ఎదుర్కొంటున్న, పలు సమస్యలను రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి తీసుకొని రాగా రాష్ట్ర అధ్యక్షులు రెవెన్యూ శాఖలో జవాబుతారీ వేగమంతపైన మరియు పారదర్శకతతో కూడిన రెవెన్యూ పాలన గురించి సుదీర్ఘం గా వివరించడం జరిగింది. రెవెన్యూ శాఖలో కీలకమైన తహసిల్దార్లు ప్రజల హక్కుల పరిరక్షణకు, భూసంబంధిత రికార్డుల నిష్పక్షపాత నిర్వహణకు, పారదర్శకతతో, సేవా నిబద్ధతతో, అంకిత భావంతో ప్రజలకు సేవలందించేందుకు, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, విధుల పట్ల నిజాయితీతో, నిష్ఠతో పని చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి మద్దతు గా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని అందరు తహసిల్దారులతో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్ నెల్లూరు నగరంలోని నెల్లూరు క్లబ్‌లోని సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జవాబుదారీ, వేగవంతమైన మరియు పారదర్శకత తో కూడిన రెవెన్యూ పాలనలో తహసీల్దారుల పాత్ర" పై పూర్తి స్థాయి లో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా ప్రెసిడెంట్ అల్లం పాటి పెంచల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్ పీటర్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మురళితో పాటు పలువురు తాసిల్దార్లు పాల్గొన్నారు.

# గణనాథునికి వైభవంగా అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకం



**కాణిపాకం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం జరిగిన తిరుకళ్యాణం, అశ్వవాహనసేవ సందర్భంగా ఉభయదారులైన వేర్వేరు వంశస్థులచే వేర్వేరుగా స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు తిరుకళ్యాణం ఉభయదారులైన కాణిపాకం, తిరువణంపల్లె వణిగవంశస్థులు, అశ వ్వాహనసేవ ఉభయదారులైన బొమ్మసముద్రం, తిరువణంపల్లె, చింతమాకులపల్లె, కారకాంపల్లె, గ్రామాధుల గోనుగుంట బలిజ వంశస్థులు వేర్వేరుగా స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను నిర్వహించారు. వీరు స్థానిక మణికంఠేశ్వరాలయం నుండి మంగళవాయిద్యాలు, వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ అష్టోత్తర శత కలశాలను గ్రామపురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో అర్చకస్వాములు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై వుంచి ఊరేగింపుగా తీసుకువచ్చిన అష్టోత్తర శత కలశాలలోని పాలతో అభిషేకించారు. అలాగే పలురకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి, అలంకరించి ప్రత్యేక పూజలు చేసి ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. ఈసందర్భంగా వేదపండితులు మంత్రపుష్పం గావించారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ,ప్రసాదాలను అందజేశారు.దీనితో ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ,ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఈఓ పెంచల కిషోర్, ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, ధనపాల్, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు,స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ లీలా సుధీర్‌లతో పాటు ఆలయ, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించండి

## కేంద్రానికి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా శీతారామన్‌ను గురువారం కలిసి వినతిపత్రం సమర్పిం చారు. వ్యవసాయ యంత్రాలు, పరిక రాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై విధిస్తున్న 12 జీఎస్టీని పూర్తిగా మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వసూలు చేస్తున్న ఈ జీఎస్టీ వల్ల ముఖ్యంగా చిన్న, సన్న రైతులు ఆధునిక పరికరాలను కొనుగోలు చేయలేకపోతు న్నారన్నారు. అలాగే ఇటీవల క్రూడ్ పామ్ ఆయిల్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 27.5 నుంచి 16.5 కి తగ్గించడం రైతులకు తీవ్ర సమస్యగా మారిందని చెప్పారు. దీని వల్ల దేశీయ ధరలు క్షీణించి రైతులకు చెల్లించే ఎఫ్‌ఎఫ్‌బిఎస్ ధరలపై ప్రతికూల ప్రభావం చూపుతోందని తెలిపారు. 2018లో ఉన్నట్లుగా 44 దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఇక ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉండడంతో పాటు, హ్యాండ్లూమ్ ఉత్పత్తులపై 5 జీఎస్టీ విధించడం నేతన్నల ఉత్పత్తులు మార్కెట్లో పోటీ తట్టుకోలేని పరిస్థితిని తెచ్చిందని పేర్కొన్నారు.

# ముగ్గురు పిల్లలను హతమార్చి తండ్రి ఆత్మహత్య!



**కల్వకుర్తి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కన్నబిడ్డలను కంటికిరెప్పలా చూసుకోవాల్సిన ఆ తండ్రి.. ఆ చిన్నారులను పెట్రోల్ పోసి అతికిరాతకంగా కాల్చి చంపాడు. ఆ తర్వాత తాను ఆత్మహత్య చేసు కున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఎర్రగుంట పాలెం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు(35)కు, భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్యతో గొడవపడిన గుత్తా వెంకటేశ్వర్లు కాలయముడిగా మారాడు. వెల్దండ మండలం పెద్దాపూర్ సమీపం లోని చెరువు వద్ద వెంకటేశ్వర్లు ఆత్మహత్య చేసుకోవడం తో ఈ నెల 2న వెల్దండ ఎస్సై కురుమూర్తి సంఘటన స్థలాన్నికి చేరుకొని గుర్తుతెలియని శవంగా భావించి పంచా నామా నిర్వహించిన అనం తరం గుత్తా వెంకటేశ్వ ర్లుగా గుర్తించారు. ఈ క్రమంలో హాజీపూర్ నుంచి పలు ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించి అచ్చంపేట, ఉప్పు నుంతల, వెల్దండ పోలీసులు బృందాలుగా ఏర్పడి పిల్లల కోసం వెతికారు. అల్లారు ముద్దుగా చూసు కోవాల్సిన తన ముగ్గురు పిల్లలను కుటుంబ సమ స్యల కారణంగా గత నెల 3న వారితో దోర్నాల మీదుగా డిండికి బైక్‌పై వచ్చి వర్షిణి(6), శివధర్మ(4) లను అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం సూర్య తండా సమీపం లోని గుంటల ప్రాంతంలో తీసుకెళ్లి పెట్రోల్ పోసి తగులబెట్టాడు. మరో కుమార్తె మోక్షిత(8)ను కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామ శివారులో పెట్రోల్ పోసి హతమర్చాడు.

# మద్యం సేవించి పాఠశాలకు ఉపాధ్యాయుడు!

## సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయుడు మద్యం సేవించి పాఠశాలకు హాజరయ్యాడు. పది మందికి ఆదర్శంగా ఉండాల్సిన ఉపా ధ్యాయుడు తప్పటడుగులు వేయడం తో అధికారులు సస్పెండ్ చేసి చర్యలు తీసుకు న్నారు. ఆసిఫాబాద్ జిల్లా లోని జైనూరు మండల పరిధిలోని సుకుతు పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉంది. ఇదే పాఠ శాలలో జే విలాస్ అనే వ్యక్తి ఉపాధ్యా యుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. గత కొంతకాలంగా ఉపాధ్యాయుడు మద్యం సేవించి పాఠశాలకు హాజరవు తున్నాడు.

5- 9pg 9 Cheli 1.qxd:5- 9pg 9 Cheli 1.qxd 1/1/02 6:10 AM Page 1



# పోషకాల పంటలు పండిస్తూ..



నెలల పిల్లలు రక్తహీనతతోనూ... ఐదేళ్ల చిన్నారుల్లో 40 శాతం మంది తక్కువ బరువుతోనూ బాధపడుతున్నారు. ఇక మహిళలు, గర్భిణుల సంగతైతే చెప్పనక్కర్లేదు. పోషకాహార లోపం, దీర్ఘకాల, వారసత్వ వ్యాధులతో ఎటు చూసినా అనారోగ్య సమస్యలే... ఈ పరిస్థితులను అధిగమించడానికి అక్కడి మహిళలంతా ఏం చేశారంటే... ఒడిశాలోని కొరాపుట్ జిల్లాలో గిరిజన గ్రామాలే ఎక్కువ. అసలే కరువు పీడిత ప్రాంతం... దానికి తోడు అనారోగ్యాలు. అవగాహనా లోపంతో అనారోగ్య సమస్యల్ని శాపాలుగా భావించే వారే ఎక్కువ. ఇలా అగమ్యగోచరంగా ఉన్న వాళ్ల జీవనశైలిలో ఒక నివేదిక పెను మార్పులు తెచ్చింది. 2023లో ఎంఎస్ఎస్ స్వామినాథన్ ఫౌండేషన్... కొరాపుట్లోని కొన్ని గ్రామాల్లో హెల్త్ సర్వే నిర్వహించింది. ఆ సర్వేలో గిరిజనుల్లో సగానికి పైగా అనారోగ్యాలతో బాధపడుతున్నట్లు వెల్లడైంది. దీనికంతటికి కారణం పోషకాహార లోపమని తేలింది. అడవిలో దొరికే ఆకులు, అలమ వారికి ఆహారం మరి. దీనివల్ల తరానికి తరం తుడిచిపెట్టుకుపోయే పరిస్థితి ఉంది. అది మారాలంటే స్థానికుల్లో, సమస్యపై అవగాహన రావాలి. అందుకే మహిళలందరినీ ఓ చోట చేర్చిందా సంస్థ. వారిలో చైతన్యం కలిగిస్తూనే, ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని సేంద్రియ వ్యవసాయం చేయడం ఎలానో నేర్పింది.

**2వేల మంది మహిళలు...** పది మంది మహిళలతో మొదలైంది ఈ ప్రయాణం. వీళ్లంతా గృహిణులే. పెరట్లో, చుట్టు పక్కల, వ్యవసాయ భూముల్లో... ఇలా తమకు వీలైనన్నిచోట్ల పండ్లు, కూరగాయలు, వరి లాంటివి పండించడం మొదలుపెట్టారు. ఎన్జీవోలు, ప్రభుత్వ సంస్థలు ఇచ్చిన శిక్షణను అందించారు. రెండు సెంట్ల భూమైనా, ఎకరాలు సేద్యం చేస్తున్నా... అంతా సేంద్రియ పద్ధతిలోనే పండాలని నిశ్చయించు కున్నారు. అందుకు అను గుణంగా ప్రణాళికలు వేసుకుని...అనతి కాలంలోనే సేద్యాన్ని రూపొందించారు. వారి కృషి, దిగుబడి, సమస్యలను అధిగమించే తీరు చూసిన చుట్టుపక్కల మహిళలు ఒక్కొక్కరుగా పని నేర్చుకోవడం మొదలు పెట్టారు. ఇప్పుడు 2వేల మందికి పైగా సేంద్రియ వ్యవసాయాన్ని మహిళలు చేస్తున్నారు. బెడ్లను ఏర్పాటు చేసుకుని తక్కువ స్థలంలోనే ఇంటికి కావాల్సిన కూరగాయలు పండిస్తున్నారు. దాంతో ఎక్కడ చూసినా న్యూట్రీ గార్డెన్లతో సస్యశ్యామలంగా ఉన్నాయా గ్రామాలు. ఇదంతా అక్కడి మహిళల కృషికి నిదర్శనమే. పోషకాహార లోపాన్ని అధిగమించడానికి ప్రయత్నిం చూనే... అధిక దిగుబడి వచ్చినప్పుడు ఆర్థికం గానూ లబ్ధి పొందుతున్నారు. తరవతి తరాలు కూడా ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలనే ఆలోచనతో.... స్థానిక పాఠశాలల్లోనూ వ్యవసాయ విద్యను పాఠాలుగా నేర్పుతున్నారు.

# విద్యాబోధనలో గురువుల పాత్ర



**సమాజంలో అన్ని రుగ్మతల నుంచి బయటపడేందుకు ఉపాధ్యాయుల బోధనలు ఎంతో కీలకం.తల్లిదండ్రుల తరవాత గురువుల స్థానం ఎంతో కీలకం. అందు వలననే సమాజనిర్మాణంలో వారిదే కీలక పాత్ర.సమాజ నిర్దేశకులు గురువులే. మారుతున్న కాలానుగుణంగా విద్యాబోధనలో మార్పులు రావాలే కానిగురువులపై భావనలో మార్పు రానీయకూడదు.**



విద్యాబుద్దులు నేర్చుకున్న ప్రతి ఒక్కరూ గురువుపై అమితమైన ప్రేమానురాగాలు కలిగి ఉండాలి. సమాజంలో గురువులకున్న గురుతర బాధ్యతలను ఎప్పటికీ విస్మరించకూడదు. ప్రస్తుతము ప్రభుత్వ పాఠశాలలో కూడా మౌలిక వసతులు మెరుగుపడు తున్నాయి, కావున విద్యావిధానంలో కొత్త సాంకేతిక మార్పులు వస్తున్నాయి. వాటికనుగుణంగా విద్యాబోధనలో మార్పు అనివార్యము. విద్యార్థులను తీర్చిదిద్దములో గురువుల పాత్ర కీలకం. మట్టిని విగ్రహంగా మార్చినట్టే పిల్లలకు ఉత్తమ విద్యను అందించి వారిలో ప్రతిభను వెలికి తీయడం, క్రమశిక్షణ గల విద్యాబోధన అందించడం ద్వారా ఉన్నత స్థానానికి చేరుకునేలా తీర్చిదిద్దే బాధ్యత గురువులదే. గురువులు అంకితభావంతో పనిచేయడంతో బాటు చెడ్డపేరు రాకుండా మంచి ప్రవర్తన కలిగివుండాలి. విద్యర్థుల్లో ఇమిడి వుండే ప్రతిభను వెలికి తీసే పనిని తమ ప్రాథమిక బాధ్యతగాగుర్తించి ఉపాధ్యా యులు పని చేయాలి. ఉపాధ్యాయులు దేశభవిష్యత్తుకు మంచి భరోసా కలిగించేవారుగా ఉండాలి. ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖంగా ఉంటుంది. అప్పుడే ప్రతి ఒక్కరూ తమ గురువులను జీవితాంతం గుర్తు పెట్టుకుంటారు. తమ విద్యార్థులనుప్రేమతో, అంకిత భావంతో తీర్చిదిద్దే గురువులను తమ విద్యార్థుల నుంచి మంచిగౌరవం పొందుతారు.విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకుని ఆశయాలను సాధించే దిశగా వారిని తీర్చిదిద్దే అంశంలో గురువులు స్ఫూర్తి దాయకంగా ఉండాలి. వారి పాత్ర కీలకం.

చదువు పై విద్యార్థులకు శ్రద్ధ, ఆసక్తి పెంపొందించడం గురువుల విధి, తమ ప్రవర్తన, నడవడిక, బోధన ద్వారా గురువులు తమ విద్యార్థుల భవిష్యత్తుకు రూపకర్తలుగా పనిచేయాలి. ప్రతి విద్యార్థి విభిన్న సామర్థ్యాలు, ప్రతిభ, మనస్తత్వం, సామాజిక నేపథ్యం కలిగి ఉంటారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి గురువుల పాత్ర కీలకం. జ్ఞానం ఆధారంగా న్యాయమైన సమాజాన్ని నిర్మించడంలో సహాయపడే విద్యను విద్యార్థులకు గురువులు అందించాలి. విద్యార్థులు రాజ్యాంగ విలువల పట్ల నిబద్ధతను పెంపొందించుకునే విధంగా గురువులు విలువలతో కూడిన పాఠాలు బోధించాలి. దేశాభివృద్ధిలో గురువుల పాత్రచాలా కీలకంగా ఉంటుంది. మన కొత్త తరం ఆలోచనలు రూపు దాల్చే అంశంలో ఉపాధ్యాలు పాత్ర కీలకం. భారతదేశ భవిష్యత్తును రూపొందించ డానికి అవిశ్రాంతిగా కృషి చేస్తున్నారు గురువులు లేదా ఉపాధ్యాయులు. ఆదర్శవంతంగా, ఉపాధ్యాయు లందరూ తమ తరగతి గది వాతావరణం విద్యార్థులందరినీ ప్రేరేపించే ప్రదేశంగా వుండాలని కోరుకుంటారు. అలా చేయడం ద్వారా విద్యార్థులు చెప్పే పాఠాలయందు నిమగ్నమై వుంటారు. ఏ సమాజానికైనా అవసరమైనవి సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, వైజ్ఞానిక, మానసీయ విలువలు.ఇవే ఆ సమాజ స్థితిని, నాగరిక స్థితిని , నాగరిక స్థాయిని అంచనా వేసే సాధనాలుగా నిలుస్తాయి. అంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ విలువలు సాధనాలుగా పెంపొందించేది విద్యారంగమే. విద్యారంగానికి కీలకమైన, మూలస్తంభాలు ఉపాధ్యాయులే. వారివలననే పైన చెప్పినవన్నీ సాధ్యమవుతాయి.మారిన సామాజిక విలువలు. విలువలతో కూడిన విద్య, సమాజాభివృద్ధికి బాటలు వేస్తుంది. మానవత్వానికి, ప్రకృతికి అర్థం చెప్పే ఆ జీవన ప్రక్రియ విద్య.ప్రాచీనభారత విద్యావ్యవస్థ వ్యక్తిత్వ నిర్మాణం, విలువలుల, నైతిక, నిస్వార్థ జీవన విదానాలను నేర్పింది. సామాజిక అభివృద్ధికి దోహదపడింది. ఈ ప్రక్రియలో గురువులదే ప్రత్యేక స్థానం. ఉత్తమ ఫలితాల కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు సమాజాలసుందర అనుసంధానం జరగాలి.



విద్యార్థులతో సాంగత్యం, జీవితాల పరిశీలన, మానవ విలువలపై చర్చ, సామాజికసమకాలీన అంశాలపై స్పందన, తాత్విక ఆలోచనల పరంపర ఇవి ఉపాధ్యాయుడికి అవసరం. భోదించే వాడు ఉపాధ్యా యుడు. స్వీకరించే వాడు విద్యార్థి. స్వీకరించాలంటే బోధించ డానికి గురువు దగ్గర ఏదో ఉండాలి. అనుభవాలు, పరిశీలనలు, విజ్ఞానం ఏదైనా కావచ్చు. అందుకే గురువులు సమా జానికి ఆదర్శంగా ఉండాలని కోరుకుంటారు. ఆ రకంగానైనా సమాజం ఉపాధ్యాయుడిని గౌరవించి నట్టే. విద్యాలక్ష్యాల సాధనలో బాధ్యతతో పురోగమ సమాజానికై ఆరాటపడే నిత్య అన్వేషి, క్రమశిక్షణ గల సైనికుడే నేటి సమాజంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాణించ గలడని చెప్పక తప్పదు.

- ఎ.ఎస్.ఎస్

# మూడ్ లేదా.. మార్కెట్‌కి వెళ్లండి..



**మానసిక స్థితి సరిగా లేనప్పుడు... ఉన్న చోటు మారితే పరిష్కారం దొరకుతుందని, మనసుకు సాంత్వన కలుగుతుందని మానసిక నిపుణుల సలహా. కానీ అందరికీ అలా వెళ్లే వీలుంటుందా?**

అందులోనూ ఇంత బయట పనులుచేసే అమ్మాయిలకీ మహిళలకీ అస్సలే ఉండదు. . అలాంటప్పుడు... ఒక సంచి తీసుకుని... కూరగాయల మార్కెట్‌కి వెళ్లండి. చిన్నచిన్న సంతోషాల్ని వెతుకుతూ... రూపాయి, రూపాయిని లెక్కించుకుంటూ నిర్మలంగా ఉంటే కష్టజీవులు అక్కడ ఉంటారు. తరతమ భేదం లేకుండా చక్కటి నవ్వుతో పలకరిస్తారు. ఒడిలో చిన్న పిల్లలతో ఎండనకా, వాననకా వాళ్లు పడే శ్రమ చూస్తే... మనదీ ఓ కష్టమేనా అనిపిస్తుంది. ఆశావాదానికీ రేపటి జీవితం బాగుండాలంటే తాపత్రాయానికీ చిరునామా వాళ్లు. వేలు సంపాదిస్తున్నా మనకు లేని ప్రశాంతత... వాళ్లలో కనిపిస్తుంది. ఉన్న, వచ్చినదాంట్లో సర్దుకోవడమెలాగో ఒక్కసారి వాళ్లతో మాట్లాడితే అర్థమవుతుంది. పైగా బేరసారాలు చేస్తూ ఒక్కొక్క వస్తువు కొంటుంటే... ఎంత ఆత్మసంతృప్తి. డిజిటల్ డెలివరీలు

పనికొస్తాయా దానిముందు. అందుకే మనసు బాగో కుంటే.. ఒక్కసారి మార్కెట కి వెళ్లి రండి!

# కురులకు బిర్యానీ ఆకు



ఎసెన్షియల్ ఆయిల్ హెయిర్ ఫాలికల్స్ మీద ప్రభావం చూసి, కురులు వేగంగా పెరిగేలా చేస్తాయి. వర్షంలో తడిచాక జుట్టు గడ్డిలా తయారవుతుంది. షాంపూల్లోని రసాయ నాలు,కాలుష్యం, హెయిర్ స్టైలింగ్ ఉత్పత్తులూ ఇందుకు కొంత కారణమే. ఈ సమస్యకీ బిర్యానీ ఆకు మంచి మందు.

పావు కప్పు కొబ్బరినూనెలో రెండు బిర్యానీ ఆకులు వేసి వేడి చేయండి. తరవాత దించి, గోరువెచ్చగా అయ్యాక తలంతా పట్టించి, మృదువుగా మర్దన చేయాలి. ఓ గంటయ్యాక తలస్నానం చేస్తే సరి. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు మాడుమీద నూనెలు అతిగా విడుదలవ్వకుండా చేస్తాయి. యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రును దరిచేరనీయవు. దురద, యాక్నేలను తగ్గించడంతోపాటు వాటి కారణంగా వచ్చే దుర్వాసనకీ చెక్ పెడతాయి. అంతేకాదు బిర్యానీ ఆకులోని విటమిన్లు,

# పిల్లలు అలర్జీలకు దూరంగా..

**వర్షా కాలంలో జ్వరాలతోపాటు పిల్లలకు అలర్జీల ప్రమాదం పొంచి ఉంటుంది. వాతావరణ, పరిసరాల ప్రభావం తోపాటు ఆహారం కూడా కొన్నిసార్లు అలర్జీకి దారి తీస్తుంది. దీన్ని నిరోధించ లంటే జాగ్రత్తలేంటో తెలుసుకుందాం..**

సురక్షితమైన ఆహారానికే పెద్దపీట వేయాలి. ముందుగా పిల్లలకు అలర్జీ ఏ ఆహారం తీసుకుంటున్నప్పుడు వస్తుందో గుర్తించాలి. సాధారణంగా గుడ్లు, గింజలు, పాల ఉత్పత్తులు, గోధుమలు, సోయా వంటివి అలర్జీలకు దారి తీస్తాయి. పండ్లు, కూర గాయలు, బియ్యం వంటివాటివల్ల ప్రమాదం తక్కువ ఉంటుంది. అలాగే ప్యాక్ ఫుడ్స్ కొనేటప్పుడు వాటి లేబుల్స్‌ను క్షుణ్ణంగా చూసి అలర్జీకార కాల్లేని, గడుపు తేదీ దాటని వాటిని పరిశీలిచుకుని మరీ



ఎంచుకోవాలి. తాజాగా అప్పటికప్పుడు వండిన ఆహారాన్ని అందిం చాలి. ఇంట్లో తయారుచేసే కూరగాయల సూప్స్, బాగా ఉడికించిన కూరలతో భోజనం ఏర్పాటు చేయాలి. తాజా పండ్ల సలాడ్ ఇవ్వడం మంచిది.

**ప్రత్యామ్నాయాలు..** పాలవల్ల అలర్జీ సోకుతుందని గుర్తిస్తే వాటికి ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న బాదం, ఓట్ మిల్క్‌కని అందించాలి. గుడ్డుకు బదులుగా చియా గింజలు ఇవ్వొచ్చు. పిల్లలకు కావాల్సి ప్రొటీన్లు అందుతాయి. అలాగే బీన్స్, చిక్కుళ్లు వంటివన్నీ చేర్చి విటమిన్లు, ఖనిజలవణాలన్నీ కలిసేలా సమతుల ఆహారాన్నివ్వాలి. భోజనానికి సమయపాలన పాటించడం, ఆహారపు విలువలపై అవగాహన కలిగించడం మంచిది. అలాగేన నిల్వ ఉంచిన ఆహారానికి దూరంగా ఉంచడం శ్రేయస్కరం.

# మంత్రం.. యంత్రం.. తంత్రం !

**మంత్రం దేవతా శబ్దరూపం.** దైవానుగ్రహం పొందటానికీ, ఆధ్యాత్మిక ఉన్నతికీ మంత్రాలను జరిపించటం వేదకాలం నుంచి వస్తున్న సంప్రదాయం. మంత్రాల్లో కొన్నిఉపకారం చేసేందుకు ఉద్దేశించినవి. కొన్ని విధ్వంససాధనాలుగా, ఆయుధాలుగా ఉపయోగపడేవి. అక్షరాల సంఖ్యను బట్టి మంత్రాలకు పేర్లున్నాయి. 6 అక్షరాలంటే బాల, 12 వర్ణాలుంటే కౌమారి, 15 అక్షరాల మంత్రాన్ని యౌవని, 24 అక్షరాలుంటే వృద్ధ అంటారు. అక్షరాల పరిమితి లేకుంటే అది మాలామంత్రం. మంత్రానికి రేఖారూపామైన చిహ్నం యంత్రం. ఇది దేవతను ఆవహించి ఆరాధించే కేంద్రం, ఆలంబన, బీజాక్షరాలతో కూడిన చక్రం. సరళరేఖలు, త్రిభుజాలు, బహు భుజాలు, వృత్తాలు, కోణాలతో రూపొందిన యంత్రంలో ఆయా దేవతాశక్తుల బీజాక్షరాలుంటాయి. ఇవి రాగిరేకులపై లిఖించి ఉంటాయి. ఆలయాల్లో విగ్రహాన్ని ప్రతిష్ఠించేటప్పుడు పీఠం దిగువన విధిగా యంత్రం ఉంటుంది. అందులో ఆ దేవతకు సంబంధించిన బీజాక్షరాలుంటాయి. మంత్ర, యంత్ర రెండింటి శక్తి కలిగింది విగ్రహం. ఇక ఆరాధన, ఉపాసనా ప్రక్రరియ, విశేషాలను తెలియజేసేది తంత్రం. అంటే మంత్ర, యంత్ర ఉపాసనా జ్ఞానమే తంత్రం. ఒక్కమాటలో చెప్పాలంటే దేవతలూ, ప్రకృతి శక్తులను వశం చేసుకోవడానికి ఉద్దేశించిన మంత్రాలు, చక్రాలు తదితర అంశాల వివరణే తంత్రం. ఇవన్నీ శాస్త్రీయ నిరూపణలతో కూడిన పదాలు. మన మహర్షులు సాధనతో వీటిని ఆవిష్కరించారు.



ఆధ్యాత్మికం

# మొక్కలకు సేంద్రియ ఎరువులు !



**కంపోస్ట్...** వంటింటి వ్యర్థాలతోనే కంపోస్ట్ తయారు చేసుకోవచ్చు. ఓ డబ్బా తీసుకుని మొదట పొరగా కార్బన్ కోసం బ్రౌన్ వేస్ట్... అంటే ఎండిన ఆకులూ కొమ్మలు, బ్రౌన్‌పేపర్ స్థాపన వేయాలి. తర్వాత లేయర్లో నైట్రోజన్ని విడుదల చేసే కూరగాయలు పండ్ల తొక్కలు, కాఫీ పొడి వంటివాటిని పేర్చాలి. చివరగా కాసిని నీళ్లు చల్లి మూత పెట్టేయాలి. దీన్ని రోజుకొకసారి తెరిచి కర్రతో తిప్పుతూ ఉంటే... 23నెలలకు కంపోస్ట్ సిద్ధమవుతుంది. ఇది మొక్కకు అవసరమైన పోషకాల్ని నెమ్మదిగా విడుదల చేస్తూ మట్టిని సారవంతంగా మారుస్తుంది.

**వ్యర్థాలతో...** ఆవుపేడ, కోళ్ల వ్యర్థాలు మొక్కల మొక్కలకు అందిస్తే... నేలను సారవంతం చేయడంతోపాటు మట్టిలో తేమను నిలుపుతాయి. ముఖ్యంగా వాటి ఎదుగుదలకు కీలకమైన నైట్రోజన్, పొటాషియం వంటి వాటికి తగినంతగా లభిస్తాయి. అయితే, అలాగని అతిగా వాడితే ఆకులు మాడి పోయినట్లు అవుతాయి. దాన్ని గమనించుకుని నెలరోజులకు ఒకసారి అందిస్తే చాలు. చేప పొట్టు ఎనుల్షన్... ఫిష్ మీల్ లేదా ఎమల్షన్ రెండు చేప పరిశ్రమలోని ఉప ఉత్పత్తులే. వీటిలో ఫిషిమీల్ సాధారణంగా పౌడర్ లేదా గ్రాన్యూల్స్ రూపంలో ఉంటుంది. దీన్ని మట్టిలో కలుపుతారు. ఫిష్ ఎమల్షన్ అనేది నీటిలో కరిగించిన ద్రవం... దీన్ని నీటిలో కలిపి పిచికారీ చేస్తారు. ఈ రెండు ఉత్పత్తుల్లోనూ నైట్రోజన్, పొటాషియం, భాస్వరం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎదుగుదలలో కీలకంగా పనిచేస్తాయి. చీడపీడలనూ ఎదుర్కొంటాయి.



**సోయాబీన్ మీల్...** సోయా ఉప ఉత్పత్తుల నుంచి ఇది తయారవుతుంది. స్లో రిలీజింగ్ ఫెర్టిలైజర్ కావడంతో భూమిలోకి పోషకాలు నెమ్మదిగా విడుదలవుతాయి. మొక్కలు ఆరోగ్యంగా ఎదుగుతాయి.

**బోన్ మీల్..** ఎండబెట్టి, పొడిచేసిన ఎముకలతో తయారుచేసిన ఈ మీల్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన వేర్ల పెరుగుదలకు అవసరమైన పోషకం దీన్ని దుంపలు, వేరు కూరగాయాల్ని నాటడానికి ఎక్కువగా వాడతారు. పోషకాల లోపంతో బాదపడే మొక్కలకూ ఎరువుగా వినియోగిస్తారు. వీటితో పాటు కూరగాయలను ఉడకబెట్టిన నీరు, కోడిగుడ్డు పెంకులు, బియ్యం కడిగిన నీళ్లు, టీ కాఫీపొడులు, అరటి పండు తొక్కలు, పుల్లటి మజ్జిగ-బెల్లం మిశ్రమం వంటివన్నీ ఎరువులుగా వేయొచ్చు.

# తెలుసుకుందాం..

అమెరికాకు చెందిన ఓ మహిళ (పేషెంట్ ఎస్.ఎమ్)కు భయం అంటే తెలియదట. ఆమెలో భయానికి కారణమయ్యే మెదడు భాగం దెబ్బతినటం వల్లే ఈ పరిస్థితి. అంతేకాదు, ఇతరుల్లోని భయాన్నీ తను గుర్తించలేదట. అయితే, మిగతా భావోద్వేగాలు, జ్ఞాపకశక్తి, తెలివితేటలు మాత్రం ఎప్పటిలానే ఉండేవి.

# చకచకా చేసేయొచ్చు !

**బరువు తగ్గడానికో.. మధు మేహంవల్లో లేదా** ఇతర కారణాల మూలంగానో చపాతీలు తినేవాళ్లు ఎందరో ఉంటారు. ఇవి తినడానికి ఎంతో రుచిగా ఉంటాయి.కానీ పిండి కలపాలంటేనేకాస్త విస్తుగ్గా ఉంటుంది. ఆ పనిని సులువు చేసేందుకు వచ్చిందే సిలికాన్ నీడింగ్ అండ్ రోలింగ్ మ్యాట్ గిన్నెలో పిండి కలుపుతుంటే రొట్టెల పీట మీద చపాతీ చేస్తున్నప్పుడూ చేతులతోపాటు, పీటకూ పిండి అతుక్కుపోతుంటుంది. కానీ ఈ సిలికాన్ మ్యాట్ మీ దగ్గర ఉంటే ఇక అలాంటి సమస్యే ఉండదు. పిండి కలపడం,



రొట్టె చేయడం కూడా చకచకా అయి పోతాయి. చాలా సౌలభ్యంగా ఉండే ఈ మ్యాట్ నచ్చితే మీరూ ఒకటి కొనుక్కోండి. పైగా దీన్ని శుభ్రం చేయడం కూడా చాలా తేలిక.



3.9-TERA PAGE 8.qxd:3.9-TERA PAGE 8.qxd 1/1/02 6:07 AM Page 1



# 'కొత్తలోక 'ను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు



నస్లెన్ కె. గఫూర్ ప్రధాన పాత్రలు పోషించారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ, 'కొత్త లోక 1: చంద్ర' పేరుతో విడుదల చేశారు. భారతదేశపు మొట్టమొదటి మహిళా సూపర్ హీరో చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొత్త లోక 1: చంద్ర'.. కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటోంది. భారీ వసూళ్ళను రాబడుతూ మలయాళ సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. మొదటి వారంలోనే రూ.100 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి సంచలన విజయం దిశగాదూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో చిత్ర విజయోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులునాగ్ అశ్విన్, వెంకీ అట్లూరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రముఖ కథానాయకుడు, చిత్ర నిర్మాత దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ,కొత్త లోక కోసం ఇంత మంచి టీంతో పనిచేయడం సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరూ సినిమా కోసం మనసుపెట్టి పనిచేశారు. ఉత్తమ నటీనటులు, ఉత్తమ సాంకేతిక నిపుణుల మద్దతుతోనే ఇంతగొప్ప సినిమా చేయగలిగాము. అందరూ తమ డ్రీమ్ లా ఈ సినిమా కోసం పని చేశారు. కొత్త లోక సినిమాని ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. నన్ను ఎలాగైతే మీ వాడిగా భావించారో, అలాగే కొత్త లోకను కూడా మీ సినిమాగా భావించి ఆదరిస్తున్నందుకు ధన్యవాదాలుఅన్నారు.ప్రముఖ దర్శకుడు నాగ్‌అశ్విన్ మాట్లాడుతూ.. ఇలాంటి మంచి చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. తెలుగు ప్రేక్షకులు మరింతగా ఆదరిస్తారని నమ్ముతున్నానునని అన్నారు. ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ... ఈ సినిమాని నమ్మి నిర్మాతగా ధైర్యం చేసిన దుల్కర్ సల్మాన్‌ని ముందుగాఅభినందించాలి. అలాగే సినిమాటోగ్రాఫర్ నిమిష్ రవి, ఆర్ట్ డైరెక్టర్ బంగ్లాన్ లను ప్రత్యేకంగా అభినందించాలి. సినిమాలో ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారు. కళ్యాణి ప్రియదర్శన్ గొప్పగా నటించింది. ఈ సినిమా ఇంత గొప్పగా మలిచిన దర్శకుడు డొమినిక్ అరుణ్ ప్రతి ప్రశంసకు అర్హుడు. నాగవంశీ ఈ సినిమాతో విజయం సాధించడం ఆనందంగా ఉంది. అన్నారు.నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. ఈ సినిమా టీజర్ చూసి తెలుగులో నేనే విడుదల చేయాలి అనుకున్నాను.చిత్ర కథానాయిక కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ,నాకు ప్రేమ చూపించిన మొదటి ప్రేక్షకులు తెలుగువారే. అది నేను ఎప్పటికీ మరచిపోను. . కొత్తలోక సినిమాని తెలుగు సినిమాలా భావించి ఆదరిస్తున్నారు. ప్రముఖ యాంకర్ సుమ వ్యాఖ్యాతగా వైభవంగా జరిగిన ఈ వేడుకలో నటులు అరుణ్‌కురియన్, చందు, ఛాయాగ్రాహకుడు నిమిష్ రవి, కళా దర్శకుడు బంగ్లాన్, రచయిత్రి శాంతి, గీత రచయిత రాంబాబు పాల్గొని'కొత్త లోక 1: చంద్ర' చిత్ర విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సినిమాకి బ్రహ్మరథం పడుతున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రముఖ కథానాయకుడు దుల్కర్ సల్మాన్ కి చెందిన వేఫేరర్ ఫిలిమ్స్ నిర్మాణ సంస్థ నిర్మించిన మలయాళ చిత్రం 'కొత్త లోక 1: చంద్ర'. డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్,

## విడుదలకు ముందే రికార్డుల వేట



ఇంకా ట్రైలర్ కూడా విడుదల కాకముందే, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నూతన చిత్రం 'ఓజీ'ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్దసంచలనాలు సృష్టిస్తూ, తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ప్రీమియర్ ప్రీసేల్స్‌లో 1 మిలియన్ డాలర్లను రాబట్టి, ఈ సంచలనాత్మక ఘనతను అత్యంత వేగంగా సాధించిన చిత్రంగా నిలిచింది పవన్ కళ్యాణ్ స్టార్ డమ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. తన అసాధారణ క్రేజ్ తో ఎన్నో రికార్డులను ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు 'ఓజీ'తుఫానుతో మరోసారి బాక్సాఫీస్ లెక్కలు సరి చేస్తున్నారు. అభిమానులతో పాటు, ట్రేడ్ వర్గాలు సైతం పవన్ కళ్యాణ్ సృష్టిస్తున్న సరికొత్త రికార్డుల పట్ల ఆసక్తిగా ఉన్నారు. ఓజాస్ గంభీర అనే శక్తివంతమైన పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు మూడు వారాల ముందే.. ఓజీగా ఆయన బాక్సాఫీస్‌ను శాసిస్తున్నారు. ఆకలితో ఉన్న చిరుతపులిలా, పవన్ కళ్యాణ్ ఒకదాని తర్వాత ఒకటి అన్నట్టుగా రికార్డులను వేటాడుతున్నారు. ఓజీ చిత్రం నుండి ఇప్పటిదాకా విడుదలైన ప్రతి పోస్టర్, ప్రతి గ్లింప్స్ సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించాయి. ఖఓజీఖపై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు. 'ఓజీ'వసూళ్ల పరంగా బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించి, మైలురాయి చిత్రంగా నిలుస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. పవన్ కళ్యాణ్ గంభీరంగా గర్జించనున్న 'ఓజీ'చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ వంటి అద్భుతమైన తారాగణం ఉన్నారు. దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా రూపొందిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. .ప్రపంచవ్యాప్తంగా




## 'ఆల్క' రూపంలో సరికొత్త థ్రిల్లర్ డ్రామా

అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న "ఆల్కహాల్" చిత్ర టీజర్ విడుదలైంది. ఈ సినిమా ప్రేక్షకులను కట్టిపడేసే, ఒక గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. "ఆల్కహాల్" చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీజర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు , తాగిన తరువాత అతని ప్రవర్తన, దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీజర్ సూచిస్తుంది.హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటుడిగా పేరుగాంచిన అల్లరి నరేష్,"ఆల్కహాల్" రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఇందులో ఆయన సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నట్లు కనిపిస్తోంది. ఇది ప్రేక్షకులలో ఉత్సుకతను పెంచుతుంది. సుహాస్ నటించిన ఫ్యామిలీ డ్రామా తో విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన, ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. "ఆల్కహాల్" టీజర్ లో సాంకేతిక నిపుణుల ప్రతిభ అడుగడుగునా కనిపించింది. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఛాయాగ్రాహకుడిగా జిజు సన్నీ, ఎడిటర్‌గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు.. అల్లరి నరేష్, సత్య కలయికలో పండే వినూత్న హాస్యం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వీరి కలయిక, ఈ మిస్టరీ మరియు థ్రిల్లింగ్ డ్రామాకు వినోద పొరలను జోడిస్తుంది. ఈ చిత్రం జనవరి 1, 2026న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.



## 'మటన్‌సూప్' సాంగ్ విడుదల



డిఫరెంట్ కథ, కథనాలతో రామకృష్ణ వట్టికూటి సమర్పణలో అలుక్కా స్టూడియోస్, శ్రీ వారాహి ఆర్ట్స్, భవిష్య విహార్ చిత్రాలు (బివిసి) బ్యానర్లపై రమణ్, వర్షా విశ్వనాథ్ హీరో హీరోయిన్లుగా రామచంద్ర వట్టికూటి తెరకెక్కించిన చిత్రం 'మటన్ సూప్'. విట్‌నెస్ ది రియల్ క్రైమ్ ట్యాగ్ లైన్. మల్లిఖార్జున ఎలికా (గోపాల్), రామకృష్ణ సనపల, అరుణ్ చంద్ర వట్టికూటి నిర్మాతలు గా రానున్న ఈ నూతన చిత్రానికి సంబంధిం చిన టైటిల్ పోస్టర్, మోషన్ పోస్టర్, పాటలు ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.రీసెంట్‌గా తనికెళ్ల భరణి రిలీజ్ చేసిన 'హర హర శంకరా 'అనే పాట కూడా మంచి ప్రశంసల్ని దక్కించి, మంచి వ్యూస్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలోతాజాగా ప్రముఖ నటుడు మురళీ మోహన్ ' కల్లు కొట్టు కాడ 'అంటూ సాగే మరో మంచి మాస్ ఎనర్జిటిక్ నంబర్‌ను రిలీజ్ చేశారు. ఈ ప్రత్యేక గీతాన్ని సూరన్న రచించారు. సూరన్న, రేలారే రేలా గోపాల్, సుజాత వాసు కలిసి ఆలపించిన ఈ పాటకు వెంకీ వీణ అందించిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది. ఇక లిరికల్ వీడియోని చూస్తుంటే సత్య మాస్టర్ కొరియోగ్రఫీ మరో స్పెషల్ అట్రాక్షన్ కానున్నట్టుగా కనిపిస్తోంది.సాంగ్ రిలీజ్ చేసిన అనంతరం మురళీ మోహన్ మాట్లాడుతూ,మటన్ సూప్‌టైటిల్ చాలా బాగుంది.యంగ్ టీం చేసిన ఈ ప్రయత్నానికి పెద్ద సక్సెస్ దక్కాలి. సాంగ్ చాలా బాగుంది. అల వైకుంఠపురములో సూరన్న మంచి పాటను పాడారు. జాన పద గీతాలు ప్రస్తుతం ఎక్కువ సక్సెస్ అవుతున్నాయి.'మటన్ సూప్' పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.చిత్ర దర్శకుడు రామచంద్ర వట్టికూటి మాట్లాడుత., 'కల్లు కొట్టు కాడ' పాటను రిలీజ్ చేసిన మురళీ మోహన్‌కి థాంక్స్ ఈ పాట ఎస్ఆర్‌కే గారి వల్లే పుట్టింది. గోపాల్ లేకపోతే ఈ ప్రాజెక్ట్ ఉండేది కాదు. మా అన్న ,రామకృష్ణ నాకు ఈ ప్రయాణంలో అండగా నిలిచారు. మా హీరో రమణ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. మా సినిమాను పర్వతనేని రాంబాబు నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లారు. త్వరలోనే ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నామని అన్నారు.నిర్మాత మల్లిఖార్జున ఎలికా (గోపాల్) మాట్లాడుతూ.నాలాంటి చిన్న వాళ్లను ఆశీర్వదించేందుకు వచ్చిన మురళీ మోహన్‌కి థాంక్స్.కల్లు కొట్టు కాడసాంగ్ చాలా బాగా వచ్చింది. వెంకీ వీణ మంచి బాణీని ఇచ్చారు. ఈ పాట వినగానే గ్రాండ్‌గా తీయాలని ఫిక్స్ అయ్యాం. త్వరలోనే మా 'మటన్ సూప్' చిత్రం ఆడియెన్స్ ముందుకు రాబోతోంది అని అన్నారు.నిర్మాత రామకృష్ణ సనపల మాట్లాడుతూ.,'మటన్ సూప్' చిత్రంలో 'కల్లు కొట్టు కాడ' అంటూ సాగే రెండో పాటను రిలీజ్ చేసిన మురళీ మోహన్‌కి థాంక్స్. ఇలాంటి పెద్దల సహకారం వల్లే మా లాంటి చిన్న నిర్మాతలు, మాలాంటి వాళ్ల తీసే చిన్న చిత్రాలు నిలబడుతున్నాయి. త్వరలోనే మా సినిమాను ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నామని అన్నారు.హీరో రమణ్ మాట్లాడుతూ..'మటన్ సూప్'సినిమాలోని మాస్ సాంగ్‌ను రిలీజ్ చేసిన మురళీ మోహన్‌కి ధన్యవాదాలు. ఈ విషయంలో సహకరించిన ప్రభుకి, పర్వతనేని రాంబాబుకి థాంక్స్. రామచంద్రఈ చిత్రాన్ని బాగా తీశారు. ఈ మూవీ పెద్ద సక్సెస్ అవుతుందని నమ్మకంగా ఉన్నామని అన్నారు.నటుడు గోవింద్ శ్రీనివాస్ మాట్లాడుతూ,ఈ చిత్రంలోని'కల్లు కొట్టు కాడ' పాటను రిలీజ్ చేసిన మురళీ మోహన్‌కి ధన్యవాదాలు. ఈ చిత్రంలో రామచంద్ర నాకు మంచి పాత్రను ఇచ్చారు. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ మూవీని త్వరలోనే ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నామని అన్నారు.

## సీజన్ 4లో సందడి చేసిన జెనీలియా



సెఆహా ఓటీటీ "తెలుగు ఇండియన్ ఐడల్ తెలుగులో అతి పెద్ద సింగింగ్ షో ఆహా ఓటీటీ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 సక్సెస్ ఫుల్‌గా ప్రేక్షకుల్ని అలరిస్తోంది. ఈ సీజన్4 ఎపిసోడ్ లో తాజాగా హాసినీగా తెలుగు ఆడియెన్స్ కు గుర్తుండిపోయిన హీరోయిన్ జెనీలియా అతిథిగా పాల్గొన్నారు. జెనీలియా అతిథిగా సందడి చేయడం తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4కు ఒక హైలైట్ గా నిలుస్తోంది.ఈ సంగీత కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు తమన్, గాయకులు కార్తీక్ మరియు గీతా మాధురి జడ్జెస్ గా అలాగే శ్రీరామచంద్ర హోస్ట్ గా, సమీరా భరద్వాజ్ కో హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు. ప్రతి శుక్రవారం, శనివారం సాయంత్రం 7 గంటలకు ఆహా ఓటీటీలో తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4ప్రసారమవుతోంది. ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ప్రతిభ ప్రోత్సహించేందుకు ఈ తరహా రియాలటీ షోలను ఆహా అందించడంపై సర్వత్రా ప్రశంసలు వస్తున్నాయి .

## క్రేజీ యాక్షన్ ఎంటర్ టైనర్

శివకార్తికేయన్ హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ మదరాసి. ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక వెంచర్ ఇప్పటికే టీజర్, ట్రైలర్, రెండు చార్ట్‌బస్టర్ సింగిల్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం సెప్టెంబర్ 5న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో శివకార్తికేయన్ సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

ఫస్ట్ టైం ఎ.ఆర్. మురుగదాస్ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?

మెగాస్టార్ చిరంజీవి, సూపర్‌స్టార్ మహేష్‌బాబు లాంటి పెద్ద స్టార్స్ ని డైరెక్ట్ చేసిన డైరెక్టర్ మురుగదాస్. చాలా కూల్ గా ఉంటారు. చాలా క్లారిటీ ఉంటుంది. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమా షూటింగ్ అంతా చాలా పాజిటివ్ ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. ఆయనతో కలిసి వర్క్ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. సాలిడ్ ఫిల్మ్ ఇచ్చారు.

ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ పాత్ర ఎలా వుంటుంది?

ఈ సినిమాలో లవ్, యాక్షన్ రెండు పిల్లర్స్. అందులో లవ్ పోర్షన్ అద్భుతంగా రావడానికి కారణం రుక్మిణి. ఈ సినిమాలో తన పాత్ర చాలా కీలకం. కథకి ఎమోషన్ యాడ్ చేసే రోల్ అది. తన పెర్ఫార్మెన్స్ సినిమాకి బిగ్ ఎసెట్.

మదరాసి సినిమా ఎలా ఉండబోతోంది?

మదరాసి కథ చాలా కొత్తగా వుంటుంది. హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ ఉన్నాయి. ఎమోషన్, యాక్షన్, కాన్వాస్ పరంగా బిగ్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది.ఈ సినిమాలో యాక్షన్ బ్లాక్స్ ఆడియన్స్ ని మెస్మరైజ్ చేస్తాయి. యాక్షన్‌లో మ్యాడ్ నెస్ వుంటుంది. అది ఆడియన్స్ కి చాలా డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది.బిగ్ స్క్రీన్ పై సినిమా సెలబ్రేట్ చేసుకునేలా వుంటుంది .



## అన్నిఏజ్ గ్రూప్‌ల వారిని అలరిస్తుంది

"లిటిల్ హార్ట్స్" హిలేరియస్ రోమ్ కామ్ మూవీ, అన్ని ఏజ్ గ్రూప్ ఆడియెన్స్‌ను ఎంటర్ టైన్ చేస్తుంది హీరో మౌళి తనుజ్ "90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్' ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా ఈ నెల 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు హీరో మౌళి తనుజ్.నేను రైటర్, డైరెక్టర్ అవుదామనే ఇండస్ట్రీకి వచ్చాను. ఇండస్ట్రీకి వచ్చాక నటుడిగా అవకాశం వచ్చింది. అలా "90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్"తో మీ అందరిలో గుర్తింపు తెచ్చుకున్నా. "లిటిల్ హార్ట్స్" కథ విన్నప్పుడే ఇది థియేట్రికల్‌గా బాగుంటుందనినిర్ణయించుకున్నాం. ఈటీవీ విన్ వాళ్లు కూడా మా నిర్ణయాన్ని సపోర్ట్ చేశారు. ఇప్పుడు మా ప్రయత్నమంతా థియేటర్స్ కు ప్రేక్షకుల్ని రప్పించాలి. మా ప్రమోషనల్ కంటెంట్ తో "లిటిల్ హార్ట్స్" బాగుంటుందనే అభిప్రాయం ప్రేక్షకుల్లో కలిగింది. ఈ బ్యాచ్ మనల్ని థియేటర్స్‌లో నవ్విస్తారు అనే నమ్మకం ప్రేక్షకుల్లో కలుగుతోంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం ప్రమోషనల్ యాక్టివిటీస్ కోసం స్క్రిప్ట్ సైడ్ నేనే వర్క్‌చేశా. కొత్తగా ఉండేలా ప్లాన్‌చేశా. "లిటిల్ హార్ట్స్" లో అలాంటి కంటెంట్ ఉంది.వీలైనన్ని మంచి చిత్రాల్లో నటించాలని ఉంది. ఇప్పుడు నటుడిగా అవకాశాలు వస్తున్నాయి కాబట్టి నటిస్తుంటా. మా కుటుంబంలో ఎవరికీ సినిమా ఇండస్ట్రీతో పరిచయాలు లేవు. నేను కూడా ఇక్కడ స్థిరపడగలనని మా ఫ్యామిలీ వారికి నమ్మకం లేకుండేది. "లిటిల్ హార్ట్స్" సినిమా స్క్రిప్ట్ వరకు నా ఇన్వాల్వ్ మెంట్ లేదు. "లిటిల్ హార్ట్స్" సినిమాను మా పేరెంట్స్ ఇంకా చూడలేదు. రేపు చూపిస్తాను."లిటిల్ హార్ట్స్" చాలా ఎంటర్ టైనింగ్ గా ఉంటుంది. అన్ని క్యారెక్టర్స్ మీకు బాగా కనెక్ట్ అవుతాయి. రోమ్ కామ్ మూవీస్ లో చివరలో ఒక మంచి అనుభూతి కలగాలి. అలా ప్రేక్షకులు ఫీల్ అయితే సినిమా వారి మనసుకు హత్తుకున్నట్లు."లిటిల్ హార్ట్స్" చూశాక ప్రేక్షకులు మంచి సినిమా చూశామనే అనుభూతికి లోనవుతారు "లిటిల్ హార్ట్స్" ప్రమోషన్స్ లో మేము జెన్యూన్‌గా మాట్లాడుతున్నాం. ప్రేక్షకులకు కనెక్ట్ అవుతున్నాం. ఇలాంటి సినిమాను థియేటర్స్ లో చూస్తేనే కామెడీ ఫీల్ అవుతారు. ఓటీటీలో చూస్తే అంతగా కనెక్ట్ కారు. అందుకే థియేటర్స్ లో చూడమని కోరుతున్నాం.




## 'మిరాయ్' లో పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేశా




సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా రాకింగ్ స్టార్ మనోజ్ మంచు విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

. మిరాయ్ ప్రాజెక్ట్ అప్రోచ్ ఎలా జరిగింది?

కార్తీక్ ఈవెంట్ కలిసినప్పుడు మంచి స్క్రిప్ట్ వుంటే కలిసి సినిమా చేద్దాం తమ్ముడుఅని చెప్పాను.రోజు మా గేమింగ్ స్టూడియోలో వున్నప్పుడు తేజ వచ్చి మిరాయ్ గురించి చెప్పాడు, కార్తీక్‌చెప్పిన కథ చాలా నచ్చింది.

ఇందులో మీ క్యారెక్టర్ మోడరన్ రావణ అనుకోవచ్చా?

అనుకోవచ్చు. కానీ ఆడవారి జోలికి వెళ్లడు.

. డైరెక్టర్ కార్తీక్ గురించి?

కార్తీక్ గ్రేట్ టెక్నీషియన్. ఇదే కంటెంట్ ని మరో డైరెక్టర్ చేస్తే మాత్రం ఈ బడ్జెట్ లో అవ్వదు. తన అనుభవంతో కార్తీక్ హాలీవుడ్ స్థాయిలో ఈ సినిమాని తీశారు. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని నమ్ముతున్నాను.

నిర్మాత విశ్వప్రసాద్ సపోర్ట్ గురించి?

విశ్వ ప్రసాద్ విజన్ అప్రిషియేట్ చేయాలి. ఆయన పని రాక్షసుడు. చాలా గ్రాండ్ స్కేల్లో సినిమా తీశారు. ఎక్కడ కాంప్రమైజ్ అవ్వలేదు.ఈ సినిమా దాదాపుగా అన్ని లైవ్ లొకేషన్ లోనే షూట్ చేశాం. రియల్ లొకేషన్స్ లో గ్రాఫిక్స్ ని వాడి సినిమా ఎక్స్పీరియన్స్ ని మరింతగా అన్హాన్స్ చేశాం. ఇందులో యాక్షన్స్ అంతా లైవ్ గా వుంటుంది.

ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది?

నా లైఫ్ లో హైయస్ట్ రెస్పాన్స్ వచ్చిన ట్రైలర్ ఇది. ఇనిషియల్ డేస్ లో మిస్టర్ నూకయ్య, నేను మీకు తెలుసా సినిమాలకు కూడా చాలా అద్భుతమైన స్పందన వచ్చింది. అయితే ఈ స్కేల్లో సినిమా రావడం, ప్రపంచంలో నలుమూలల నుంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందాన్నిచ్చింది.

# మహా అన్నదాన కార్యక్రమం



<u>విశాఖపట్నం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త</u>

వినాయక నవరాత్రుల సందర్భంగా శాతవాహన నగర్, రోడ్ నెంబర్1, కూర్మన్నపాలెంలో భూపతి రాజు శ్రీనివాస్ రాజు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక చవితి సందర్భంగా అన్నదాన సమారాధన ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా దామా సుబ్బారావు, వైయస్సార్సీపి 86వ వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పరదేశి, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, సన్యాసిరావు, సునీల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూకు స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ విభాగంలో 4వ స్థానం

## అభినందించిన విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్






<u>అమరావతి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త</u>

జాతీయ స్థాయిలో కేంద్ర విద్య మంత్రిత్వ శాఖ అందించే ఎన్.ఐ.ఆర్.ఎఫ్ ర్యాంకింగ్‌లో స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ విభాగంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం 4వ స్థానంలో నిలిచింది. గతేడాది ఈ విభాగంలో ఏయూ 7వ స్థానంలో నిలవగా.. ఈ సంవత్సరం మూడు స్థానాలు మెరుగు పరుచుకుని 4వ స్థానంలో నిలిచింది. దీంతో రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విభాగంలో నెంబర్ వన్ స్థానాన్ని ఏయూ కైవసం చేసుకుంది. విశ్వవిద్యాలయాల విభాగంలో గతేడాది 25వ స్థానంలో నిలవగా.. ఈ సంవత్సరం 23వ స్థానానికి చేరుకుంది. కేంద్రీయ, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు ఓవరాల్ విభాగంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం 41 వ స్థానంలో నిలిచింది. గతేడాది సైతం ఏయూ 41వ స్థానాన్ని సంపాదించింది. అదేవిధంగా ఫార్మసీ కళాశాల 34వ స్థానం నుంచి 31వ స్థానానికి, ఇంజనీరింగ్ కళాశాల 90వ స్థానం నుంచి 88వ స్థానానికి చేరుకున్నాయి. అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 10వ పేజీలో

# నేటి నుంచి ఎంజీఎం మైదానంలో

# వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్




<u>విశాఖపట్టణం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త</u>

బీచ్ రోడ్లోని ఎంజీఎం మైదానంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పర్యాటక శాఖ, హెూటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5, 6, 7వ తేదీల్లో ఈ వంటల వేడుక జరుగుతుందని, ప్రముఖ స్టార్ హెూటళ్లు భాగస్వామ్యం అవుతున్నాయని, 40 వరకు స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రామాణికమైన ఆంధ్రా రుచులు, ప్రపంచ వంటకాలు, సిగ్నేచర్ వంటకాల మిశ్రమాలతో కూడిన రకరకాల వంటకాలు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయన్నారు. విస్తృత శ్రేణి జాతీయ, అంతర్జాతీయ వంటకాలు, గోదావరి రుచులతో కూడిన ప్రత్యేకమైన భోజనాలు, ఆర్గానిక్ వంటకాలకు సంబంధించిన స్టాళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రతి రోజూ సాయంత్రం 6.00 నుంచి 10.00 గంటల వరకు ఫుడ్ ఫెస్టివల్ జరుగుతుందని, దీనిలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. తొలి రోజు సాయంత్రం స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా ఈ ఫుడ్ ఫెస్టివల్ అట్టహాసంగా ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రవేశం ఉచితమని, మూడు రోజుల పాటు జరిగే ఈ వంటకాల వేడుకల్లో అందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలని ప్రకటన ద్వారా ఆయన పిలుపునిచ్చారు.

# విశాఖ పర్యటించనున్న సీఎం

## విశాఖలో ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్స్‌కు హాజరు కానున్న చంద్రబాబు



<u>విశాఖపట్నం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త</u>

వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం విశాఖ పర్యటించనున్నారు. విశాఖలో జరిగే ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. శుక్రవారం ఉదయం 7.30 గంటలకు క్యాంపు కార్యాలయం నుంచి హెలికాప్టర్‌లో సీఎం విశాఖ చేరుకుంటారు. విశాఖలోని రాడిసన్ బ్లూ హెూటల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ఏసీఐఎం ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ జస్టిస్‌లో భాగంగా ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ (ఏడీఆర్) 10వ పేజీలో

# శ్రీ అయోధ్య బలరామ గణపతిగా సంపత్ వినాయగర్



<u>విశాఖపట్నం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త</u>

వినాయక ఉత్సవాల్లో చివరి రోజు సంపత్ వినాయక స్వామి శ్రీ అయోధ్య బలరామ గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి అభిషేకాలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం నారాయణ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.

# రైతుకు అండగా నిలబడాలి..



## పీఏసీఎస్ చైర్మన్లకు గంటా సూచన

<u>విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త</u>

పదవులకు వన్నె తెచ్చేలా రైతుకు అండగా నిలబడి మేలు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నూతన బ్రాంచ్‌ను గురువారం ప్రారంభించిన అనంతరం కొత్తగా నియమితులైన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల చైర్మన్లు, డైరక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నెముకైన రైతుకు ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వానికి భారం కాదు బాధ్యత అన్నారు. ఆర్థికంగా ఆదుకుంటూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రైతు కుటుంబాల్లో పెద్దన్న పాత్ర పోషించాలని సూచించారు. రైతుకు సేవ చేసే అవకాశాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని కోరారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు విడతల్లో రైతులకు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తున్నామని, మొదటి విడతగా రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ఎరువుల లభ్యత 10వ పేజీలో

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు




# లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన వీఆర్ఓ



<u>కసింకోట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త</u>

మండలంలోని నర్సింగ పల్లి లంచం వీఆర్వో 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడినట్లు ఏసిబి డిఎస్పి బి.వి.యస్. నాగేశ్వరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. నరసింగపల్లి గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న శ్రీ సూర్య కృష్ణ పృధ్వి, నరసింగపల్లి గ్రామానికి చెందిన ఒకరు నుండి రెండు ఎకరాల 10 సెంట్లు భూమికి ముటేషన్ దరఖాస్తు సిఫార్సు చేసి,ప్రాసెస్ చేయడానికి 20 వేలు లంచం తీసుకొనే ప్రక్రియలో నర్సింగపల్లి సచివాలయంలో ఏసీబీ అధికారులకు పట్టుబడినట్లు తెలిపారు. ఆరోపణ అధికారి వద్దనుండి లంచం మొత్తం స్వాధీనం చేసుకొని, రసాయన పరీక్షలో అతని రెండు చేతి వేళ్ల పై, ప్లాంట్ లోపల పొరలపై సానుకూల 10వ పేజీలో

# ధృడ సంకల్పం ఉంటే ఐఎఎస్ సాధన కష్టసాధ్యం కాదు

## గీతంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్




# ఘనంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలు

## నర్సీపట్నంలో మెగా రక్తదాన శిబిరాలు ప్రారంభం




# భారీ గణ నాధుల నిర్వాహకులకు షాక్




# అక్రమ డిఫెన్స్ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు



<u>(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)</u>

విశాఖపట్నం గాజువాక స్టేషన్ పరిధిలో అక్రమంగా డిఫెన్స్ మద్యం సీసాలు రవాణా చేస్తున్న ఒకరిని ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. మరొకరిపైన కేసు నమోదు చేసారు. గాజువాకలోని మల్కాపురంలో అక్రమంగా డిఫెన్స్ మద్యం సరఫరా అవుతుందని సమాచారం రావడంతో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు మల్కాపురం వద్ద 35 డిఫెన్స్ మద్యం సీసాలతో వస్తున్న పేకెటి సాయి వర ప్రసాద్‌ని పట్టుకున్నారు. వర ప్రసాద్‌కి 10వ పేజీలో

# నేడు పాఠశాలలు బంద్..



## జీవీఎంసీ 87వ వార్డులో ఘనంగా అన్నసమారాధన



గాజువాక,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు, కణితి అంబేద్కర్ కాలనీ అంబేద్కర్ గణేష్ యుత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్స వాలు సందర్భంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న 87వ వార్డు వైస్సార్సీపీ అధ్యక్షులు బొడ్డ గోవింద్ విచ్చేసి అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నీ దానాల కంటే అన్నదానం గొప్పదని అన్నారు. బుజ్జి, శ్రీను,రాజు, కనకరాజు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలు బంద్..

విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

విద్యార్థులకు సంతోషకరమైన వార్త చెప్పింది రాష్ట్ర ప్రభుత్వం. రేపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించింది. ఈ వార్తతో విద్యార్థులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇంతకీ రేపు సెలవు ఎందుకు ఇచ్చారు? సెప్టెంబర్ 5ను పలు రాష్ట్రాలు సెలవు దినంగా పాటిస్తున్నాయి. దానికి కారణం మిలాద్-ఉల్-నబి. ఇది ముస్లింలకు సంబంధించిన మతపరమైన వేడుక. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఈ వేడుక సందర్భంగా సెలవు ప్రకటించడం ఆనవాయితీగా వస్తోంది. విద్యా క్యాలెండర్‌లోనూ ఈ పండుగను ప్రత్యేకంగా మెన్షన్ చేస్తారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటిస్తుంది. ఇప్పటికే ఈ వేడుకకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లో విద్యాశాఖలు రేపు సెలవు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశాయి. మిలాద్-ఉల్-నబి సందర్భంగా సెలవు ప్రకటిస్తున్నట్లు ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,తమిళనాడుమ సహా పలు ప్రభుత్వాలు ప్రకటించాయి. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయనున్నట్లు తెలిపాయి.

## అక్రమ డిఫెన్స్ మద్యం విక్రయాలపై ..

9వ పేజీ తరువాయి ..

సదరు మద్యం ఎక్కడి నుంచి వస్తుందని అరా తీయగా మల్కాపురంకు చెందిన గిన్ని అప్పారావు నుంచి మద్యం సీసాలు కొనుగోలు చేస్తుంటానని తెలిపాడు. గిన్ని అప్పారావుపైన కేసు నమోదు చేసి తదుపరి విచారణ కోసం ఎక్సైజ్ గాజువాక స్టేషన్‌కు కేసు అప్పగించారు. 35 మద్యం బాటిల్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తామని విశాఖపట్నం ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ ప్రసాద్ తెలిపారు. దాడుల్లో పాల్గొన్న సీఐ రవి కిరణ్, ఎస్సై ముసల నాయుడు, సిబ్బందిని ఆయన అభినందించారు.

## రైతుకు అండగా నిలబడాలి..

9వ పేజీ తరువాయి ..

విషయంలో ప్రభుత్వంపై వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎరువుల షాపుల వద్ద లాఠీఛార్జ్ చేయించిన సంగతి మర్చిపోయి, విమర్శలు చేయడం గురివింద చందాన్ని గుర్తు చేస్తుందన్నారు. మామిడి, పొగాకు గిట్టుబాటు ధరల విషయాలను రాజకీయం చేయాలని చూసిన జగన్మోహన్ రెడ్డి అభాసుపాలయ్యారన్నారు. పాంద్రంగి అప్పలరాజు (ఆనందపురం), మొకర అప్పలనాయుడు (పద్మనాభం), గంద్రెడ్డి సోంబాబు (సొంట్యాం), పోతిన ప్రసాద్ (మధురవాడ), రౌతు నాగరాజు (వేములవలస), బర్నాల సత్య శ్రీనివాస్ (పాంద్రంగి), జుత్తాడ గణేష్ (గంధవరం), గుడ్డాల ఎల్లయ్య (మజ్జివలస), కర్నీడి శ్రీరాములు (రెడ్డిపల్లి)లు పీఏసీఎస్ చైర్మన్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కోన తాతారావు, సీఈఓ వర్మ, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, బి.ఆర్.బి. నాయుడు, తాట్రాజు అప్పారావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, మీసాల సత్యనారాయణ, బలిరెడ్డి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూకు స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ విభాగంలో..

9వ పేజీ తరువాయి ..

న్యాయ కళాశాల 16వ స్థానాన్ని నిలుపుకుంది. స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ విభాగంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం 4వ స్థానంలో నిలవడం పట్ల విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ర్యాంకు మెరుగుపర్చుకున్నందుకు యూనివర్సిటీకి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి.. ఇంకా సాధించాల్సింది చాలా ఉందని, సుదీర్ఘ లక్ష్య సాధన మరింతగా కృషి చేయాలని పేర్కొన్నారు.

## విశాఖ పర్యటించనున్న సీఎం

9వ పేజీ తరువాయి ..

పై ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. ఈ సమావేశంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి న్యాయ నిపుణులు పాల్గొంటారు. సమావేశం అనంతరం ఆయన అమరావతికి తిరిగి బయలుదేరి వెళ్తారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు

విశాఖపట్నం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పమిడిగంటం శ్రీ నరసింహ గురువారం సాయంత్రం విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. వీరికి జిల్లా సెషన్స్ జడ్జి చిన్నంశెట్టి రాజు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, పలువురు న్యాయమూర్తులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.


## లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు..

9వ పేజీ తరువాయి ..

ఫలితాలు వచ్చాయని తెలిపారు. దీనికి సంబంధించిన రికార్డులు కూడా స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు. పట్టుబడ్డ విఆర్ఓ పృధ్విని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుకోస్తామని తెలిపారు. ఏసిపి డిఎస్పి నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనూ లంచాలు ఇవ్వకుండా ఇటువంటి డిమాండ్లు ఎదురైనప్పుడు వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## 7న యధావిధిగా ఇసుకకొండ శ్రీ సత్యనారాయణ స్వామి వారి దర్శనాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



ఈ నెల 7వ తేదీన భాద్రపద మాస పౌర్ణమి ఆదివారం (చంద్ర గ్రహణం) యధావిధిగా ఉదయం 2:00 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంత్రం 3:45 నుంచి 5:30 గంటల వరకు మాత్రమే స్వామి వారి దర్శనములు కల్పించడం జరుగుతోందని ఇసుకకొండ, శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఈఓ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ ఆచార సంప్రదాయలను అనుసరించి చంద్రగ్రహణం రోజు సాయంత్రం 5:30 గంటలకు కవాట బంధన చేసి దర్శనములు నిలిపివేయడం జరుగుతోందని వివరించారు. ఉదయం 4 గంటల నుంచి యధావిధిగా దర్శనములు, ప్రదక్షణములు వ్రతములు, అన్న సమారాధన (నారాయణ సేవ) తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

## ధృఢ సంకల్పం ఉంటే ఐఎఎస్ ..

విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

జీవిత లక్ష్యాలపై స్పష్టమైన అవగాహన, వాటిని సాధించడానికి ధృడ సంకల్పం ఉంటే ఐఎఎస్ వంటివి సాధించడం పెద్ద కష్టం కాదని విశాఖ మహ నగర పాలక సంస్థ (జివిఎంసి) కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారంనిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిగా పాల్గొని ప్రసంగించారు. రాజస్థాన్‌లోని మారుమూల గ్రామం నుంచి ఎదిగిన తాను బ్యాంక్ ఆఫీసర్ ఉద్యోగం మొదలుకొని 8 ప్రభుత్వ ఉద్యోగాలలో పని చేస్తూ ఏవిధమైన శిక్షణ లేకుండా సివిల్స్‌లో విజయం సాధించి ఐఎఎస్‌కు ఎంపికైన తీరును ఆయన వివరించారు. జీవితంలో పోటీ అనేది లక్ష్యాలు సాధించడానికి ముందు, ఆ తరువాత కూడా ఎదుర్కొవలసి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు జీవితంలో తాము ఏమి సాధించాలి అనే లక్ష్యం పట్ల స్పష్టత కలిగి ఉండాలని అందుకు తగిన విధంగా క్రమశిక్షణతో కృషి చేయాలని విజయాలు అప్పుడే దరి చేరుతాయన్నారు. ఏ వృత్తిలో అయినా పోటీ తప్పదని అది ఉన్నప్పుడే ప్రతిభ వెలుగు చూస్తుందని అన్నారు. సామాజిక మాధ్యమాలను (సోషల్ మీడియా) వ్యక్తిగత ప్రగతికి ఉపయోగించుకోవాలని, విలువైన సమయం వృధా చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. కార్యక్రమానికి గీతం ప్రొ. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధి జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్‌ను సన్మానించారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, సీనియర్ ప్రొఫెసర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు .

## ఘనంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలు

9వ పేజీ తరువాయి ..

ఘనంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలు నర్సీపట్నం స్పీకర్ నివాసంలో గురువారం ఉదయం నిర్వహించబడ్డాయి. ఉదయం 7 గంటల నుంచే అభిమానులు, అధికారులు, నాయకులు తరలివచ్చి స్పీకర్‌కి పూలగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాలను ఉదయం 9 గంటలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. సెంట్రల్ ఆక్సిజన్ పనుల ప్రారంభానికి కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. రక్తదానం చేసిన వారికి అభినందనలు తెలుపుతూ వారితో ఫోటోలు దిగారు. అనంతరం నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీడియాతో మాట్లాడిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన పుట్టిన రోజు సందర్భంగా నర్సీపట్నంలో మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ విశాఖపట్నం, నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్, అలాగే ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ వారు శిబిరాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అదేవిధంగా బొడ్డేపల్లి మార్కెట్ యార్డు వద్ద రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారు కూడా శిబిరం ఏర్పాటు చేసినట్టు వివరించారు. తన పుట్టినరోజు ముఖ్యమేమీ కాదని, రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రతి సంవత్సరం పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ ఏడాది స్పందన మరింతగా లభించిందని స్పీకర్ పేర్కొన్నారు. ఎన్టీఆర్‌అందించిన ఈ ప్రభుత్వ ఆసుపత్రిని ఎన్నో మార్గాల్లో అభివృద్ధి చేశామని కానీ గత ఐదు సంవత్సరాల్లో ఆసుపత్రి అభివృద్ధి నిలిచిపోయిందని అన్నారు. గత సంవత్సరం నుండి నర్సీపట్నం ఆసుపత్రిని పూర్వ వైభవం తీసుకురావడానికి తన శక్తి మేరకు కృషి చేస్తున్నానని, ఇప్పటి వరకు 70 శాతం అభివృద్ధి సాధించామని, ఇంకా చేయవలసింది మిగిలే ఉందని తెలిపారు. ప్రభుత్వ సహకారం, జిల్లా కలెక్టర్ సహకారంతో నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి రూ.47 లక్షలు, రూరల్, మండలాల అభివృద్ధికి రూ.72.50 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్‌కు సెంట్రల్ ఆక్సిజన్ పైపులైన్లు, ఇతర మరమ్మత్తులు చేపడుతున్నామని స్పష్టంచేశారు.

## ఆఫీసర్స్ క్లబ్‌కి నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీని నియమించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



విశాఖపట్నం ఆఫీసర్స్ క్లబ్‌కి డా.జి.శాంతారావు ఉపాధ్యక్షులుగాను, విఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ కొమ్మి రమేష్ జాయింట్ సెక్రటరీగా కూడిన నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీని జిల్లా కలెక్టం హరేందర ప్రసాద్ నియమించారు. నూతన కమిటీ రెండు సంవత్సరాలు కాలం పాటు తన కార్యకలాపాలను కొనసాగిస్తుందని తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆభరణాలు భద్రం.!



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఇన్వెంటరీ అధికారులు రెండు రోజుల పాటు బంగారు, వజ్రవైఢూర్యాలలు, వెండి ఆభరణములకు సంబంధించి నిర్వహించిన వార్షిక తనిఖీలలో స్వామివారి సర్వాభరణములు సక్రమంగా ఉన్నట్లు నిర్ధారించారని ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు గురువారం సాయంత్రం స్థానిక విలేకరులకు తెలిపారు. ప్రతి సంవత్సరం తితి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ తనిఖీలలో భాగంగా బుధవారం ఉదయం దేవాలయంలో అర్చక బృందం ఆధీనంలో ఉన్నటువంటి బంగారు, వెండి ఆభరణములకు సంబంధించిన సదాసమర్పణ వస్తువులను తనిఖీ చెయ్యడం జరిగిందని ఆయన చెప్పారు. విశాఖపట్నం జిల్లా ట్రెజరీలో ఉన్నటువంటి వజ్రవైఢూర్యాలతో కూడిన బంగారు ఆభరణములను రుషికొండలో గల తితి దేవస్థానం వారి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో టిటిడి చీఫ్ ఎకౌంటు ఆఫీసర్ వేంకట రమణ, రుషికొండ దేవస్థానం ఏఈవో ఎన్. జగన్మోహనాచార్యులు, సూపరింటెండెంట్ వెంకట రమణ, ఇన్వెంటరీ సూపరింటెండెంట్ ముని చెంగలరాయుడు, అప్రైజర్ ఎన్. మునిశేఖరాచారి, ఆడిటర్ వై. గురు ప్రసాద్ ఉపమాక దేవస్థానం ఇనస్పెక్టర్ కూర్మేశ్వరావులతో కూడిన బృందం టిటిడి విజిలెన్స్ వారి పర్యవేక్షణలో క్షుణ్ణంగా పరిశీలించారని చెప్పారు. దీనిలో భాగంగా స్వామివారికి ఇటీవల భక్తుల ద్వారా వచ్చిన కొన్ని బంగారు ఆభరణములను ఇన్వెంటరీ అధికారులు పరిశీలించిన తరువాత రికార్డులలో నమోదు చెయ్యడం జరిగిందని ఆయన చెప్పారు. స్వామివారి ఆలయంలో భక్తుల ద్వారా సమర్పించే వస్తువులకు సంబంధించి టిటిడి నిబంధనలు ప్రకారం ఖచ్చితమైన జి యస్ టితో కూడిన రశీదు, ధర్మకాటా రశీదులతో పాటు, దాతలు స్వామివారి కి సమర్పించే ఆభరణములకు సంబంధించి ముందుగానే తగిన వివరాలు తెలిచేస్తూ లేఖను సమర్పించవలసి ఉంటుందని ఇన్వెంటరీ అధికారులు సూచించినట్లు ఆయన తెలిపారు.

## డివిజన్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే



రాజవొమ్మంగి, సెప్టెంబరు 04, ప్రభాత వార్త

శుక్రవారం జరిగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రంపచోడవరం డివిజన్ కేంద్రంలో జరిగే కార్యక్రమంలో పి.ఓ చేతులు మీదుగా ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులు పురస్కారాలను అందుకోనున్నట్లు యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణ దొర తెలిపారు. రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు మఠం ఉదయ్ గంగ మనోహర్ కుమార్, చిన్నయ్యపాలెం ఎంపిపి స్కూల్ ఉపాధ్యాయులు బర్రె తిరుమలేష్, రాజవొమ్మంగి కమ్మరిపేట జి.పి. ఎస్ పాఠశాల హెచ్. యం. బిడిజన నూకరాజులు పురస్కారాలను అందుకోనున్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా 18 మంది ఉత్తమ పురస్కారాలను అందుకోనున్నారు.. పూసం గంగన్నదొర (స్కూల్ అసిస్టెంట్) గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల బోర్నగూడెం, గూడెం దుర్గభవాని (స్కూల్ అసిస్టెంట్) గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల వాతంగి, ఆవూరి చిన్నమ్మాయి (స్కూల్ అసిస్టెంట్) గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల అమీనాబాద్, మిరియాల సత్యవతి (స్కూల్ అసిస్టెంట్) గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల సింగంపల్లి, మైలబోయిన రాంబాబు (స్కూల్ అసిస్టెంట్) గిరిజన సంక్షేమ బాలురు ఉన్నపాఠశాల రాజవొమ్మంగి, మఠం శిరోమణి (స్కూల్ అసిస్టెంట్) గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాల రాజవొమ్మంగి, కోటం సత్యబాబు (స్కూల్ అసిస్టెంట్) జడ్పిహెచ్ఎస్ రాజవొమ్మంగి, సాధనపల్లి సత్యనారాయణ (స్కూల్ అసిస్టెంట్) జడ్పిహెచ్ఎస్ లాగరాయి, వాసిరెడ్డి సత్యవతి (ఎస్జిటి) ఆశ్రమోన్నత బాలికల పాఠశాల జడ్డంగి, కోడూరి లోవరాజు (ఎస్జీటీ) ఎంపిపిఎస్ బోర్ణగూడెం, కోసూరి రాజారెడ్డి (ఎస్జీటీ) జిపిఎస్ వనకరాయి, రెడ్డి అమ్మాజీ (ఎస్జీటీ) ఎంపిపిఎస్ కొమరాపురం, వనబాల రమణ (ఎస్జీటీ) జిపిఎస్ కమ్మరిపేట, గుమ్మడి ఝాన్సీ (ఎస్జిటి) జిపిఎస్ అంబేద్కర్ నగర్, కుంజం నాగమణి (ఎస్జిటి) ఎంపిపిఎస్ ముర్లవానిపాలెం, బీరబోయిన వెంకటలక్ష్మి(ఎస్జిటి) ఎంపిపిఎస్ దాకరాయి, గోము గంగాభవాని (ఎస్జిటి) ఎంపిపిఎస్ సింగంపల్లి ఉత్తమ మండలస్థాయి పురస్కారాలను అందుకోనున్నారు.

## చోడవరం కోపరేటివ్ కాలనీలో భారీగా అన్న సమారాధన



చోడవరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:

చోడవరం గ్రామపంచాయతీ కోపరేటివ్ కాలనీలో ఇందిరాపార్క్ వద్ద భారీగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు వినాయక నవరాత్రుల సందర్భంగా ఇందిరా పార్క్ వద్ద లక్ష్మివారం మధ్యాహ్నం చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ముఖ్య అతిధిగా పాల్గొని అన్న ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు సుమారు నాలుగువేల మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న బాలగణపతి యూత్ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ గూనురు వెంకట సత్యనారాయణ (పెదబాబు), శివాలయం చైర్మన్ గూనురు సురేష్, బాలగణపతి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా - విద్యార్థి మృతి



అనకాపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయతీ పరిధిలోని కే.బి రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంటోనీ ఆకాష్(14) స్కూల్ విద్యార్థి మృతి చెందాడు. స్థానిక రామాపురం గ్రామానికి చెందిన కిష్టోఫర్, ఉషా దంపతులకు ఆకాష్, అనీషా అను ఇద్దరు కవలలు కలరు. వీరు ఇద్దరు కొత్తూరు జంక్షన్ లో గల ఏఎంఏఏ హైస్కూల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్నారు. స్కూల్ కు వెళ్లేందుకు ఆటోలో ఎక్కి వెళ్తుండగా కృష్ణాపురం వద్ద రోడ్డుకు అడ్డంగా ఒక వరాహం రావడంతో ఆటో అదుపు తప్పి తిరగబడిపోయింది. కాగా ఈ ప్రమాదంలో ఆటో కింద అకాష్ ఉండి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందగా అనీషా కాళ్ళకు దెబ్బలు తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ప్రమాదానికి కారణమైన వరహాల పెంపకంను ఆపాలని, ప్రజా అవాసాలకు దూరంగా పందుల పెంపకం చేసుకోవాలని, పందులు, కుక్కల స్వైర విహారాలను పంచాయతీ సిబ్బంది అదుపు చేయాలని, మృతుని కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించాలని సాయంత్రం నాలుగు గంటల నుంచి స్థానికులు రోడ్డుపై మృతదేహంతో ధర్నా నిర్వహించారు. రోడ్డు పై వాహనాలు కిలోమీటరు పొడవునా నిలిచిపోవడంతో ట్రాఫిక్ సీఐ వెంకటరమణ, పట్టణ ఎస్ఐలు సంతోష్, వెంకటేశ్వరరావు, రూరల్ సిఐ అశోక్ కుమార్ అధ్వర్యంలో ఆర్డిఒ ఆయేషా హాజరై పందుల పెంపకందారులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి డిఎస్పి శ్రావణికు భాధ్యతలు అప్పగించారు.పంచాయతీ సెక్రటరీ సుభాష్, కొత్తూరు గ్రామ టిడిపి, జనసేన, నాయకులు,పాల్గొన్నారు.

## జడ్డంగి లో ఘనంగా గణేశుని నిమజ్జనం



రాజవొమ్మంగి, సెప్టెంబరు 04, ప్రభాతవార్త

జడ్డంగి గ్రామ రామాలయం సెంటర్ వద్ద భక్తులు నుండి పూజలను అందుకొన్న వినాయకుడు నిమజ్జన కార్యక్రమం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. జడ్డంగి ప్రధాన రహదారి నుండి వాల్మీకి నగర్, రైస్ మిల్లు ఏరియా, ఏడూలమ్మ గుడి సెంటర్, చైతన్యనగర్ మీదుగా ఊరేగింపు సాగింది. అడుగడుగునా భక్తులు వినాయకుడుకి పూజలను చేసి హారతులను ఇచ్చారు. అనంతరం మదేరు వాగులో గణేశ్వరుని నిమజ్జనం చేసిన కమిటీ సభ్యులు స్నానాలను చేసి ఇంటికి చేరుకొన్నారు.. ఆదివారం అన్న సంతర్పణ జరుగుతుందని కమిటీ తెలిపారు. రైస్ మిల్లు ఏరియా వినాయకుడుని కూడా ఊరేగింపు అనంతరం నిమజ్జనం చేశారు. జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్, సిబ్బంది బందోబస్తు విధులను నిర్వహించారు.

## ఏ. పి. ఆర్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 04, ప్రభాత వార్త



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలో గురువారం ప్రిన్సిపాల్ సత్యవేణి అధ్యక్షతన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ విశిష్టతను సత్యవేణి విద్యార్థినులకు వివరించారు. దేశానికి రెండో రాష్ట్రపతిగా పనిచేసిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా టీచర్స్ డేను జరుపుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థినులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యవేణి, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీకామేశ్వరి, వీరబాబు, రాజేష్, అరుణ, సురేష్, సింహాచలం, రవి, పరదేశి, పిఈటి అచ్చియమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో రిటైర్డ్ ఉద్యోగి మృతి



పాడేరు,సెప్టెంబర్4, ప్రభాతవార్త

గురువారం రాత్రి పెదబయలు నుండి పాడేరు ద్విచక్రవాహనంపై వస్తున్న రిటైర్డ్ ఉద్యోగి జవ్వాది మత్యలింగం బైక్ ప్రమాదంలో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ప్రమాదంలో మృతి చెందిన జవ్వాది మత్యలింగం(60) పాడేరు పట్టణం సుంద్రుపుట్టు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించినట్టు సిఐ దీనబంధు తెలిపారు. సెల్ఫ్ యాక్సిడెంట్గా సిఐ పేర్కొన్నారు.

ప్రభుత్వం కాఫీ రైతులకు నష్టపరిహారం ఇస్తుంది

## జాయింట్ కలెక్టర్ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి డా.ఎం.జె.అభిషేక్ గౌడ

అరుకులోయ, సెప్టెంబర్4,ప్రభాతవార్త



ప్రభుత్వం కాఫీ రైతులకు నష్టపరిహారం ఇస్తుంది అని జాయింట్ కలెక్టర్ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. ప్రాజెక్టు అధికారి గురువారం అరకు వ్యాలీ మండలం పాకనకుడ్డి గ్రామంలో కాఫీ బెర్రీ బోరర్ సోకి నష్టపోయిన కాఫీ రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ కాఫీ బెర్రీ బోరర్ గుర్తించిన వెంటనే అరికట్టే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, కాఫీ బెర్రీ బోరర్ గుర్తించిన ప్రాంతం నుండి ఎంత వరకు ఇన్ఫెక్షన్ ఏరియా అన్నది నిర్ధారించి. జోన్ ల వారిగా రెడ్, ఎల్లో, బ్లూ ఫ్లాగ్స్ ఏర్పాటు చేసి జోన్ లో చేపట్టవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, సహాయ కలెక్టర్. సాహిత్ , కాఫీబోర్డు డిడి రమేష్ తదితరులు ఉన్నారు.

## అయ్యన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు



ప్రభాతవార్త, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదినం సందర్భంగా చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు విశాఖ విమానాశ్రయంలో శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పెదబాబు, స్వయంభు గౌరేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గూనురు సురేష్, రొంగలి రమణ, సునీల్, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు

## లింగంపేటలో గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు

గొలుగొండ ఆగస్టు 4 ప్రభాతవార్త



కృష్ణాదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లింగంపేట గ్రామపంచాయతీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్ ఐ ఆర్కేశ్వరరావు తెలిపారు. గ్రామ పెద్దలు యువకులు ఈ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం సమకూర్చినట్లు గా చెప్పారు. ప్రధాన రహదారి కానుకొని ఉన్న గ్రామం కావడం తో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా గ్రామస్తులు అందరితో మాట్లాడి ఈ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కూటమి నాయకులు పరవాడ అప్పలనాయుడు, సలాదుల ప్రసాద్, సర్పంచ్ తోకల సంతోష్ కుమార్ తో పాటు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు మరిసా రమణ, అగ్రహారం శ్రీను, కొరుపులు దొరబాబు, పరవాడ కపిలేశ్వరరావు, కొడమంచిలి కొండలరావు, మరసా స్వామి నాయుడు డీలర్, ముచ్చర్ల నర్సింగరావు. కెమెరాలు ఏర్పాటుకు ప్రోత్సాహాన్ని అందించడం అభినందనీయమని ఎస్ ఐ అన్నారు. నర్సీపట్నం నుంచి కృష్ణాదేవి పేటకు ప్రధాని రహదారి కావడం ఈ రోడ్లో కెమెరాల అనుసంధానం ఉంటే మరెన్నో ప్రయోజనాలు చేకూర్తాయని అన్నారు.

## స్పీకర్ అయ్యన్న పుట్టినరోజు... రక్తదాన శిబిరంలో మండల తెలుగు యువత



గొలుగొండ ఆగస్టు 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి మండల తెలుగు యువత భారీగా తరలి వెళ్లారు. ప్రియతమ నాయకుడు యువతకు స్ఫూర్తిగా నిలిచిన అయ్యన్న పుట్టినరోజు సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పాల్గొని 289 మంది రక్తాన్ని అందించారు. ఈ శిబిరంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాల్, మాజీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, మండల నాయకులు తెలుగు యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం లో యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు తో పాటు కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్లు చిటికెల సాంబమూర్తి, భీమిరెడ్డి సత్యనారాయణ, సర్పంచులు కొల్లు రాంబాబు, ఆదపురెడ్డి గోపాలకృష్ణ,కొల్లి సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు అల్లు స్వామి, ఉపాధ్యక్షుడు గండేపల్లి రాము, పారేపల్లి నాగేశ్వరరావు, కామిరెడ్డి గోవింద, తోపాటు ఆయకట్టు చైర్మన్ గొర్లి సత్యనారాయణ, అన్ని విభాగాల అధ్యక్షులు, కమిటీల సభ్యులు యువత పాల్గొన్నారు.

## వీ.సీఎస్.సీ బృందంతో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సమావేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ ,వీ.సీఎస్.సీ ఛైర్మెన్ శంఖబ్రత బాగ్చి నగర భద్రతా మండలి బృందం కృష్ణ బాలాజీ, ధీరజ్, లక్ష్మి, నారాయణ, శ్రీధర్ కొసరాజు, సీమా సిక్రీ లతో గురువారం ఆయన చాంబర్లో కౌన్సిల్ వార్షిక వ్యూహాత్మక ప్రణాళికను సమీక్షించడానికి సమావేశమయ్యారు. సమాజ భద్రత, వాటాదారుల సహకారం, పౌర నిశ్చితార్థాన్ని పెంపొందించడానికి ఉద్దేశించిన కీలక కార్యక్రమాలపై చర్చించారు. ఎన్ ఏ ఆర్ ద్వారా మహిళలకు విశాఖ అత్యంత సురక్షితమైన నగరాల్లో ప్రథమ స్థానం దక్కించుకున్న సందర్భంగా సీపీకి కౌన్సిల్ అభినందించారు.భాగంగా వి సి ఎస్ సి సెక్రటేరియట్ బృందం నియామకానికి అధికారిక ఆమోదం తెలిపారు.

## తెలుగు టైటాన్స్ బోణీ

### 37-32తో జైపూర్ పింక్ పాంథర్స్‌పై గెలుపు -ప్రా కబడ్డీ లీగ్ సీజన్ 12

విశాఖపట్నం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 12లో తెలుగు టైటాన్స్ బోణీ కొట్టింది. విశాఖపట్నంలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో గురువారం జరిగిన పీకెఎల్ లీగ్ మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్‌పై తెలుగు టైటాన్స్ 37-32తో 5 పాయింట్ల తేడాతో ఘన విజయం సాధించింది. జైపూర్ పింక్ పాంథర్స్ రెయిడర్ నితిన్ కుమార్ 13 పాయింట్లతో మెరిసినా.. తెలుగు టైటాన్స్ ఆల్‌రౌండ్ షోతో దుమ్మురేపింది. ఆల్‌రౌండర్ భరత్ (8 పాయింట్లు), కెప్టెన్ విజయ్ మాలిక్ (8 పాయింట్లు) సహా డిఫెండర్ అజిత్ పవార్ (5 పాయింట్లు), రెయిడర్ చేతన్ సాహు (5 పాయింట్లు) సమిష్టిగా రాణించారు. పీకెఎల్ 12లో మూడు మ్యాచుల్లో తెలుగు టైటాన్స్‌కు ఇది తొలి విజయం కాగా.. జైపూర్ పింక్ పాంథర్స్ రెండు మ్యాచుల్లో తొలి ఓటమి చవిచూసింది.

# అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు.!!
## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేసిన గ్రామస్తులు



ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసే వారికి ఎక్కడికి వెళ్ళినా తగిన గుర్తింపు ఉంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండలంలోని రాములు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇక్కడ విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన బజ్జంగి బాబూరావు, ఒ.చిన్నయ్య మాష్టార్లను పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. తొలుత మాజీ రాష్ట్రపతి రాధాకృష్ణన్, తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయ్ పూలే చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేశారు. ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి సాలువలతో సత్కరించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో గురువులు తోపాటు తల్లిదండ్రులు తగిన బాధ్యత తీసుకోవాలన్నారు. అప్పుడే పిల్లవాడు విద్యాపరంగా ప్రగతి ని సాధిస్తాడని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లుల లింగన్న మాష్టారు సభకు అధ్యక్షత వహించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ,స్థలదాత పల్లుల రాము నాయుడు,మాజీ సర్పంచ్ గౌ. సోమన్న , అంగన్వాడీ టీచరు భవాని, పద్మనాభం, నారాయణ,సహోపాధ్యాయులు పల్లుల వెంకటరమణ,అల్లంగి పద్మావతి తదితరులు మాట్లాడారు. గ్రామస్తులు సన్మాన గ్రహీతలతో కలిసి కాసేపు థింసా నృత్యం చేసారు. ఆద్యంతం ఉత్సాహపరిచారు.

# గిరిజన రైతులకు ఆర్థిక భరోసా కల్పించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
## ఆర్థికంగా దోహదపడే వాణిజ్య పంటలనే పండించి గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగాలి -రైతులకు ఉచితంగా రాజ్మా చిక్కుడు విత్తనాలుపంపిణీ చేసిన:దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో దారెల,బంగారుమెట్ట పంచాయతీలో గురువారం టీడీపీ డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి గిరిజన రైతులకు ఉచితంగా రాజ్మా చిక్కుడు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వంతోనే ఆర్థిక భరోసా ఉంటుందని గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగడానికి వాణిజ్య పంటలను పండించేందుకు ప్రతి రైతుకు ఉచితంగా విత్తనాలను అందిస్తుందని ప్రతి రైతు ఆర్థికంగా ఎదగడానికి రాజ్మా చిక్కులు వంటి వాణిజ్య పంటలు పండించడానికి కృషి చేయాలని దారెల సర్పంచ్ పాంగి .పాండురంగ స్వామి అన్నారు .ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి కామేష్,వైస్ సర్పంచ్ మధు టీడీపీ నాయకులు చవితియ్య గోపాలం, కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నాగాలాండ్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా కేంద్ర కాఫీ మెంబర్ జైతి ప్రభాకర్ రావుకు ఘన సన్మానం

చింతపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



నాగాలాండ్ ముఖ్యమంత్రి నేప్యురియో చేతుల మీదుగా సన్మానం జరిగినట్లు కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు జైతి ప్రభాకర్ రావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నాగాలాండ్ రాష్ట్రంలోని కోహిమా రాజధానిలో కేంద్ర కాఫీ బోర్డు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి అందిన ఆహ్వానం మేరకు హాజరవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాగాలాండ్ ముఖ్యమంత్రి నెప్యు రియో కండువా కప్పి ఘనంగా సన్మానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తనను ఈ స్థాయికి తీసుకువెళ్లిన బిజెపి నాయకులకు ఉదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సెంట్రల్ కాఫీ బోర్డు సీఈవో కూర్మారావు మరియు కాఫీ బోర్డు చైర్మన్ దినేష్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్.జె.డి చిన్మయిదేవి



చింతపల్లి సెప్టెంబర్ 4 ప్రభాత వార్త

చింతపల్లిలోని పలు అంగన్వాడీ కేంద్రాలను ప్రాంతీయ అనుబంధ సంచాలకులు(ఆర్జెడి) జి.చిన్మయి దేవి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గురువారం చింతపల్లి వచ్చిన ఆమె స్థానిక ముత్యాలమ్మ అంగన్వాడి కేంద్రం, రామాలయం వీధి అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార సరఫరా విధానాన్ని, ఎత్తు, బరువు తూ చిన విధానాన్ని, వంటగది శుభ్రత గురించి తగులు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. మైదాన ప్రాంతాల కంటే గిరిజన ప్రాంతంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మెరుగైన ఎక్కువ పోషకాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ సెంటర్లలో ఎలక్ట్రికల్ స్మార్ట్ మీటర్లు జారీ చేసేనందున వాటి నెలసరి బిల్లుల విషయంలో సలహాలు సూచనలు అంగన్వాడీ వర్కర్లకు వివరించడం జరిగిందన్నారు. ప్రీ స్కూల్ పిల్లలు ప్రతిరోజు పిల్లలకు ఏమి బోధించాలి అనేది ప్రతిరోజు పై స్థాయి నుండి అంగన్వాడీ వర్కర్లకు ఆదేశాలు అందుతాయి అన్నారు. దానికి అనుగుణంగా అంగన్వాడీ వర్కర్లు పిల్లలకు బోధన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఐసిడిఎస్ టిడిపివు సిహెచ్ శ్రీదేవి, పర్యవేక్షకులు డీ.జయ భారతి, ఎస్. గౌరీ, ఎం.లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు. అనంతరం స్థానిక బాలసదనం కార్యాలయాన్ని సందర్శించారు.

# పసుపు సాగులో నాణ్యత మెరుగుదలపై శిక్షణ
## ఉద్యాన శాస్త్రవేత్త, అధిపతి చెట్టి బిందు

చింతపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



పసుపు పంట్ల సామూహంతో స్పైస్ బోర్డు ఆధ్వర్యంలో పసుపులో నాణ్యత మెరుగుదలపై శిక్షణ కార్యక్రమాన్ని పసుపు రైతులకు ఉద్యాన పరిశోధన స్థానంలో నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త, అధిపతి చెట్టి బిందు మాట్లాడుతూ పసుపు సాగులో తీసుకోవలసిన మెలకువలను గురించి సస్యరక్షణ, కోత అనంతరం తీసుకోవలసిన జాగ్రత్తలపై పసుపు రైతులకు వివరించారు. స్పైసెస్ బోర్డ్ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ బొడ్డు కళ్యాణి మాట్లాడుతూ ఆర్గానిక్ సర్టిఫికేషన్ విధానాలు, ఎంపిఓ 8వ సంపుటి గురించి రైతులకు వివరించారు. రైతు ఉత్పత్తిదారులకు ఆర్గానిక్ మరియు ఇండి గ్యాప్ సర్టిఫికేషన్ 50% రాయితీ ఎలాగో పొందవచ్చునని దానిపై తెలియజేశారు. అలాగే స్పైస్ బోర్డు ద్వారా రైతులు లభించే మిరియాలు మరియు పసుపు కోత తరువాత ప్రాసెసింగ్ చేసే యంత్రాల గురించి పూర్తి వివరాలను అందించారు. వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త జోగారావు మాట్లాడుతూ భూసార పరీక్షల యొక్క ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వి సి ఎస్ టాటా ట్రస్ట్ సక్సెస్ ఎక్సిక్యూటివ్ అప్పలరాజు, కోఆర్డినేటర్ వాసు, పసుపు పండించే రైతులు మరియు టాటా ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోక్సో చట్టం, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం




చింతపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల నందు పోక్సో చట్టం, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాడేరు నుండి వచ్చిన వన్ స్టాప్ సెంటర్ వర్కర్ సంధ్యారాణి, పారామెడికల్ కేస్ వర్కర్ విజయ కుమారి మాట్లాడుతూ ఫోక్సో చట్టం బాలవివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క విద్యార్థిని ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే బాల్యవివాహం వలన కలిగే అనర్థాలను గురించి వివరించారు. చిన్నారులు ఎదుర్కొంటున్న హింసాత్మక పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బాల్యవివాహాలు ఎక్కడ జరిగిన చైల్డ్ లైన్ నెంబర్ 1098కి సమాచారం అందించాలన్నారు. బాధితుల్లపై అవగాహన లేకుండానే బాల్యవివాహాలపై మొగ్గుచూపితే రాబోయే కాలంలో వివిధ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. గృహింస శారీరక మానసిక లైంగిక ఆర్థిక వేధింపులు, లైంగిక దాడులు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, బలవంతపు కూలి, వ్యభిచారం, బాలలపై లైంగిక దాడులు, కట్న వేధింపులు హింస ఆత్మహత్య ప్రేరణ వంటి సమయాల్లో 181 మహిళా హెల్ప్ లైన్, 100 పోలీస్ ఎమర్జెన్సీ, 112 నేషనల్ ఎమర్జెన్సీ, 1098 చైల్డ్ లైన్ నెంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్సై వెంకటేశ్వర రావు, మహిళా కానిస్టేబుల్ పుణ్య లక్ష్మి, వాసవ్య మహిళా మండలి కోఆర్డినేటర్ సుబ్బారావు, స్వర్ణ భారతి సన్యాసమ్మ చిన్నమ్మి పాల్గొన్నారు.

# ఎటపాక ఎన్టీఆర్ సెంటర్ గణపతి ఆలయం వద్ద దీపోత్సవం

ఎటపాక, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎటపాక గ్రామంలో ఎన్టీఆర్ సెంటర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆలయం వద్ద గురువారం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మహిళలందరూ గణపతి దేవుడ్ని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహిళలు అందరు కలిసి దీపాలను వెలిగించి భక్తి గీతాలు పాడారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకు రాజమార్గం ఆదికర్మయోగి : ఎంపీడీవో సిహెచ్. సీతామహాలక్ష్మి



చింతపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆది కర్మయోగి కార్యక్రమం భవిష్యత్తు తరాలకు రాజమార్గం కానున్నదని ఎంపీడీవో సిహెచ్ మహాలక్ష్మి అన్నారు. గురువారం మండలం లోని కిటుముల పంచాయతీ పకాబు గ్రామంలో నిర్వహించిన ఆది కర్మయోగి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు నేటి అవసరాలు సదుపాయాలు భవిష్యత్తు తరాల సదుపాయాల కల్పన కొరకు విజన్ 2047 ప్రణాళికను అనుసరించి ప్రతి పంచాయతీలో ప్రతి గ్రామంలో ఆది కర్మయోగి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయా పంచాయతీలలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ భవనాలు అవసరాలు భవిష్యత్తులో ఆనాటి జనాభాకు తగినట్లుగా ప్రజలకు ఏ ఏ అవసరాలు సదుపాయాలు కల్పించాలని దానిపై అన్ని శాఖల అధికారులు ఉద్యోగులతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రణాళిక బద్ధంగా గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆది కర్మయోగి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాన్ని నాలుగు రోజులపాటు క్షుణ్ణంగా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయితీల ప్రత్యేక అధికారులు ,సర్పంచులు, గ్రామస్తులు, పీసా కమిటీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు

# గణనాధుని దర్శించుకుని సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర దంపతులు

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 4ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లో మండల కేంద్రంలో హనుమాన్ యూత్ ఏర్పాటుచేసిన భారీ గణనాధుని అదేవిధంగా ఏనుగు రాయి పంచాయతీ సెల్లూమ్ గ్రామంలో ఏర్పాటుచేసిన గణనాథులను ప్రజల ఆహ్వానం మేరకు గురువారం ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మూర్తి దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రజల సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని ఆ గణనాథున్ని కోరుకున్నట్లు ఆమె తెలిపారు అనంతరం మండల కేంద్రంలో హనుమాన్ యూత్ ఏర్పాటుచేసిన గణనాధుని అణుపు శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆమె పాల్గొని వారితో పాటు సరదాగా సాంప్రదాయ దింసా కోలాటం వంటి నృత్యాలను చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు ఏనుగు రాయి సర్పంచ్ సిరగం. నరసింగరావు, ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జల్లిపల్లి. మూర్తి, బోరి బోరి దామోదరం, తో పాటు ఆయా పంచాయతీల ప్రజలు మండల వాసులు అధిక సంఖ్యలో పాల్గొని అణుపు కార్యక్రమాన్ని కన్నుల పండుగగా వీక్షించారు.

# పీఎం జన్మన్ గృహ నిర్మాణాల పరిశీలన : పిడి బాబు నాయక్



జి కే వీధి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నటువంటి పీఎం జన్ మాన్ గృహ నిర్మాణాలను గృహ నిర్మాణ శాఖ పీడి గురు వారం గూడెం కొత్త వీధి మండలంలో పలు గ్రామాలలో పర్యటించి పరిశీలించారు. దామనాపల్లి పంచాయతీ దేగల పాలెం గ్రామంలో నిర్మిస్తున్న గృహాలను పరిశీలించి అర్హత కలిగిన పి వి టి జి ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిడి సూచించారు. నిర్మాణాలు చేపట్టిన వెంటనే బిల్లులు పెట్టటం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు, చింతపల్లి గృహ నిర్మాణ శాఖ ఏఈ కె. రమణ బాబు వర్క్ ఇన్స్పెక్టర్ చిట్టి పడాల్, గ్రామ పెద్దలు సిందేరి కర్రయ్య, గెమ్మెలి నాగేశ్వరరావు, మర్రి గణేష్, పాంగి పరమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ బెర్రీ బోర్రర్ తెగులు గుర్తించడం ఎలా?

జీకే వీధి సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



జి కే వీధి మండలం, జర్రెల గ్రామం లో కాఫీ బెర్రీ బోర్రర్ (కాఫీ కాయ తొలుచు పురుగు) అవగాహన కార్యక్రమం కాఫీ రైతులతో జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, మండల హార్టికల్చర్ అధికారిని %ఖ%. అరుణకుమారి మాట్లాడుతూ, కాఫీ కాయలో లో గాని పండ్లలో గాని నల్లటి రంధ్రాలు కనిపిస్తే కాఫీ బెర్రీ బోర్రర్ తెగులు వ్యాప్తి చెందింది అని గుర్తించాలి, ఈ తెగులు కలిగించే కీటకాలు అదిక వేగంగా వ్యాప్తి చెందుతాయనీ అన్నారు, ఈ తెగులు మొదటి స్థాయిలోనే అదుపు చెయ్యక పోతే పెను ప్రమాదం సంభవిస్తుంది అన్నారు, కాఫీ తోటలలో కాయలు, పండ్లలో గాని నల్లని రంధ్రాలు కనిపిస్తే వెంటనే ఐటిడిఏ కాఫీ సిబ్బంది కి గాని లేదా కాఫీ బోర్డ్ సిబ్బందికి గాని తెలియ జెయ్యాలన్నారు, ఈ కార్యక్రమం లో కాఫీ ఆర్టికల్చర్ అధికారిని,%ఖ%.అరుణకుమారి ఎఫ్ సి చిన్నరావు, సి ఎల్ డబ్ల్యూ రాజరావు ,గంగరాజు , అశోక్ ,సత్యారావు మరియు కాఫీ రైతులు పాల్గొన్నారు.

# డ్యాన్స్...! అదుర్స్..!!
## అందరినీ ఆకట్టుకున్న అల్లూరి యూత్ డాన్స్ పోటీలు -జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన నృత్య కళాకారులు -డాన్స్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 4, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గణపతి నవరాత్రుల పురస్కరించుకుని అల్లూరి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాన్స్ పోటీలు అందరిని ఆకట్టుకున్నాయి. అల్లూరి జిల్లా నలుమూలల నుండే కాకుండా ఒడిస్సా రాష్ట్రం నుంచి సైతం నృత్య కళాకారులతోపాటు పలువురు డాన్సర్స్ తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన డ్యాన్స్ పోటీలు ఆద్యంతం వినోదాత్మకంగా సాగాయి. మండల కేంద్రం ముంచంగిపుట్టు ప్రధాన కూడలిలో వెలసిన గణనాధుని శరన్నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా అల్లూరి యూత్ ఆధ్వర్యాన స్థానిక మండల పరిషత్ ఆవరణలో ఈ పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. జిల్లా నలుమూలు నుంచి పెద్ద ఎత్తున నృత్య కళాకారులు హాజరయ్యారు.తమ హావభావ ప్రదర్శనలతో ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.తాము సైతం అన్నట్టుగా చిన్నారులు సైతం తమ ప్రతిభను కనబరిచి అలరించారు .సీనియర్స్ విభాగం లో పాడేరు కు చెందిన దేవిడ్ బృందం అత్యుత్తమ ప్రతిభ తో ప్రధమ స్థానాన్ని కైవసం చేసుకుంది.జోలాపుట్టుకు చెందిన ఎస్కే గ్రూపు ఉత్కంఠ పోరులో ద్వితీయ స్థానానికే పరిమితమైంది. మండల కేంద్రం ముంచంగిపుట్టు కు చెందిన షేక్ రెహమాన్ ( చంటి) కూడా ఉత్తమ పెర్ఫార్మెన్స్ తో డ్యాన్స్ ఇరగదీశాడు.తెల్లవారుజఝాము వరకు ఈ పోటీలు కొనసాగాయి.సీనియర్స్ సింగిల్ విభాగం నుంచి శివాజీ ( పాడేరు పుష్పా) అత్యుత్తమ ప్రతిభ తో విజేతగా నిలిచాడు.మౌళి ( చింతపల్లి) ,జై ( కొత్తూరు) లు ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు.జూనియర్స్ సింగిల్స్ లో ముంచంగిపుట్టు ఒకటి, రెండు స్థానాలను చేజిక్కించుకుంది.శరణ్య, పాంగిస్మైలీలు తమ హావభావ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.పెదబయలుకు చెందిన నిత్య థర్డ్ ప్రైజ్ విన్నర్ గా నిలిచింది.జూనియర్స్ గ్రూప్ నుంచి ముంచంగిపుట్టు కు చెందిన మఠం హర్షిణి,లిటిల్ బట్టర్ ఫ్లైస్ ( హనుమాన్ యూత్) పిల్లలు విజయం సాధించారు. కార్యక్రమం అనంతరం వినాయక మందిరం నిర్మాణానికి అహర్నిశల కృషిచేసిన మీగడ. శంకర్రావు, అప్పుల బత్తుల. బుల్లి లను దుస్సాలువాలు మెమొంటాలతో సత్కరించారు. గణేష్ శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న అల్లూరి యూత్ సభ్యులు సర్ని. సురేష్, గంపరాయి ఉదయ్ కుమార్, సమరెడ్డి గణపతిరాజు, గంపరాయి కృష్ణ, అడికటియ. కిరణ్, పొడుగు మురళి, దుప్పాటి శివ, శ్రీను, అప్పల బత్తుల వరాహ చారి, గణేష్, గంపరాయి చంటి తదితర యూత్ సభ్యులను పలువురు ప్రశంసించారు.

# రైతు సేవ కేంద్రాల వద్దకు యూరియా సరఫరా : వ్యవసాయ అధికారి డి.గిరిబాబు

జీ.కే వీధి,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని రైతులకు యూరియా పంపిణీ కోసం మండల వ్యవసాయ కేంద్రానికి 12 ఏంటీఎస్ యూరియా చేరిందని మండల వ్యవసాయ అధికారి గిరిబాబు తెలిపారు. 90 బస్తాలు జీ.కే వీధి రైతు సేవ కేంద్రంలో మరియు 177 బస్తాలు దారకొండ రైతు సేవ కేంద్రాల్లో స్టాక్ నిలువ చేయడం జరిగింది అన్నారు. వ్యవసాయ అధికారితో కలిసి యూరియా బస్తాలను ఎస్సై కే.సురేష్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో జీ.కే వీధి ఎస్సై కే.సురేష్,వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు పురస్కారాలను అందుకొనేది వీరే

రాజవొమ్మంగి, సెప్టెంబరు 04, ప్రభాతవార్త





శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు అందుకోనున్నట్లు మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణదొర తెలిపారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు యం. రాజ్ దినకర్, సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ కుంజం రాజా శాంతిపాప, కొమరాపురం యం.పిపి పాఠశాల ఉపాధ్యాయులు మఠం చంద్రశేఖర్ బాబు పురస్కారాలను అందుకోను న్నారు. మఠం శేఖర్ బాబు ఉపాధ్యాయులు గా 2003 సం. లో విధుల్లోకి చేరి మద్ది బందల, అమినాబాద్ కాలనీ, చికిలింత పాఠశాలల్లో పనిచేసి ప్రస్తుతం కొమరాపురం ఎంపిపి పాఠశాలలో పనిచేస్తున్నట్లు శేఖర్ బాబు తెలిపారు. మండల, డివిజన్ స్థాయిలో మూడుసార్లు బెస్ట్ టీచర్, బెస్ట్ ఎస్సీ ఆర్ పిలుగా పురస్కారాలను అందుకొన్నట్లు శేఖర్ బాబు అన్నారు. ప్రస్తుతం స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ, డి.ఆర్పి గా పనిచేస్తున్నానని శేఖర్ బాబు వెల్లడించారు. సింగంపల్లి ఉపాధ్యాయులు కె. రాజా శాంతి పాప ప్రభాతవార్తతో మాట్లాడుతూ 38 సం.గా విద్యాబోధన చేస్తున్నానని అన్నారు. చింతూరు, రంపచోడవరం డివిజన్లలో కలిపి నాలుగు సార్లు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందుకోవడం జరిగిందన్నారు. పెద మల్లాపురం, అడ్డతీగల, కొట్టం పాలెం, వి.ఆర్ పురం మండలం సోమన్నగూడెం, వాతంగి, రేవటి పాలెం, సంజీవనగరం, అప్పలరాజు పేట, కోటనందూరు మండలం చాకిరేవుల పాఠశాలల్లో విద్యా బోధన చేసినట్లు శాంతిపాప తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలను అందుకోనున్న ముగ్గురు ఉపాధ్యాయులకు యు.టి. ఎఫ్ అధ్యక్షులు పరిశిక సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కానెం శ్రీనివాస్, మిరియాల రమేష్ బాబు, పొట్టబోయిన రమణ, దాసరి పైడిమల్లి పలువురు అభినందనలు తెలిపారు.

# ఏలేశ్వరం.. లోదొడ్డి బస్సు సర్వీసుపై ఎమ్మెల్యేకు మహిళలు విన్నపం
## జె.అన్నవరం.. ఏలేశ్వరం రహదారి సమస్య



రాజవొమ్మంగి, సెప్టెంబరు 04, ప్రభాతవార్త

ఏలేశ్వరం నుండి పులిగోగులపాడు మీదుగా లోదొడ్డి నుండి జడ్డంగి మీదుగా ఏలేశ్వరం వరకూ బస్సు సర్వీసు నడిపేలా చూడాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవికి చికిలింత పంచాయితీ వార్డు మెంబర్ దబ్బా సునీత, మహిళలు కోరారు. జడ్డంగి అన్నవరం నుండి రమణయ్య పేట గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రహదారి గోతులు మాయంగా మారిందని ఎమ్మెల్యేకు సమస్యను విన్నవించినట్లు సునీత వెల్లడించారు. మారేడుబాక, వంచంగి, చికిలింత, వాతంగి, లోదొడ్డి, అమినాబాద్ పంచాయితీల మహిళలు పాల్గొన్నారు.

# మొక్కలు పెంపకం ద్వారా ఆర్థికాభివృద్ధి చెందాలి : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 04, ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకం ద్వారా ఇచ్చిన కొబ్బరి మొక్కలను సంరక్షణ చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని దూసరపాము గ్రామానికి చెందిన రైతు తూము రాంబాబుకు సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతు రాంబాబు పంపిణీ చేసిన కొబ్బరి మొక్కలను ప్రోగ్రాం ఆఫీసర్,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి లోకుల యాదగిరేశ్వరరావు గురువారం పరిశీలించారు. కొబ్బరి మొక్కలను చక్కగా చూసుకోవాలని, తద్వారా ఆర్థికాభివృద్ధి పొందాలన్నారు. పంపిణీ చేసిన మొక్కలు నాణ్యతపై ఆరా తీశారు. పంపిణీ చేసిన కొబ్బరి మొక్కలు పట్ల రైతు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ వీరబాబు, రైతు రాంబాబు పాల్గొన్నారు

# ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన రోడ్డుకు..గిరిజనుల శ్రమదానం
## రోడ్డుకై ఎదురుచూసి విసిగిపోయిన గిరిజనం -పర్యాటకాభివృద్ధిపైనా దృష్టి సారించని యంత్రాంగం -నరకం చూపిస్తున్న రోడ్లు, కాలిబాటలోనే ప్రయాణం సాగిస్తున్న సందర్శకులు



చింతపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, చెరువులవేనం ప్రాంతం చూపరుల్ని కట్టిపడేస్తుంది. మంచు మేఘాలు అబ్బుర పరుస్తుంటాయి. అలాంటి చోట పర్యాటకాభివృద్ధిపై యంత్రాంగం దృష్టి సారించడం లేదు. సాక్ష్యాత్తూ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేసిన రోడ్డుకు కూడా ఇక్కడ మోక్షం కలగలేదు. ఆదివాసీలు తామెదుర్కొంటున్న సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం లేదు. దీంతో బండరాళ్లు తొలగించి, గోతులు పూడ్చుతూ కి.మీ మేర శ్రమదానంతోనే గిరిజనులు రోడ్డు బాగు చేసుకున్నారు. ఈ పర్యాటక గ్రామంలో 30పీవీటీజీ కుటుంబాలున్నాయి. వర్షాలొస్తే కొండచరియలు విరిగి పడతాయి. దీంతో ఎప్పటి కప్పుడు గిరిజనులే రోడ్డు పనుల్ని శ్రమదానంతో చేసుకుంటారు. 'మిషన్ కనెక్ట్' పేరిట పాడేరులో ఈ పథకాన్ని భీమనాపల్లి నుంచి మూడు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.80లక్షల వ్యయంతో అప్పటి కలెక్టర్ మల్లికార్జున ఆదేశించారు. అయితే కల్వర్ట్ నిర్మించకుండా కేవలం ఫార్మేషన్ పనులే చేసి మధ్యలో కాంట్రాక్టర్ పనుల్ని ఆపేశాడు. అదేమంటే అటవీ అనుమతులు రావాలంటూ అధికారులు ఆదేశించారన్నారు. దీంతో గ్రామస్తులు కలెక్టర్ను ఆశ్రయించారు. కొత్తగా రోడ్డు వేయాలంటూ రూ.2.40కోట్ల నిధుల్ని మంజూరు చేశారు. దీంతో గత ఏప్రిల్లో డుంబ్రిగుడ మండలం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పనులకు శంకుస్థాపన చేశారు. నెలలు గడుస్తున్నప్పటికీ, ఇప్పటికీ పనులు మొదలెట్టలేదు. ఇదిలా ఉంటే రోడ్డు పనుల ప్రారంభానికి అటవీ అధికారులకు నివేదించానమని, పనుల ప్రారంభానికి కాంట్రాక్టర్ కూడా సిద్ధంగా ఉన్నాడని అధికారులు చెబుతున్నారు. దీంతో గిరిజనులే శ్రమదానంతో తాత్కాలిక రోడ్డు పనులు చేపట్టాల్సి వచ్చింది. తొందర్లోనే అనుమతులు రాకపోతే కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహిస్తామంటూ గ్రామస్తులు పాంగి చంటిబాబు, పాంగి నాగేశ్వరరావు, పాంగి నాగరాజు, పాంగి సత్తిబాబు, మర్రి సుందర్రావు, కామేశ్వరరావు, మర్రి నాగేంద్ర, పాంగి బుజ్జి తదితరులు డిమాండ్ చేశారు.

# జలజీవన్ మిషన్ ట్యాంకు పరిరక్షణకు ప్రత్యేక నీటి సంఘాలు

జీ.కే వీధి సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన నీటి ట్యాంకుల పరిరక్షణ కొరకు ప్రత్యేక నీటి సంఘం ద్వారా 15 మంది సభ్యులను ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా సంకాడ గ్రామ పంచాయతీకి చెందిన ఎర్నాపల్లి గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా నిర్మించిన నీటి ట్యాంకు సమస్యలు తలెత్తినప్పుడు మరమ్మత్తులు కొరకు ఇంటి నుండి రూపాయి చొప్పున ఈ కమిటీ వసూలు చేసి నీటి ట్యాంక్ పరిశుభ్రత ఎటువంటి మరమ్మత్తులైన ఈ కమిటీ ద్వారా పరిరక్షించాలని ఉద్దేశంతో గ్రామపంచాయతీ నీటి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని పంచాయతీ కార్యదర్శి జ్యోతి రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకాడ సర్పంచ్ నాగులమ్మ కూటమి నాయకులు నాగేంద్ర చంటిబాబు,సడ్డా బుజ్జిపడాల్, మొట్టడం లక్ష్మణరావు, మాజీ ఎంపీటీసీ గ్రామ పెద్దలు, అంగన్వాడి టీచర్, ఆయాలు వార్డు నంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు...

ఎటపాక, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



మండల పరిధిలోని నందిగామ పాడు గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు గురువారం ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థిని విద్యార్థులు చాలా చురుకుగా అన్ని పాఠ్య పుస్తకాలలో పోటీపడి బోధించడం జరిగింది. అనంతరం పాఠశాల తాత్కాలిక ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో అనేక వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రదమైందని అటువంటి వృత్తి పట్ల మీకున్న ఆసక్తిని అభినందిస్తున్నానని అలాగే విద్య మాత్రమే వ్యక్తి యొక్క స్థాయిని స్థానాన్ని రెండింటిని మారుస్తుంది అని అన్నారు. అనంతరం వారి యొక్క ప్రతిభను ను గుర్తించి బహుమతులు ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మహేష్, సిరమయ్య, వెంకన్న బాబు, సంకురమ్మ, రామకృష్ణ వ్యాయామ ఉపాధ్యాయులు నూపా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విశేష పుష్ప అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన స్వయంభూ



చోడవరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:

చోడవరంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్తానిక స్వయంభూ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో 9వ రోజు గురువారం స్వామి వారు విశేష పుష్ప అలంకరణలో కార్యసిద్ధి గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి రోజు స్వామి వారు రోజుకోవర్ణంలో భక్తులకు దర్శనమిస్తారు.

## ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు...



ఎలమంచిలి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

పట్టణంలోనే శాఖా గ్రంధాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధులు యొక్క 10 చిత్రపటాలను గ్రంథాలయ అధికారి వి ఆనంద్ కు పట్టణ సేవా సంఘం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లా వెంకట్రావు (రిటైర్డ్ మాస్టారు) రంగా చిన వెంకటస్వామి, సత్యనారాయణ, ఎలమంచిలి అప్పారావు, కోన శంకర్రావు, ఆడారి పూరి జగన్నాథం, మీ పాపారావు ,సోమయాజులు ,సన్ని బాబు, లక్ష్మణరావు, నరసింహమూర్తి అప్పారావు, దుర్గారావు 1990 పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 17న విశ్వకర్మ జయంతి సందర్భంగా వృత్తి పనుల వారిని సత్కరించాలి : ఆడారి గంగాధర్



ఎలమంచిలి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

ఈ నెల 17 న విశ్వకర్మ జయంతి పురస్కరించుకుని,వృతి పనులవారిని సత్కరించాలని సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్ అన్నారు.గురువారం ఎలమంచిలి మండల జట్టు సమావేశంలో పాల్గొన్న గంగాధర్ మాట్లాడుతూ విశ్వకర్మ దేవతల ఆయుధాలు,భావన ప్రాకారాలు, వాహనాలు చేసిన మహాత్ముడు కావడంతో విశ్వకర్మ జయంతి వృత్తుపనుల వారిని కలుపుకొని ఈ జయంతి వేడుకలు జరుపుకోవాలన్నారు. ఈనెల పౌర్ణమి రోజు గ్రహణం కావడంతో, 6 వ తేదీన దేవాలయాల్లో పౌర్ణమి ముందురోజే హారతి కార్యక్రమం ధార్మికజట్టు ఆధ్వర్యంలో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాలు నిర్వహణకు 6 నుండి 10 వ తేదీ వరకు గ్రామస్థాయి ధార్మికజట్ల సమావేశాలు నిర్వహించే బాధ్యత మండల జట్లువారే తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజాన సత్య నారాయణ, మహిళా కన్వీనర్ బనీకల సత్యవతి సహ కన్వీనర్లు మల్లికార్జునరావు, నర్సింగరావు, వరలక్ష్మి, మండల సభలు, సత్యనారాయణ, సతీష్, నూకరత్నం, ధర్మప్రచారక్ అమ్మెరియ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకు సందుల్లో భవన నిర్మాణాలు...

**ట్రాక్టర్ కాలువలోకి జారడంతో తృటిలో తప్పిన ప్రమాదం..**



ఎలమంచిలి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని టౌన్ ప్లానింగ్ అధికారులు నూతన భవన నిర్మాణాలను సంబంధించి ప్లాన్లను మంజూరు చేసేటప్పుడు నిర్మాణం చేయాలను కుంటున్న ప్రాంతానికి భవన నిర్మాణ సామాగ్రి వెళ్తుందా లేదా అన్నది చూడకుండా ప్లాన్లు అప్రూవల్ చేయడంతో భవన నిర్మాణదారులు చిన్న సందులో కూడా నిర్మాణాలు చేపట్టడంతో భవన నిర్మాణానికి సంబంధించిన ఇటుకల ట్రాక్టర్ కాలువలోకి జారడంతో భారీ ప్రమాదమే తప్పింది. ఇకనైనా నిర్మాణదారులు భవన నిర్మాణ సామాగ్రిని చేరవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకునే విధంగా టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని పలువురు కోరుతున్నారు.

## కోర్టు రోడ్డు సెంటర్లో వినాయకుని మండపం వద్ద భారీ అన్న సమరాధన

ఎలమంచిలి సెప్టెంబర్ 04 ప్రభాతవార్త:



పట్టణములోని కోర్టు రోడ్డు సెంటర్లో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద భారీ అన్న సమరాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొని వినాయకుని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, గొలుసు పూడి బుజ్జి, గిన్ని వరహాల రెడ్డి, రమేష్, అంగా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో దండిగా యూరియా

ఎలమంచిలి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:



మండలంలో యూరియా కొరత లేదు అని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు రైతులు యూరియా కొరకు ఇబ్బంది పడకూడదు అని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు మాట్లాడుతూ మండలములో 5330 ఎకరాల వరి విస్తీర్ణం గాను ఇప్పటికి 3100 ఎకరాలు సాగు అవ్వగా ఇప్పటికీ 283 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు ఇవ్వడం జరిగింది అని అన్నారు .అన్ని రైతు సేవ కేంద్రములతో పాటు లక్కవరం సొసైటీ కి యూరియా ఇండెంట్ పెట్టడం జరిగింది అని, మొదట విడత గా వరి పంట కి ప్రాధాన్యం ఇస్తూ తరవాత పశుగ్రాసం , ఉద్యాన పంటలకు వేసుకో వలసింది గా రైతులను ఉద్దేశించి మాట్లాడారు.యూరియా ప్రస్తుతం 30 మెట్రిక్ టన్నులు ఎలమంచిలి, లైన్ కొత్తూరు , షేకీల పాలెం, పులపర్తి గ్రామాలలో అందుబాటులో ఉంది అని తెలిపారు ,అవసరం ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాల్సింది గా కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరహాలు, ఎంపిడిఓ కొండలరావు , రూరల్ ఎస్సై ఉపేంద్ర పాల్గొన్నారు.

## చెక్కతో దార్ల రవి ప్రతిభ.!




(నక్కపల్లి, ప్రభాతవార్త)

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండలంలోని చిన్న దొడ్డ గళ్ళు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి ఉపాధ్యాయుడు.. విద్యార్థికి బోధిస్తున్న చిత్రాన్ని చెక్కపై చెక్కి అమర్చాడు.! ఇదే కాకుండా సుద్ద ముక్కపై పెన్సిల్ ఆకారంతో టీచర్ అనే పదాన్ని చెక్కాడు. ఇవి తయారు చేయడానికి రెండు గంటల సమయం పట్టిందని దార్ల రవి స్థానిక విలేకరులకు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వీటిని తయారు చేయడం జరిగిందని ,ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ "దొర"

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



మండలంలోని చినదొడ్డి గల్లు పాఠశాలను మండల అదనపు విద్యాశాఖాధికారి నాగన్నదొర ఆకస్మికంగా సందర్శిం చారు.వివిధ అంశాలను పరిశీ లించారు. ముందుగా ప్రార్ధనా సమయానికే పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయుల హాజరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తెలుగు, గణితం పై 5 వ తరగతి విద్యార్థులను పరీక్షించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజనం నిర్వాహకులతో మాట్లాడి రుచికరమైన విధంగా విద్యార్థులకు వండి పెట్టాలని , విద్యార్థులకు వడ్డించేముందు ఉపాధ్యాయులు ఒకసారి రుచి చూసి టేస్టింగ్ రిజిష్టరులో నమోదు చేయాలన్నారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న అంశాలపై తరగతులవారీగా ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు చదవడం,రాయడంతో పాటు గణితంలో ప్రాథమిక అంశాలు వచ్చేలా చూడాలని, విద్యార్థుల కు చిన్నవయస్సునుండే పోటీపరీక్షలకు తయారుచేసేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు.మారుతున్న ఆధునిక ,డిజిటల్ సాంకేతిక విద్యావిధానాన్ని అందిపుచ్చుకోవాలని నాగన్నదొర తెలిపారు.మండలంలో అన్ని పాఠశాలలను తప్పనిసరిగా సందర్శిస్తానని, విద్యార్థులకు మంచి విద్యను అందించే ఉపాధ్యాయులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఆర్ "మన్మధరావు".. రిజిస్ట్రేషన్ స్లాట్‌లు పెంచాలని పలువురు వినతి!



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని గురువారం ఉదయం జిల్లా రిజిస్టర్ మన్మధరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయానికి వచ్చిన ఆయన కార్యాలయ పరిసరాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ వినియోగదారులతో రిజిస్ట్రేషన్ సేవల విషయమై అడిగి తెలుసుకున్నారు. సబ్ రిజిస్టర్ చెన్నా నర్సింహ మూర్తి, సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో అత్యధికంగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చే సబ రిజిస్టర్ కార్యాలయంలో నక్కపల్లి ఒకటని అన్నారు. ఈ మేరకు జిల్లా రిజిస్టర్ మన్మధరావును నక్కపల్లి కి చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తోపాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి ప్రతిరోజు నక్కపల్లి పరిధిలో 39 స్లాట్లు మాత్రమే ఉండగా ప్రతి రోజు అధికంగా రిజిస్ట్రేషన్లు ఉండడం వలన స్లాట్లు దొరక్క నానా అవస్థలు పడుతున్నారని, దూరప్రాంతాలు వస్తున్న వారు మరుసటి రోజు వరకు ఉండిపోవాల్సి వస్తుందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా రిజిస్టర్ మన్మధరావుకు అందజేశారు. ప్రతిరోజు రిజిస్టర్ను పరిశీలించి అవసరమైన మేరకు స్లాట్లు పెంచే విధంగా చర్యలు తీసుకుంటానని, వినియోగదారులకు హామీ ఇచ్చారు. ఈ మేరకు పలువురు వినియోగదారులు జిల్లా రిజిస్టర్ ను కలిసి పై సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నానాజీ తో పాటు జిల్లా రిజిస్టర్ ను కలిసిన వారిలో వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు లు పరిస్థితులను తెలియజేశారు. ఈ మేరకు కార్యాలయానికి వచ్చిన జిల్లా రిజిస్టర్‌ను సీనియర్ అసిస్టెంట్ సిలార్ తో పాటు సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్ల సంఘం రాష్ట్ర నాయకులు డివిఎస్ మురళీకృష్ణ ,కృష్ణమూర్తి, నవర రమణాచార్యులు, శివ, వేంపాడు శ్రీనివాసరావు, డిఎంపి కుమార్,ముద్దా బాబ్జి, వెంకట్, రాజు, నూకరాజు తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా గురుపూజోత్సవం.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని ముందు రోజు మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో అట్టహాసంగా విద్యార్థులు నడుమ వేడుకలను ఘనంగా నిర్వహించారు.హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి వేదమంత్రోచ్చారణల నడుమ జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం సాధారణ ఉపాధ్యాయుడిగా జీవితం ప్రారంభించి భారతదేశంలో అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని అలంకరించి భారత దేశ ప్రజలకు యావత్ ఉపాధ్యాయ లోకమునకు ఆయన అందించిన సేవలను వారు కొనియాడారు. భారత దేశము గర్వించదగ్గ మహా మహోపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణ అని కొనియాడారు. అనంతరం సమాజంలో గురువుకు సముచితమైన స్థానము ఉందని ప్రతి ఒక్కరూ గురువులను గౌరవించాలని భక్తి భావం కలిగి ఉండాలని హెచ్ ఎం జయ శ్రీ తెలిపారు. ప్రాచీన కాలంలో గురు శిష్య సంబంధం ఎలా ఉండేదో పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎన్ వి ఎస్ ఆచార్యులు , ఉపాధ్యాయులు తెలియజేశారు. దీనిలో భాగంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విశేషమైన సేవలందిస్తున్న హెచ్‌ఎం జయశ్రీ, పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఏ వి ఎల్ ఎన్ కుమారి లను ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ఘనంగా సత్కరించారు. మండలంలోని పలు ఉన్నత ఎలిమెంటరీ పాఠశాలలో గురుపూజోత్సవాన్ని ఘనంగా ఉపాధ్యాయులు నిర్వహించి పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు, ఎస్ .పాల్గురావు పద్మావతి, రమేష్ బాబు, నాగేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు.

## అన్నసమారాధనలో పాల్గొన్న జిల్లా ఎస్పీ



అనకాపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త :

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిబ్బందితో కలిసి అన్న సమారాధనలో పాల్గొని, స్వయంగా వడ్డించడం ద్వారా సిబ్బందిలో సాన్నిహిత్యం పెంపొందించారు.ఈ సందర్భంగా ఏవో సి.హెచ్.తిలక్ బాబు మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా విచ్చేసి పూజలో పాల్గొనడం, సిబ్బందికోసం అన్నసమారాధన ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, మన్మధరావు ఎస్.బి., డీసీఆర్బీ, పోలీస్ కంట్రోల్ రూం, ఐటీ కోర్ టీం సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సూపరింటెండెంట్లు ప్రతాప్ శేషయ్య, గిరి, కార్యాలయ యూనియన్ ప్రెసిడెంట్ అప్పలరాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామాలుగా తయారీ కావాలి: ఎంపీడీవో "దెందుకూరి"

(నక్కపల్లి, ప్రభాతవార్త)



పాయకరావుపేట నియోజకవర్గం లో అన్ని గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారీ కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అది ప్రధానంగా సిఆర్పిలు పైన ఉందని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు అన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక ఎల్ టి సి నందు ఒకరోజు సీఆర్పీలు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ముందుగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని సిఆర్పి లకు కేటాయించిన వెయ్యి గృహాల నుంచి తడి పొడి చెత్త సేకరించే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. శిక్షణ పొందిన సిఆర్పిలు అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, అందుకు మీకు తోడ్పాటు అందిస్తామని వారికి భరోసా కల్పించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, పంచాయతీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, శిక్షణ నిపుణులు మజ్జి శ్రీనివాసరావు, చిన్నం నాయుడు, నర్సింగరావు, నక్కపల్లి ఇన్చార్జి కార్యదర్శి సిబ్బంది ఉన్నారు.

## రైతుల సమస్యలను అధికారులు దృష్టికి.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని దేవవరం శివారు చిన్న రాంబద్రపురం గ్రామం వద్ద పోలవరం కాలువ కారణంగా గెడ్డ లు ద్వారా వచ్చే నీరు పొలాలకు రాకపోవడం వల్ల ఎండిపోతున్న పొలాలు పరిస్థితులను పోలవరం కాల్వకు సంబంధించిన అధికారులకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో సర్పంచ్ గొర్ల నరసింహమూర్తి, మాజీ ఎంపీటీసీ దండు బలరామరాజు, ఉప సర్పంచ్ చంటి రాజు తదితరులు కలసి పరిస్థితులను నేరుగా పొలాల వద్దకు తీసుకెళ్ళ వివరించారు. స్పందించిన అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

## నేత్రదానానికి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి.



అగనంపూడి ప్రభాత వార్త.

నేత్రదానానికి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అగనంపూడి ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ హరికృష్ణ అన్నారు. 40 నేత్రదాన వారోత్సవాలు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సంరక్షణ, నేత్రదానంపై రోగులకు వాటిపై అవగాహన కల్పించారు. నేత్రదానం ద్వారా అందుత్వాన్ని జయించి వచ్చినారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యరాలు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్లు, రోజా, లలిత. రేష్మ, నర్సింగ్ సూపర్డెంట్ హేమలక్ష్మి. నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవర నూకరాజు శర్మ ను సత్కరించిన కాలనీవాసులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



సంఘ సేవకులు నవర నూకరాజు శర్మను నక్కపల్లి పట్నంలోని నందమూరి తారక రామారావు కాలనీకి సంబంధించిన మహిళలు ఘనంగా సత్కరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయన అందించిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరలక్ష్మి ,అల్లాడ కొండబాబు ,తాతారావు, సన్యాసిరావు తో పాటు పలువురున్నారు.

## బాధితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లి శెట్టిబలిజ పేటలో ఇటీవల వినాయక మంటపం వద్ద లైటింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన మండలంలోని కాగిత గ్రామానికి చెందిన విజయ్ కుమార్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ చేతుల మీదుగా శెట్టిబలిజపేట సిద్ధివినాయక ఉత్సవ కమిటీ వారి కుటుంబాన్ని పరామర్శించి 60000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కాలనీ పెద్దలతో పాటు సర్పంచ్ పోతంశెట్టి రాజేష్, డైరెక్టర్ గణేష్, పోతంశెట్టి బాబ్జి, లతోపాటు పలువురు సమక్షంలో నానాజీ అందజేశారు.

## భారీ అన్న సమారాధన



(నక్కపల్లి, ప్రభాతవార్త)

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కొత్తపేటలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఉత్సవ కమిటీ భారీగా ఏర్పాట్లు చేసింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు దగ్గరుండి అడుగుతున్నాడు ప్రసాదం అందజేశారు.

## వినాయక అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కరణం ధర్మశ్రీ, ఎంపీపీ బోదుపు గోవింద్

ఎలమంచిలి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:



పట్టణములోని నెహ్రూ నగర్ ఎస్సీ కాలనీలో వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మాజీ వీపు కరణం ధర్మశ్రీ వినాయకుని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవిందు, మున్సిపాలిటీ వైఎస్ఆర్పి పార్టీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త, కో ఆప్షన్ సభ్యులు దూది నరసింహమూర్తి, కౌన్సిలర్ సంతోష్, గణేష్, గోపాన శివ, చంటి, ఈశ్వరరావు, నరసింహారావు, కార్యకర్తలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత అధ్యక్షులు ప్రగడ నాగేశ్వరరావు



ఎలమంచిలి ,సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన సందర్భంగా మాజీ సర్పంచ్ తెలుగు యువత అధ్యక్షులు ప్రగడ నాగేశ్వరరావు అయ్యన్నపాత్రుడికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఎలమంచిలి క్లస్టర్ ఇంచార్జ్ బోద్దపు శ్రీనివాసరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నమ్మి రమణ పాల్గొన్నారు.

## జన్నవరం పిఎసిఎస్ అధ్యక్షునిగా గౌరీ శంకర్

చోడవరం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త



చోడవరం మండలం జన్నవరం సహకార సంఘ అధ్యక్షులుగా మజ్జి గౌరీశంకర్ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు అధ్యక్షుడు గౌరీ శంకర్ను డైరెక్టర్లను ఘనంగా సన్మానిం చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ పెదబాబు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సిరపరపు రమేష్, చోడవరం సొసైటీ అధ్యక్షులు గూనూరు మూలునాయుడు, బెన్నువోలు గ్రామ అధ్యక్షులు మజ్జి జనార్ధన్, జన్నవరం మండల నాయకులు కోసం నరసింగరావు, గ్రామ అధ్యక్షులు సాలపు శ్రీను తదితరులు గౌరీశంకర్కు సాలువ కప్పి సత్కరించి అభినందించారు.

## చోడవరంలో గిడుగు జయంతి వేడుకలు



చోడవరం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:

గిడుగు వేంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని చోడవరం శాఖా గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు. విద్యార్థినీ, విద్యార్థులకు పద్య పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు ప్రాత రాజశేఖర్ , తెలుగు ఉపాధ్యాయులు రామయ్య రెడ్డి అలాగే గ్రంథాలయ అధికారిణి ఎంఎస్ఎల్.జోగేశ్వరి తదితరులు పాల్గొన్నారు. రాజు ఎడ్యుకేషన్ ట్రస్టు

అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రాత రాజశేఖర్ మాట్లాడుతూ వేమన, సుమతీ శతకాల పట్ల విద్యార్థులు మక్కువ ఏర్పరచుకోవాలని, వాటి వలన సమాజంలో నైతిక విలువలు, నిజాయితీ పెరుగుతాయని చెప్పారు.

## యూరియా పంపిణీ సక్రమంగా జరగాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త :

జిల్లాలో రైతులందరికీ యూరియా సక్రమంగా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. యూరియా సరఫరాపై దినపత్రికల్లో వచ్చిన వార్తలపై క్షేత్రస్థాయి విచారణ జరిపి నివేదిక అందజేయవలసిందిగా అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించినట్లు తెలిపారు. అధికారులు అందజేసిన నివేదిక ప్రకారం దేవరాపల్లి రైతు సేవా కేంద్రము దేవరాపల్లి-1 పరిదీలో వరి పంట వేసిన రైతుల జాబితాను తయారు చేసి సెప్టెంబరు 3వ తేదీన ఉ. 9.00 గంటల నుండి యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని రైతులందరికి తెలియచేయడం జరిగినదని, దీని ప్రకారము రైతు సేవా కేంద్రము దేవరాపల్లి-1 ఇంచార్జ్, ప్రక్క గ్రామ గ్రామ ఉద్యాన సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ మరియు ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్స్ సమక్షములో యూరియా సరఫరా మొదలుపెట్టగా రైతులందరు ఒక్కసారిగా వచ్చి గుమిగూడటంతో వారిని వరుసలలో నిలుచుండబెట్టి యూరియా పంపిణీ చేయటం వలన ఆలస్యం జరిగిందని, తప్ప ఎటువంటి గొడవలు జరగలేదని తెలిపారు. మొత్తము 267 మంది రైతులకు 267 బస్తాలు సరఫరా చేయడం జరిగిందని, చిన్నచిన్న కమతాలు (16 నుండి 25 సెంట్లు) కావడము వలన ఎక్కువమంది రైతులు రావడము జరిగిందని తెలిపారు. దేవరాపల్లి మండలములో 3424 హెక్టార్ల వరి సాధారణ విస్తీర్ణానికి గాను ఇప్పటి వరకు 3811 హెక్టారులలో వరి నాట్లు వేయడం జరిగినది. దీనికి సంబందించి, 486 మెట్రిక్ టన్నుల యూరియాను సొసైటీలు మరియు రైతు సేవా కేంద్రాలు ద్వారా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి నుండి 15 రోజులవరకు అన్నీ రైతు సేవా కేంద్రాలు ప్రతీ దినము తెరచి ఉంచాలని మరియు గ్రామ విఆర్ఒ, విఎఎ, మహిళా పోలీసు తప్పనిసరిగా సంబంధిత రైతు సేవా కేంద్రములో హాజరు కావాలని, యూరియా పంపిణీని సజావుగా చేయాలని అధికారులను ఆదేశించినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఎన్ఏడి పరిధిలో రేపు పవర్ కట్

మాధవధార, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం ఎన్ ఏ డి ఫీడర్,శాంతి నగర్ ఫీడర్ లో శనివారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు గురువారం తెలిపారు. దీంతో ఎన్ఏడి,గణేష్ నగర్,కరసా,గౌరి నగర్,శాంతి నగర్,అంబేద్కర్ నగర్,నేతాజీ నగర్,సంజీవయ్య కాలనీ పరిధిలో శనివారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## సింహాగిరిపై తిరువీధి మహోత్సవం



సింహాచలం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానంలో పవిత్రోత్సవాలులో భాగంగా ఆధ్యాత్మిక వాతా వరణం లో, విశేష భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ పవిత్రోత్సవాలు భక్తి పరవశంతో వైభవంగా ప్రారంభ మయ్యాయి. గురువారం పవిత్రోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ఆవాహనం, వేద మంత్రోచ్చా రణల నడుమ, నాదస్వర ఘోషల మధ్య శ్రీ స్వామివారి గ్రామ తిరువీధి మహోత్సవం ఘనంగా నిర్వహిం చారు.

## అనంతపద్మనాభస్వామి చతుర్దశికి ఏర్పాట్లు పూర్తి



పద్మనాభం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఈనెల ఆరువ తేదీన జరగనున్న అనంతపద్మనాభస్వామి చతుర్దశి వేడుకలకి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. ఉదయం ఆరు గంటలకి అనంతుని గిరి దిగువ బాగమన ఉన్న కుంతీమాధవస్వామి ఆలయం ప్రాంగ ణంలో ప్రారంభం కానున్న అనంతుని వ్రతాలను రెండు విడతలగా నిర్వహిస్తారని ఆలయ ఈ ఒ ఎస్ నానాజీబాబు అన్నారు. ఇప్పటికే కొండ మెట్లుకిరువైపుల ఉన్న తుప్పలను తొలగించి శుభ్రం చేసారు. అలాగే కొండపై ఉన్న ఆలయంలో స్వామివారి పూజలకి ఏర్పాట్లు పూర్తి చేశారు.

## రెడ్డిపల్లి వశిష్ట పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం




పద్మనాభం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త

మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న వశిష్ట పాఠశాలలో కరస్పాండెంటు రామకృష్ణ ఆధ్వర్యం లో గురువారం గురుపూజోత్సవ వేడుకలను విద్యా ర్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో గెలుపొందిన గరువులకి బహుమతులు వారు అందజేసారు. అలాగే విద్యార్థులు గురువులను సత్కరించి పాదాబివందనాలు చేసారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంటు రామకృష్ణను ఘనంగా సన్మానించారు.

## పాతకర్నవానిపాలెంలో ఘనంగా అన్నసమారాధన



గాజువాక,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త

గాజువాక పాతకర్ననిపాలెం సామాజిక భవనం వద్ద కేఎన్విపి యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరు గుతున్నాయి. అందులో భాగంగా భక్తులకు గురువారం అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథులు గా పాల్గొన్న బిజెపి నేత కర ణంరెడ్డి నర్సింగ రావు, జనసేన నేత కరణం కనకారావులు వారి చేతుల మీదుగా అన్న ప్రసాదం పంపిణీ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అన్ని ధానాల కన్నా మిన్న అన్న ధానం అని అన్నారు. పేదల ఆకలి తీర్చడానికి యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు సిరసపల్లి అప్పారావు, కరణంరెడ్డి.పవన్,మనోజ్, కరణం శ్రీను, సూర్యబాయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ అయినా సొత్తు రికవరీ

ఆరిలోవ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

గత నెల 25వ తేదీన ఓల్డ్ డైరీ ఫార్మ్ జాతీయ రహదారిలో ఆదర్శ నగర్ కు చెందిన వాకముడిలా కృష్ణవేణి అనే మహిళ ఉదయాన్నే 6 గంటలకు వాకింగ్ చేసుకుంటూ వెళుతుండగా మార్గమధ్యలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి మహిళా మెడలో ఉన్న బంగారు శతమానం కలిగిన బంగారు పుస్తుల తాడును లాక్కొని అక్కడనుండి పారిపోయారు. దీంతో ఆరిలోవ క్రైమ్ పోలీసులను బాధితురాలు ఆశ్రయిం చగా... ఫిర్యాదుదారుని నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నేరం జరిగిన చుట్టు ప్రక్కల ఏరియాలలో ఉన్న సిసి ఫుటేజ్ లను పరిశీలించి నేరస్తులను గుర్తించారు. చిన్న వాల్తేరు చెందిన యరమశెట్టి అవిక్ కుమార్ తో పాటు ఒక మైనర్ బాలురుని నేరస్తులుగా గుర్తించి అదుపులో తీసుకున్నారు. దొంగలించిన బంగారు పుస్తల తాడు అమ్మగా వచ్చిన నగదుతో కొనుగోలు చేసిన సెల్ ఫోన్లను క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిసిపి క్రైమ్స్ లత మాధురి ఆదేశాల మేరకు ద్వారకా సబ్ డివిజన్ క్రైమ్ సీఐ వి చక్రధర్ పర్యవేక్షణలో ఆరిలోవ ఎస్ ఐ హరికృష్ణ తన సిబ్బందితో బృందాలుగా ఏర్పడి చాకచక్యంగా నిందితుల్ని పట్టుకున్నందుకు పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగీచి అభినందనలు తెలియజేశారు.

## ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్‌గా రేఖా జ్యోతి




ఆరిలోవ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్‌గా ఆరిలోవ ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు రేఖా జ్యోతి కు నియమిం చారు. ఈ సందర్భంగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబును గురువారం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆమెకు సాలువా సత్కరించి పుష్పగుచ్చాం అందజేశారు. పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, 12వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, నల్లా ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ఫేక్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లో రూ.80 లక్షలు మోసం చేసిన ముగ్గురు అరెస్ట్



(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

ఫేక్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లో రూ.80 లక్షలు పైగా మోసం చేసిన, తెలంగాణ లోని కరీంనగర్‌కు చెందిన మ్యూల్ అకౌంటు హోల్డర్, అకౌంటు సప్లయిర్ అకౌంటు యూసర్ లను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ పోలీసులు అందించిన వివరాల మేరకు, ద్వారక నగర్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి వద్ద నుంచి ఇన్వెస్ట్మెంట్ పేరుతో వాట్సప్ లో పరిచయం పెంచుకుని సుమారు రూ.5.25 కోట్లను కరీంనగర్ కు చెందిన మ్యూల్ అకౌంటు హోల్డర్ వేణు, అకౌంటు సప్లయిర్ నర్మెట్ట జీవన, అకౌంటు యూసర్ దుర్గం గోపి కృష్ణలను సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. ముందుగా వీరు వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ నందు గ్రూప్స్ క్రియేట్ చేసి, అందులో పరిచయమైన వారితో ట్రేడింగ్ చేసి బ్రోకరేజ్ అప్లికేషన్ అయిన ఏంజెల్ బ్రోకింగ్, తదితర వాటిలోనే ఫోన్ నంబర్స్, ఇతర డాటా ని సంపాదించి గ్రూప్ లో యాడ్ చేస్తారు. ఎవరైతే ఆ గ్రూప్ లో నిజంగానే స్టాక్ లో లాబాలు వస్తున్నాయని నమ్మి రెస్పాండ్ అవుతారో వారికి లాబాలు ఆశ చూపిస్తూ స్టాక్ ను కొనే అమ్మే విదంగా ఫేక్ వెబ్సైట్ డిజైన్ చేస్తారు. బాధితుడుకి వాట్సాప్ లో తెలియకుండ ఒక గ్రూప్ లో యాడ్ అయిన తరువాత అందులో ఆ గ్రూప్ పేరు స్టాక్ పెట్టుబడి సలహాలు అని వుంటుందని ఆ గ్రూప్ లో సభ్యులను నమ్మిస్తారు. మొదటి గా అందులో స్టాక్ మార్కెట్లో ఎక్కడ కొనాలి అమ్మాలి అనే సలహాలు ఇస్తారు. ముఖ్యంగా ఇండియా లో స్టాక్ ఎక్స్చేంజి లో ట్రేడింగ్ చేసి తరువాత ఆ స్టాక్ లోయర్ సర్క్యూట్ అప్పర్ సర్క్యూట్లో ఉండడం వల్ల కొనలేని, అమ్మ లేని పరిస్థితి లో ఉందనే కాన్సెప్ట్ తో మోసగాళ్లు చెబుతారు. ఎవరైతే ఆ గ్రూప్ లో జరుగుతున్నవి గమనించి నిజంగానే స్టాక్ లో లాబాలు వస్తునాయని నమ్మి రెస్పాండ్ అవుతారో వాళ్ళకి మొదటి గా ఫారెన్ లో దీ-మ్యాట్ అకౌంట్ ఓపెన్ చేయాలి అని చెప్పి కొన్ని అక్కౌంట్స్ ని చూపిస్తారు. ఇండియాలో స్టాక్ కొనాలి అంటే అమౌంట్ డాలర్స్ రూపంలో ఉండాలని తాము పంపిన అకౌంటు లో డబ్బులు వేయాలని ఇండియాలో స్టాక్స్ కొనవచ్చని చెపుతారు. అప్పుడు బాధితుడుకి వారు ఇచ్చిన అకౌంటులోకి డబ్బులు పంపి ప్రాక్సి వెబ్సైట్ ద్వారా స్టోక్స్, ఇనిషియాల్ పబ్లిక్ ఆఫరింగ్ డీటైల్స్ ఉంటాయని చెపుతారు. అయితే ప్రాక్సీ వెబ్సైట్ లో చూడగా జెన్యూన్ గా ఉందని నమ్మించి డబ్బులు వేయించి మోసం చేస్తారు. పై విధంగా బాధితుడు సైబర్ మోసగాళ్ళ చేతిలో నగదు వేసి మోసపోయాడు. సైబర్ క్రైమ్ పోలీసులు కరీంనగర్, తెలంగాణ స్టేట్ కి ఒక టీం వెళ్లి నిందితులను ఎట్టకేలకు పట్టుకున్నారు. బ్యాంక్ ఖాతాలు మూడవ వ్యక్తులకు ఇవ్వడం, నకిలీ డాక్యుమెంట్లు తయారు చేయడం, అవి సైబర్ మోసాల్లో ఉపయోగించబడటం భారతీయ న్యాయవ్యవస్థ ప్రకారం తీవ్ర నేరాలని కాబట్టి ఆధార్, బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని ఇలాంటి మోసాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియ జేయాలని పోలీసులు కోరారు.

## కురసాల కన్నబాబు కుటుంబానికి ప్రగాఢ సంతాపం



గాజువాక,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు కుటుంబాన్ని ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ 87 వార్డు వడ్లపూడి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గురువారం పరామర్శించారు. కాకినాడలో జరిగిన సంతాప సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో కురసాల కన్నబాబు పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశామని తెలిపారు. మాజీ మంత్రిగుడివాడ అమర్నాథ్, మాజీ డిప్యూటీ సీఎం వంగ గీత, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య, కర్ణం ధర్మ శ్రీ, 87వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రగఢ వేణుబాబు, ఇల్లపు రాము, కర్రి నాగేశ్వరావు, అముజుల వెంకటరావు, పైల శ్రీనివాసురావు, గండి రవి కుమార్, గంట్ల శ్రీను వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ నగర్ భారీ అన్న సమారాధనలు



మధురవాడ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

వినాయక నవరాత్రి ఉత్సవాలలో బాగంగా వైఎస్సార్ కాలనీలో గురువారం భారీ అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలలో బాగంగా వైఎస్సార్ కాలనీలో వైఎస్సార్ నగర్ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇందులో బాగంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పీఎం పాలెం పోలీసు సీఐ బాలకృష్ణ, ఎస్ఐ బాస్కరరావులు భక్తులు అన్నం వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాలనీ పరిసర ప్రాంతాలు అయిన శివశక్తినగర్, వికలాంగుల కాలనీ, డ్రైవర్స్ కాలనీ, మారికవలస ప్రాంతాలకు చెందిన సుమారు 3వేలు మంది భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇందులో కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన పిల్లా యోగేశ్వరరావు, బాగాది లక్ష్మణ, కమిటి సభ్యులు, యువత, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

## ఫోటో మార్ఫింగ్ చేసి మహిళలను వేధించిన నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




ఫోటో మార్ఫింగ్ చేసి ఈ-మెయిల్ ద్వారా మహిళలను వేధించిన నిందితుడిని విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.. ఈ కేసులో నేరస్థుడికి న్యాయస్థానం మూడేళ్లు జైలు శిక్షణ విధించింది.. వివరాల్లోకి వెళ్తే నగరానికి చెందిన అవివాహిత మహిళలు ఒక ప్రముఖ కంపెనీ లో పని చేస్తున్నారు. వాళ్ళకి గుర్తుతెలియని ఈ-మెయిల్ నుంచి అసభ్యకరమైన ఈమెయిల్స్, మెసేజెస్ వస్తూ, కంపెనీ కి చెందిన సుమారుగా 500 మంది వుద్యోగుల ఈమెయిల్‌కి, ఫేక్ ఈమెయిల్ నుంచి సదరు మహిళ గురించి చెడుగా ప్రచారం చేస్తూ, ఈమెయిల్స్ పంపించారు.ఈ విషయం తెలుసుకొని ఒక్కసారిగా షాక్ కు గురైన బాధితురాలు, కంపెనీ హెచ్.ఆర్ మేనేజ్మెంట్ కి కంప్లైంట్ చేయగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో కంపెనీ మేనేజ్మెంట్ , బాధితురాలు ఫిర్యాదులు ఇచ్చారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ పోలీసులు, సాంకేతిక సహాయం తో సదరు ఈమెయిల్ చేసింది అదే కంపెనీ కి చెందిన మాజీ ఉద్యోగి, బాధిత మహిళలకు సహవుద్యోగి విశాఖ జిల్లాకి చెందిన డబ్బేరు సాయికుమార్ అనే యువకుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు..నేరస్తుడు కంప్యూటర్ చదివి టెక్నాలజీ పై ఎక్కువ అవగాహన వుండటం చేత ఎవరు కనిపెట్టలేరని, ఎలాంటి సమాచారం లభించని ఈమెయిల్ ఐడి క్రియేట్ చేసి వి.పి.ఎన్ ద్వారా ఐపీ"స్ ని ప్రోక్సీ కింద మార్చి ఇటువంటి నేరానికి పాల్పడినప్పటికి, సాంకేతిక సహాయంతో చాకచక్యంగా ముద్దాయిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో విచారణ పూర్తి అయిన పిమ్మట నేరస్తుడు డబ్బేరు సాయి కుమార్ పై నేరం కావడంతో గురువారం విశాఖపట్నం చీఫ్ జుడిసియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం ముద్దాయికి 3 సంవత్సరాలు జైలు శిక్ష , రూ.60 వేలు జరిమానా విదించారు.

## పెందుర్తి పోలీసుల సేవా తత్పరత

### లోయలా ఓల్డ్ ఏజ్ హెూమ్‌కు రూ.50 వేలు ఆర్థిక సహాయం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పోలీస్ కమీషనర్ శంకబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రహదారులపై నివసిస్తున్న సుమారు 45 మంది నిరాశ్రయులను గుర్తించి, వారి భద్రత, సంరక్షణ కోసం లోయలా ఓల్డ్ ఏజ్ హెూమ్‌కు తరలిం చారు. ప్రస్తుతం అక్కడ వారికి అన్నివిధాల రక్షణ శ్రేయస్సు లభిస్తోంది.ఈ సందర్భంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వచ్ఛం దంగా తమ జీతాల నుండి విరాళాలుగా సేకరించిన రూ.50 వేలు ను ఆర్థిక సహాయంగా లోయలా ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్వాహకులకు అందజేశారు.ఈ సహాయ కార్యక్రమం పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సలహా, మార్గదర్శకత్వం, పర్యవేక్షణలో సిబ్బంది సమిష్టిగా చేపట్టడం విశేషం.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ "పోలీసులు ప్రజల రక్షకులే కాక, సమాజానికి తోడ్పడే మానవతా దూతలు కూడా" అన్న భావనను మరింత బలపరిచేలా ఈ కార్యక్రమం నిలిచిందని పేర్కొన్నారు.

## భారీ గణనాధుల నిర్వాహకులకు షాక్

### దర్శనాలను ఆపి భక్తులను బయటకి పంపిన పోలీసులు -గాజువాక...కొత్త నక్కవానిపాలెంలో చీకట్లో భారీ మండపాలు -భక్తుల భద్రత...సౌకర్యాలలో డొల్ల తనం -నోటీసులు జారీ చేసిన పోలీసులు




గాజువాక,సెప్టెంబర్ 04,ప్రభాతవార్త

భక్తి ముసుగులో వ్యాపారానికి తెర లేపిన భారీ గణ నాధుల నిర్వహ కులకు జీవీఎంసీ, పోలీసు అధి కారులు గురు వారం షాక్ ఇచ్చారు. గాజువాక లంకమైదానంలో ఏర్పాటు చేసిన లక్ష చీరల శ్రీ సుందర వస్త్ర మహా గణపతి,కొత్త గాజువాకలోని కోటి లింగాల నిర్మిత మహా గణపతి మండపాలలో దర్శనాలు ఆపి భక్తులను అధికారులు బయటికి పంపించేశారు. వినాయక చవితి సందర్భంగా గాజువాక లంకా మైదానంలో ఈ నెల 26వ తేదీన లక్ష చీరలతో శ్రీ సుందర వస్త్ర మహా గణపతి ని,గాజువాక కొత్త నక్కవాని పాలెంలో కోటిలింగాల నిర్మిత మహా గణపతి ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే నిర్వాహకులు దర్శనం ముసుగులో భక్తులు విశ్వాసాన్ని సొమ్ము చేసుకోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిదానికి ఏదోకటి పేరు పెట్టి దానికి టికెట్ రూపంలో దందా చేస్తూ భక్తుల జేబులకు చిల్లులు పెట్టడంతో ఈ విషయం అధికారుల దృష్టికి చేరింది. అంతటి తో ఆగకుండా ఫొటోస్, వీడియో లు తీసిన భక్తులపై భౌతిక దాడులకు దిగడంతో పాటు, సెల్ ఫోన్లు లక్కోవడం, గొడవలు పడడంతో నిర్వాహకుల తీరు వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో అధికారులు నిర్వాహకులపై చర్యలకు పూనుకున్నారు. భక్తీ ముసుగులో కమర్షియల్ టికెట్స్, చీరల కొనుగోలు చెయ్యడానికి అనుమతి నిరాకరించడంతో పోలీసుల అదేశాలు పెడ చెవిన పెట్టీ,దర్శనం ఫీజు, పార్కింగ్ రుసుము, చీరల అమ్మకాలు నిర్వహకులు చెపవట్టడంతో పోలీసులు రంగంలోకి దిగారు. అయితే ఇప్పటికే కొంతమంది భక్తులు నేరుగా కలెక్టర్ కు జీవీఎంసీ కమీషనర్, పోలీస్ కమీషనర్ కు ఫిర్యాదు చేయడంతో పాటు ఏకంగా పర్యావరణానికి ముప్పు ఉందని కోటి లింగాల నిర్మిత మహా గణపతి నిర్వాహకులపై చిన్నారి సాహితి సంబంధిత అధికారులకు ఫిర్యాదు తో పాటు ఏకంగా లీగల్ నోటీసులు కూడా పంపింది. కాగా భక్తుల భద్రత, సౌకర్యాల పాటించడంలో డొల్ల తనం ఉండడంతో అధికారులు నోటీసులు జారీ చేసారు. భక్తుల భద్రతకి ప్రమాదం ఉన్న నేపథ్యంలో దర్శనాలు నిలిపివేస్తున్నట్టు అధికారులుప్రకటించారు.

## బీసీ కార్పొరేషన్ సమావేశంలో పాల్గొన్న కళింగ కార్పొరేషన్ సభ్యులు



మాధవధార,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త)

విజయవాడలో గల గొల్లపూడిలో గురువారం బీసీ కార్పొరేషన్ చైర్మన్,డైరెక్టర్ లతో సమావేశం నిర్వహించారు.రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు,డైరెక్టర్ లు కలిసి పలు సమస్యలపై బీసీ కార్పొరేషన్ జాయింట్ మేనేజర్ ఉమాదేవి,అధికారులతో ప్రస్థావించారు. ఇందులో భాగంగా 12ప్రధాన అంశాలతో కూడిన అజెండాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వినతి అందజేశారు.ముఖ్యంగా ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం జిల్లా శ్రీముఖలింగంలో పూర్వికుల నుండి ఆచారంగా కార్తీక పౌర్ణమిలో వస్తున్న బాలియాత్రను ప్రభుత్వం తరుపున ఘనంగా నిర్వహించాలని కొరావు.విశాఖ జిల్లాలో అత్యధికముగా కళింగులు ఉన్న మాధవధారలో పలు సంస్కరణలు చేయాలనీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్ కోరారు. కార్పొరేషన్ డైరెక్టర్లు, సూచనలు, మేరకు వారి ప్రాంతాలకు సంబంధించిన అంశాలను, పరిగణలోకి తీసుకొని కార్పొరేషన్ ప్రత్యేక నిధులతో సమస్యలు పరిష్కారం చూపాలని కోరారు.కళింగ కార్పొరేషన్ డైరెక్టర్లు బార్ల చిన్నబాబు, అట్టాడ రవిబాబ్జి,దుర్యోదన,సనపల వరప్రసాద్,మామిడి దుర్గా రావు,మొజ్జాడ నాగరాజు,నాంబాడి సీతా రామాంజనేయలు ఉన్నారు.

5-9P□g7exHMNWJQE.qxdO/P:5-9P□g7exHMNWJQE.qxd 1/1/02 7:51 AM Page 1



# వరద నష్ట నివేదికలు జాగ్రత్తగా సిద్ధం చేయండి

### నిజామాబాద్ ఇన్‌చార్జి మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం విధానాలకు అనుగుణంగా వరద నష్ట నివేదికలను తయారుచేయాలని ఏ మాత్రం పొరపాటు జరిగినా విపత్తు సహాయం బాధితులకు అందకుండా పోతుందని అధికారులను నిజామాబాద్ ఇన్‌చార్జి మంత్రి సీతక్క హెచ్చరించారు. ముఖ్యమంత్రి పర్యటనలో క్షేత్రస్థాయిలో, జిల్లా సమీక్షా సమావేశంలో సీతక్క మాట్లాడుతూ ప్రజల కష్టాలలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి శుక్రవారం కామారెడ్డిలో పర్యటిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ తక్కువ సమయంలో భారీ వర్షం కురవడం వల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయని, ప్రభుత్వం అలర్ట్ చేసిన వెంటనే అధికారులు, నాయకులు కలిసికట్టుగా పని చేయడం వల్ల 300 పైగా ప్రజల ప్రాణాలు కాపాడ గలిగామని అన్నారు. హైవే దెబ్బ తినడం వల్ల ఇబ్బందులు పడిన ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందని అన్నారు .పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ, వరదల సమయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా గతంలో రాలేకపోయామని, పోచారం, నిజాంసాగర్ ప్రాజెక్టు వరద ఉధృతి ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు చేపట్టామని అన్నారు.జహీరాబాద్ ఎంపి సురేష్‌షెట్కార్ మాట్లాడుతూ, వరదల వల్ల కామారెడ్డి జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని, ముఖ్యమంత్రి వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తం చేసి ప్రజల కష్టాల తొలగించేందుకు చర్యలు చేపట్టారని, దీని కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, వరదల సమయంలో అధికారులు బాగా పనిచేసి ప్రజల ప్రాణాల సంరక్షించారని అన్నారు. కామారెడ్డి ప్రజలలో ఆత్మస్థైర్యం నింపేందుకు ముఖ్యమంత్రి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జి మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఉన్నతాధికారు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ కాళ్లు హరీశ్‌రావు మొక్కారనడం సరికాదు

### పద్మాదేవేందర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుపై శాసనసభలో బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ డొల్లతనాన్ని ఎండగట్టారని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేస్తూ మాజీ సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతి స్తున్నామని అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ... సిఎం రేవంత్ రెడ్డి కాళ్లను హరీష్ రావు మొక్కారనడం బాధ కలిగించిందని, హరీష్ రావు గురించి అనుచిత వ్యాఖ్యలు చేసే సహించేది లేదని హెచ్చరించారు. కవిత రౌండ్‌టేబుల్ భేటీపెట్టిన పార్టీ నేతలకు సమాచారం ఇవ్వలేదని, రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో కవిత ఉన్నారని మండిపడ్డారు. కెసిఆర్ కుమార్తెగా కవిత గౌరవాన్ని నిలుపుకోలేకపోయారని, కవిత తనకు తానే గొయ్యి తవ్వుకు న్నారని పద్మాదేవేందర్‌రెడ్డి విమర్శలు గుప్పించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇటి నర్సింహా

## రాజ్యాంగాన్ని, హక్కులను కాపాడే జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఎన్నుకోవాలి

### ఎంపిలకు సిపిఐ నేత ఇటి నర్సింహా విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాజ్యాంగం, ప్రాథమిక హక్కులను సమర్థించే ప్రతిపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎన్నుకోవాలని పార్లమెంట్ సభ్యులకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నర్సింహ విజ్ఞప్తి చేశారు. నిరంకుశ, నియంతృత్వ పాలన నుంచి దేశాన్ని, రాజ్యాంగాన్ని రక్షించడానికి రాజ్యాంగం, న్యాయవ్యవస్థలో అనుభవం ఉన్న వ్యక్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి ఉపరాష్ట్రపతి పదవికి అన్ని విధాల అర్హుడని ఆయన చెప్పారు. గురువారం సిపిఐ హైదరాబాద్ జిల్లా ఆధ్వ ర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని జరుగుతున్న పోరాటంలో నిజాయితీగా ఆయన తన బాధ్యతను నిర్వహి స్తారని, గతంలో ఆయన న్యాయ మూర్తిగా ఉన్న సందర్భంలో ప్రజాస్వామ్య దృక్పథం కలిగి రాజ్యాం గాన్ని, పౌరుల హక్కులను కాపాడటం కోసం తీర్పులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో అత్యంత విశిష్టమైన, ప్రగతిశీల న్యాయనిపుణులలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఒకరన్నారు. ఇటీవల జరిగిన సిపిఐ రాష్ట్ర మహా సభలలో పార్టీ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఇ.టి.నర్సింహను హైదరాబాద్ జిల్లా సమితి గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించింది.



సమావేశలో మాట్లాడుతున్న ప్రొ. జి.హరగోపాల్

## కాల్పుల విరమణతోపాటు మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలి

### ప్రజాస్వామికవాదుల విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ ఇప్పటికే 7,500 మంది ప్రముఖులు, పౌరులతో సంతకాలను సేకరించామని పలువురు ప్రజాస్వామిక వాదులు తెలిపారు. ఇంకా సేకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పిస్తామన్నారు. పూర్వవిప్లవవిద్యార్థి వేదిక ఆధ్వర్యలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజాస్వామికవాదులు మాట్లాడారు. ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ బిజెపి కూటిమి తప్ప మిగతా అన్ని రాజకీయ పార్టీలు కూడా మావోయిస్తులతో శాంతిచర్చలు జరపాలని కోరుతున్నాయన్నారు. మావోయిస్టులు లేవదీసిన సామాజిక సమస్యలను పరిష్కారించాలేగాని, అణిచివేత పరిష్కారం కాదన్నారు. తెలంగాణ పౌర సమాజం అభిప్రాయాన్ని కూడగట్టడానికి పూర్వ విప్లవ విద్యార్థి వేదిక రెండు నెలల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టందని ఆయన వివరించారు. మావోయిస్టులపై కాల్పుల విరమణ ప్రకటన చేయాలని ఆయన ప్రభుత్వాన్ని, ఆపరేషన్ కగార్ నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని, బిజెపేతర ఇతర రాష్ట్ర ప్రభుత్వాలను కూడా కోరారు. దేశ పౌరులందరికి రాజ్యాంగం కలి ్పంచిన జీవించే హక్కును కాపాడటానికి కాల్పుల విరమణ ప్రకటించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని హరగోపాల్ విజ్ఞప్తి చేశారు. ప్రముఖులు సజయ్, నాగయ్య, ఎ.కె.ప్రభాకర్, మేల్కో మార్గరేట్, దొంతం చరణ్, రెహెమాన్, ప్రహ్లాద్, విరహత్‌ఆలీ, నరేష్‌కుమార్, అనుశ్రీ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాజ్యాంగంపైన ప్రమాణం చేసి, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, జీవించే హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.



## సజ్జనార్ ఎన్నో సంస్కరణలు చేపట్టారు!

### ఆర్టీసి ఎండిగా నాలుగేళ్లు పూర్తిచేసుకున్న ఆయనకు ఉన్నతాధికారుల సన్మానం

**హైదరాబాద్ సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి) వైస్ ఛైర్మన్, ఎండీగా విసి సజ్జనార్ పలు సంస్కరణలు తీసుకొచ్చారని ఆర్‌టిసి ఉన్నతాధి కారులు అన్నారు. సంస్కరణల మూలంగా ఆర్‌టిసి ముందుకు సాగుతోందని అన్నారు. సజ్జనార్ ఆర్‌టిసి వైస్ ఛైర్మన్, ఎండిగా బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్‌టిసి ఉన్నతాధికారులు, అధికారులు గురువారం అభినందనలు తెలిపారు. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురు వారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్‌చైర్మన్, ఎండిగా సంస్థలో సజ్జనార్ ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమాలను ఉన్నతాధికారులు, అధికారులు గుర్తుచేసుకున్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 24వ ర్యాంక్

## ప్రభుత్వ మద్దతు, సిబ్బంది కృషి ప్రధాన కారణం

### ఉపకులపతి అల్దాస్ జానయ్య

**అత్తాపూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల పనితీరుపై భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన సర్వే నివేదిక ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇన్స్టి ట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమవర్క్ -2025 గురు వారం విడుదల అయ్యింది. ఈ జాబితాలో దేశం లోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు, సంస్థల జాబితాలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా లయం 24వ ర్యాంక్ ను సాధించింది. 2015 లో పీజెటీఏయూ ఆరవ ర్యాంక్ సాధించగా, 2023లో ఆ ర్యాంక్ 37కు పడిపోయింది.ఇప్పుడు పనితీరు మెరుగుపరుచుకుని 24 ర్యాంకు సాధిం చిందని పీజెటీఏయూ ఉపకులపతి అల్దాస్ జాన య్య వివరించారు. దక్షిణాదిలోని అన్ని వ్యవ సాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాల యాలు, సంస్థల్లో 4వ స్థానంలో పీజెటీఏయూ నిలవడం గర్వకారణమని జానయ్య అన్నారు. 10 నెలల క్రితం తాను పీజెటీఏయూ ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విశ్వవిద్యాలయ ర్యాంకింగ్ మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఈ యేడాది ర్యాంకు మెరుగుపడిందని ఆయన తెలిపారు. విశ్వవిద్యా లయం పరిధిలో ప్రత్యేకంగా 4 ఆధునిక పరిశోధన కేంద్రాలు ప్రారంభించానన్నారు. సహజ వనరుల పరిరక్షణ, యూరియా, ఇతర రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు, నీటి సమర్థ యాజమాన్యం వంటి ముఖ్యమైన అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ఖిఖిరైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే వినూత్న కార్యక్రమాన్ని అమలుచేసి సుమారు



ఉపకులపతి అల్దాస్ జానయ్య

1200 గ్రామాల్లో 1,20,000 మంది రైతులని శాస్త్ర వేత్తలు ప్రత్యక్షంగా కలిసి ఆ అంశాలపై అవ గాహన కల్పించారని జానయ్య వివరించారు. అలాగే సుమారు 11వేల గ్రామాల్లో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకి నాణ్యమైన 40 వేల విత్తన కిట్లను పంపిణీ చేశామని జానయ్య పేర్కొన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ( ఐసీఏఆర్), ముఖ్యమంత్రి రేవంత్ ఒడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు నిరంతర మార్గదర్శకత్వం, తోడ్పాటుతో ఈ ర్యాంకు సాధించగలిగామన్నారు. అదేవిధంగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల కృషి, తోడ్పాటు ర్యాంకుల పెరుగుదలకు దోహదం చేసిందని జానయ్య అన్నారు. వారందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో 2026 లో 10వ ర్యాంకు, 2027లో 5వ ర్యాంకు సాధిస్తామని అల్దాస్ జానయ్య ధీమా వ్యక్తం చేశారు.



బిసి భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, చిత్రంలో రాజ్ కుమార్, నీల వెంకటేష్ తదితరులు

## ఫీజు బకాయలు 6వేల కోట్లు ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండం: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** వారం రోజుల్లో కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయలు 6వేల కోట్లు ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుం దని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం బిసి భవన్‌లో 14 బి.సి సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో మంత్రులు, ఎమ్మెల్యేలను ఘెరావ్ చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి 14 బీసీ సంఘాలు ప్రతినిధుల సంతకాలతో లేఖ రాశారు. ఈ సందర్బంగా కృష్ణయ్య మాట్లాడుతూ స్కాలర్‌షిప్, ఫీజు బకాయిలు, స్కీమును ప్రభుత్వం నిరక్ష ్యం చేయడం తగదన్నారు.ఫీజులు కట్టాలని విద్యార్థులపై కళాశాల యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు. కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 20 నెలల్లో రూ.20లు కూడా విడుదల చేయలేదని విమర్శించారు.ఏపీలో 1500 కోట్లు విడుదల చేశారు. మన రాష్ట్రంలో ఫీజులు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. సమావేశంలో బిసి సంఘాల ప్రతినిధులు రాజ్‌కుమార్, లాల్ కృష్ణ, నీల వెంకటేష్, రాజేందర్, మోడీ రాందేవ్, రేగుల మధుసూదన్ రావు, లింగయ్య యాదవ్, నిఖిల్ పటేల్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్‌టి తగ్గింపు.. సామాన్యులకు ఎంతో ఊరట

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** న్యూఢిల్లీలో జరిగిన 56వ వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) మండలి సమావేశంలో, దేశవ్యాప్తంగా సామాన్యు లు, రైతులు, మధ్యతరగతి, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కలిగించేలా జిఎస్‌టి స్లాబ్‌లను సులభతరం చేసి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకు న్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర రావు అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు మేలు జరిగేలా జిఎస్‌టి ట్యాక్స్ తగ్గిస్తూ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. 12శాతం, 28శాతం పన్నుస్లాబ్‌లను పూర్తిగా రద్దు చేసిందని, 12శాతం స్లాబ్ రద్దు చేయడంతో, ఆ పరిధిలో ఉన్న అనేక నిత్యావసర వస్తువులు ఇప్పుడు 5శాతం స్లాబ్‌లలోకి రానున్నాయి. మరికొన్ని వస్తువులపై జిఎస్‌టి శాతం జీరోకు తగ్గించబడిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో, జిఎస్‌టి రేట్ల తగ్గింపు ద్వారా సామాన్యులు, రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కల్పిస్తుందన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. మోడీ ప్రభుత్వం వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగల వేళ బహుమతిగా పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వస్తువులపై ట్యాక్స్ తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ స్వాగతిస్తూ, ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. మోడీ ప్రభుత్వం దేశాన్ని ఆత్మనిర్భర అభివృద్ధి

పరచిన భారత్‌గా తీర్చిదిద్దుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతమేదీ సాధించలేక, ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విమర్శలు చేస్తుందన్నారు. మోడీ తల్లిని దూషించేలా చేసిన వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి జిఎస్‌టి తగ్గించినందుకు, పండుగ సమయంలో ఊరట ఇచ్చినందుకు బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పాలభిషేకం కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలోని భాగ్యనగరం గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా హాజరు రానున్నారు. మొజంజాహి మార్కెట్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానానికి అనుగుణంగా శోభాయాత్రలో పాల్గొని, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ ద్వారా ప్రారంభించనున్నారని తెలిపారు. భారతదేశం అమెరికా, రష్యా వంటి దేశాలపై ఆధారపడే దేశం కాదు. అమెరికా విధించే టారిఫ్ వల్ల ప్రపంచ దేశాలు భయపడుతున్నా, భారత్ మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియాను ముందుకు తీసుకుని జిఎస్‌టి రేట్లు తగ్గించిందన్నారు. తెలంగాణలో యూరియా కృత్రిమ కొరతను కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టిస్తుందని, మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అవసరమైన యూరియాను పంపిణీ చేస్తుందని, రాష్ట్రంలో బ్లాక్ మార్కెట్‌ను అడ్డుకోలేకపోతుందన్నారు.




తెలంగాణ ప్రజారాజ్యం కార్యాలయంలో మాట్లాడుతున్న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్

## కెసిఆర్ కుటుంబం అవినీతి, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

### టిపిపి వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబ అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత కేవలం మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ సంతోష్‌కుమార్‌పైనే ఆరోపణలు చేసిందని, కేటీఆర్, కెసిఆర్‌లు కూడా అవినీతి అక్రమాలలో భాగస్వాము లేనని ఆయన ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కల్వకుంట్ల కవితకు అవినీతి అక్రమాలు కనిపించలేదని, ఇప్పుడు నీతులు చెప్తుందని ఆయన ధ్వజం మెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలతో పాటు కెసిఆర్ పాలనలో జరిగిన అన్ని అక్రమాలపై సమగ్రదర్యాప్తు జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఇసుక మాఫియాను నడిపించి ఎంతోమంది అమాయకుల ప్రాణాలు తీశారని దీనిపై కూడా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అడ్వొకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలుచేయాలి

### సిఎంకు న్యాయవాదుల పోస్ట్‌కార్డుల ఉద్యమం

**హైదరాబాద్ సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా విన్నవించాలని రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శేరి ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి భాశెట్టి కార్తీక్ లు న్యాయవాద సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రంగా రెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యక్ష సమా వేశం లో వారు మాట్లాడుతూ రోజురోజుకు న్యాయ వాదులపై దౌర్జన్యాలు జరుపడమేగాక వారిని హతమారున్తున్నారని ఆవేదనను వ్యక్త పరి చారు. న్యాయవాద వృత్తి లో భాగంగా న్యా యం కోసం పోరాడుతున్న న్యాయవాదుల ప్రా ణాల కు రక్షణ లేకుండా పో యిందని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పం దించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలుపరచాల ని డిమాండ్ చేశారు.




రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వ హించిన ప్రత్యక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న న్యాయవాదులు

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో బిజెపి నేతల భేటీ

### రజాకార్ సినిమా ప్రత్యేక ప్రదర్శనకు హాజరుకావాలని కోరిన నేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబరు 17న నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాట చరిత్ర ఆధారంగా రూపొందిన రజాకార్ సినిమాను సెప్టెంబర్ 11న ప్రసాద్ సినీ థియేటర్‌లో ప్రత్యేక ప్రదర్శనగా నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి హాజరు కావాలని గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కోరారు. గురువారం తెలంగాణ విమోచన కమిటీ సభ్యులు, తెలంగాణ విమోచన కమిటీ ఛైర్మన్ సి. అంజి రెడ్డి నేతృత్వంలోని బృందం గవర్నర్‌ను కలిసారు. గవర్నర్‌ను కలిసిన వారిలో కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, గూడూరు నారాయణ్ రెడ్డి,గోలి మధుసూదన్ రెడ్డి, పి. విక్రం రెడ్డి, నందకం దివాకర్, పాతూరి కరుణ పాల్గొన్నారు. గవర్నర్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రముఖులను కూడా ఆహ్వానిస్తామని విమోచన కమిటీ ఛైర్మన్ అంజిరెడ్డి తెలిపారు.

# రూ.4 కోట్ల విలువైన ఇంటిని యాదగిరీశుడికి విరాళమిచ్చిన భక్తుడు

### దాత ముత్తినేని వెంకటేశ్వర్లును అభినందించిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తిలక్‌నగర్ లో నాలుగు కోట్లకి పైగా విలువ చేసే ఇంటిని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహాస్వామికి విరాళంగా అందజేశారు. గురువారం చిక్కడపల్లిలో సబ "రిజిస్ట్రార్ ఆఫీసులో దేవుడి పేరు మీదకు యాద గిరిగుట్ట ఇఒ వెంకటరావు సమక్షంలో ఆ భవం తిని ట్రాన్స్ ఫర్ చేయించారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు, తిలక్ నగర్ లోని తన సొంత ప్రాపర్టీ 152 గజాలలో నిర్మితమైన జీ+3, పెంట్ హౌస్ కలిపి ఉన్న ఇల్లు దేవస్థానానికి అందజేశారు.
రిజిస్ట్రేషన్ అనంతరం సంబంధిత డాక్యుమెంట్లను ఆయన, ఈవో వెంటకరావుకి, టెంపుల్ ఛైర్మన్ నరసింహమూర్తి, దేవస్థాన అధికారుల సమక్షంలో దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా ఈవో వెంకటరావు, దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానం చేశారు. స్వామివారి ప్రసాదం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీనరసింహా స్వామి మీద భక్తితో విలువల ప్రాపర్టీని ట్రాన్స్ ఫర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడైనా టెంపుల్ వచ్చి ఆ స్వామి వారి ఆశీస్సులు పొందవచ్చని చెప్పారు. స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, దాత ముత్తినేని వెంకటేశ్వర్లును రాష్ట్ర దేవాదాయ శాఖ కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్ ప్రత్యేకంగా అభినందించారు.

# బాలికపై అత్యాచారం కేసులో 22 యేళ్ల జైలు, జరిమానా

**చండూరు రూరల్, ప్రభాతవార్త:** మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుండగుడికి కోర్టు 22 ఏళ్ళ జైలుశిక్షతో పాటు 35వేల జరిమాన విధించిన ఘటన మండల పరిధిలో దోనిపాముల గ్రామంలో చోటుచేసుకుంది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపిన వివరాల ప్రకారం చండూరు మండలంలో గల దోనిపాముల గ్రామానికి చెందిన తిప్పర్తి యాదయ్య తండ్రి లింగయ్య,ఒక మైనర్ బాలికపై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడటం జరిగిందిజ బాధితురాలు తల్లి తేది 18 /12/2016 న ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడిపైన నసీఆర్‌నెం:139/2016 ఎస్పీ. పీఓసీఎస్ నెం : 214/2018 యూ/ఎస్ 452,506,376(1)(ఎన్) ఐపీసీ సెక్షన్ 5(హెచ్) ఆర్/డబ్ల్యూ 6 ఆఫ్ ఫోక్సో యాక్ట్2012 మరియు చండూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా గురువారం రెండో అడిష నల్ కమ్ ఎస్సీ ఎస్టీ కోర్టు, అత్యాచారం, ఫోక్సో కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించి, 1) సెక్షన్ ఐపీసీ ఫోక్సో చట్టం(సెక్షన్ 3 ఆర్/డబ్ల్యూ 4 ఆఫ్ ఫోక్సో యాక్ట్ 2012) ప్రకారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.25,000 జరిమానా, 2) ఐపీసీ సెక్షన్ 4521 సంవత్సరం కారా గార శిక్ష మరియు రూ.5,000 జరినామ, 3) ఐపీసీ సెక్షన్ 506 (క్రిమినల్ ఇంటిమిడేషన్)కు గాను 1 సంవత్సరపు కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా విధించగా మొత్తం కలిపి 22 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.35,000/జారీనామా బాధితురాలికి రూ.10 లక్షల రూపా యల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలు వడించిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ తెలిపారు.

ఈ కేసులో సరైన సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన సీఐ రమేష్ కుమార్,ఎస్సై భాస్కర్‌రెడ్డి అలాగే ప్రాసెక్యూ షన్‌కు సహకరించిన నల్లగొండ డి.ఎస్.పి కె.శివరాం రెడ్డి, చండూరు సిఐ ఆదిరెడ్డి, యస్.ఐ నర్సింగ్ వెంకన్న, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్,దిదీవీ రామాంజనేయులు, లైజన్ అధికారులు, లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన, శి.నరేందర్, వి.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా సేవా కార్యాక్రమాలు చేపట్టాలి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవాపక్షంలో భాగంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమంలో నిమగ్నం కావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు పిలుపు ఇచ్చారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు. స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ కోసం జన్మ ఇచ్చిన తల్లి కోసం ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం, రక్తదాన శిబిరం వరకు అనేక సేవా కార్యక్రమాల గురించి వారికి వివరించారు. పార్టీ కార్యక్రమాలతో పాటు సామాజిక, సేవా కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంస్థాగత చంద్రశేఖర్ తివారి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, శాసనమండలి సభ్యులు మల్క కొమరయ్య, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, గీతామూర్తి, గణేష్ జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి అనూహ్యస్పందన



మెరకముడిదాం, సెప్టెంబర్4, ప్రభాతవార్త

మండలంలో సహాయ స్ఫూర్తి ఫౌండేషన్, అంధత్వ నివారణ సంస్థ విజయనగరం వారి ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన ఈ శిబిరంలో కంటి సంబంధిత సమస్య ఉన్న రోగులకు శంకర్ ఫౌండేషన్ ఆప్తాల్ మెజిస్ట్ జాక్సన్ 86 మంది కి పరీక్షలు నిర్వహించగ 51 మందిని కేటరాక్ట్ సర్జరీ అవసరం అని గుర్తించారు.వీరందరినీ శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళి ఆపరేషన్ చేసి, తిరిగి పంపనున్నారు.తనిఖీలు చేసుకోవడానికి వచ్చిన వారికి మందులు ,కంటి చుక్కలు అందజేశారు ఈ కార్యక్రమంలో పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ అజిత్ బాబు, సిహెచ్ఓ రామారావు, పేరిచర్ల భాస్కర్ రాజు ఎం.శివ రామ రాజు ఎం. కృష్ణంరాజు సహాయస్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు సాయికుమార్ క్యాంప్ జూనియర్ మేనేజర్ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్ల బకాయి వేతనాలు చెల్లించాలి! ; సిఐటియు డిమాండ్

కురుపాం,సెప్టెంబర్ 4. ప్రభాతవార్త



కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల పంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ పారిశుధ్య కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వై మన్మధరావు,బి వి రమణ డిమాండ్ చేశారు.గురువారం కురుపాం మండల పరిషత్ కార్యాల ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నవీన్ కి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీలలో పారిశుధ్యం మెరుగుకు ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని విమర్శించారు. ప్రభుత్వం నేరుగా పారిశుద్ధ్య కార్మికులకు(గ్రీన్ అంబాసిడర్లకు) జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మిగిలిన మండలాల కంటే గుమ్మలక్ష్మీపురం కురుపాం ఏజెన్సీ మండలాలలో వేతనాల బకాయిలు అధికంగా ఉన్నాయని, సుమారు ఎనిమిది నెలల వేతనాలు చెల్లించాల్సి ఉందని దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు... కొన్ని పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు నిధులను దుర్వినియోగం చేస్తూ పారిశుద్ధ్య కార్మికులైన గ్రీన్ అంబాసిడర్లకు తీవ్ర నష్టం చేస్తున్నారని, చెల్లిస్తున్న అరకొర వేతనాలలో కూడా కోతలు విధిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం హెల్త్ అలవెన్స్ నాలుగు వేల రూపాయలు జీతంతో కలిపి చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అవి అమలు చేయడం లేదని విమర్శించారు.. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు, లేనియెడల కార్మికులను ఐక్యం చేసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు! ఈ కార్యక్రమంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, మండలాల గ్రీన్ అంబాసిడర్ల యూనియన్ నాయకులు బిడ్డ మాస, తోయక పెంటయ్య,బిడ్డక ప్రసాదు, మిన్నారావు,పాండు తదితరులు పాల్గొన్నారు .

## చీపురుపల్లిలో భారీగా అన్నదాన కార్యక్రమం..



చీపురుపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని చీపురుపల్లి పట్టణంలో పలుచోట్ల గురువారం నాడు భారీగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలే రెడ్డి శ్రీనివాస నాయుడు మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు తదితరులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వినాయకచవితి నవరాత్రుల కార్యక్రమం పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.పట్టణంలోని రామాంజనేయ కాలనీ కస్పా వీధి తదితర ప్రాంతాలలో ఉత్సవ కమిటీ సభ్యులు యువతతో కలిసి వినాయక మండపాలను దర్శించుకొని పూజలు చేసారు, ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు పతివాడ రాజారావు, వైస్సార్ పార్టీ నాయకులు,గవిడి సురేష్, కుసిరెడ్డి రమణ , కరోతు ప్రసాద్, బలగా రమేష్, మహంతి లక్ష్మాన రవు, రామ గురువులు చిన్న రాము మురళి డబ్బాడ ఆనంద్, వెంకీ ,రాము, తదితర పెద్దలు పాల్గొన్నారు.

## అందరికి సేవ చేస్తా మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మహంతి

రామభద్రపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ఇటీవల నియోజకవర్గంలో జరిగినకాంగ్రెస్ పార్టీ సమావేశంలో రామభద్రపురం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా కొండకెంగు వ గ్రామానికి చెందిన మహంతి రామారావును ఎంపిక చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు మరి పి విద్యాసాగర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి సమస్యలపై దృష్టి పెడతానని రామారావు చెప్పారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని, అలాగే మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉద్యాన రైతులకు కేవీకే శాస్త్రవేత్తలు అవగాహన సదస్సు



మక్కువ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

మండలంలో మార్కొండ పుట్టి పంచాయతీ కేంద్రంలో బుధవారం ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో రైతులతో ఉద్యాన పంటల పైన అవగాహన కార్యక్రమాన్ని హెచ్ ఓ ప్రత్యూష భాను నిర్వహించారు. ప్రధానంగా అరటి పంటలో వచ్చే చీడపీడలు నుండి ఏ విధంగా రక్షించుకోవాలి వాటిని అధిగమించడానికి తీసుకునే చర్యలను కృషి విజ్ఞాన కేంద్రం రస్తా కుంటుబాయి ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసరాజు, ప్లాంట్ ప్రొటెక్షన్ శాస్త్రవేత్త అమృత వీణ రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. రైతుల నుండి ఉద్యాన పంట కాలంలో ఎదురైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఆయిల్ ఫామ్ లో ఎదురవుతున్న కొమ్ము పురుగు, మోవుకుళ్ళు నివారణకు సమస్యలను రైతులు శాస్త్రవేత్తలకు తెలియపరిచారు. ఈ సమస్యలపై శాస్త్రవేత్తలు రైతులకు కొమ్ము పురుగు నివారణకు రేడోమిల్ ఎం జెడ్, మోవు కుల్లుకు నేటి ఓ మందులను ఒక లీటర్ నైట్ కి రెండు గ్రాములు చొప్పున వాడాలని రైతులకు శాస్త్రవేత్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వీ హెచ్ ఎ గణేష్, ఉద్యాన పంటల రైతులు పాల్గొన్నారు.

## గ్రామ సభ సమస్యలు పరిష్కరించడానికా..?
### నిరసనల ఒత్తిడిని తగ్గించడానికా..?నిర్వాసితుల్లో అనుమానాలు..


శృంగవరపుకోట,సెప్టెంబర్4,ప్రభాతవార్త..



జిందాల్ యాజమాన్యం మోసం చేసిందని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 72రోజులుగా నిరసనలు వ్యక్తం చేస్తుంటే సమస్యలు పరిష్కరిస్తామని హఠాత్తుగా గ్రామ సభను ఏర్పాటు చేయడం వెనుక ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటోనని జిందాల్ నిర్వాసితుల్లో అనుమానాలు మొదలైనట్లు తెలుస్తోంది.గతంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ప్రజా ప్రతినిధులను,మంత్రులను,జిల్లా అధికారులను పలు దఫాలుగా కలిసి విన్నవించుకున్నా పట్టించుకోలేదని ఇప్పుడు ఆఘమేఘాలలో ఒకే ఒక రోజు గ్రామ సభను ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తాం ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామంటూ అర్జీలు స్వీకరించడం వెనుక ఏదో ఎత్తుగడ ఉందనే అనుమానాలు నిర్వాసితుల్లో దాగి ఉన్నట్లు తెలుస్తుంది.స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో నిర్వాసితుల నుంచి మొత్తం 198అర్జీలు స్వీకరించారు.ఇందులో ఎక్కువగా పరిశ్రమ వద్దని మాభూములు మాకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ నిర్వాసితులు డిప్యూటీ కలెక్టర్ కు అర్జీలను అందజేసినట్లు తెలుస్తుంది.మరి ఏర్పాటు చేసిన గ్రామ సభ సమస్యలు పరిష్కారించడానికా లేదా నిరసనల ఒత్తిడిని తగ్గించడానికా అనే విషయంలో నిర్వాసితులు అయోమయానికి గురవుతున్నట్లు తెలుస్తోంది.మొత్తం మీద నిర్వాసితుల నుంచి తీసుకున్న అర్జీలకు ప్రభుత్వం, జిందాల్ యాజమాన్యం ఏమేరకు న్యాయం చేస్తుందో ఏమేరకు పరిష్కారం చూపిస్తుందో చూడాల్సి ఉంది.

## ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకం

గుర్ల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకమవుతున్నారని వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె వి సూర్యనారాయణ రాజు పేర్కొన్నారు.గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా,స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా సరస్వతిదేవి,సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం మండలం నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ దుస్సాలవు తో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి పాల్గొన్న వారంతా మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకి ఎనలేని గౌరవం ఉందన్నారు.వారి సేవలు దేశ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని సగవురువంగా చెప్పుకోవచ్చున్నారు. వారు తీర్చి దిద్దిన మహానుభావులు ఈ దేశానికి ఈ సమాజానికి సేవలు అందిస్తున్నారని అలాంటి గురువులను గౌరవించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యాశాఖ అధికారి భాను ప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సేవలు గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అభినందించారు. విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి విద్యా బోధన అందించాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు ,జడ్పిటిసి శీర అప్పలనాయుడు ,బెల్లాన బంగారునాయుడు , ఎం.ఈ.ఓ శ్రీనివాస్ గ్రామపెద్దలు ప్రసాద్, కిలారి సూర్యనారాయణ, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లక్ష్మీనగర్ లో ఘనంగా ముగిసిన వినాయక ఉత్సవాలు



రణస్థలం, సెప్టెంబర్4, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం లక్ష్మీ నగర్ కాలనీలో వినాయక ఉత్సవ కమిటీ వారు నెలకొల్పిన శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయకుని మండపం దగ్గర నవరాత్రులు చాలా ఘనంగా నిర్వహించిన గురువారంతో ముగిసాయి. ఈ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాని కార్యక్రమనకి సుమారు 5000 మంది పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారని కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే లడ్డు వేలం పాట నిర్వహించగా 17000లుకు దార్ల రాఘవ (రఘు) పాడుకున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేసారు. లడ్డు వేలంపాటలో లడ్డుని కైవసం చేసుకున్న దంపతులను కమిటీ సభ్యులు సన్మానం చేసి లడ్డును అందజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా లక్ష్మీ నగర్లో వినాయకుని ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహిస్తున్నామని కమిటీ పెద్దలు తెలియజేశారు. కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు , మహిళలు, చిన్నపిల్లలు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానం.. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

కవిటి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు.ఈ మేరకు ఓం శాంతి సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు రక్తదాన వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ శ్రీ బెందాళం అశోక్ విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేయడం ప్రతి వ్యక్తి ప్రథమ కర్తవ్యం గా భావించి ప్రాణదాతలు కావాలని సూచించారు. ఎక్స్ సర్పంచ్ ఆ.రంగి మధు, ఉషోదయ యువజన సంఘం అధ్యక్షులు ఆ.రంగి కృష్ణారావు, బెందాళం చక్రధర, తెప్పల మోహన రావు, పందిరి దశరథ, మొగిలిపురి సీతారాం తదితరులు పాల్గొని రక్తదాన ప్రాముఖ్యతను వివరించారు.

## రామేశ్వరి కాలనీలో భారీ అన్న సమారాధన



గరివిడి సెప్టెంబర్,4 ప్రభాతవార్త

పట్టణంలోని రామేశ్వరి కాలనీలో వినాయక ఉత్సవాల్లో భాగంగా అన్న సమారాధన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు.3500 మందికి పైగా భక్తులు అన్నాన్ని ఆరగించి నిర్వాహకులు కి ప్రశంసలు అందించారు.కార్యక్రమంలో ఎస్ ఎం ఎస్ డైరెక్టర్ వాకాడ గోపి, సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, దాస్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు వి.వెంకటేష్, టీడీపీ నాయకుడు తూట శ్రీను, నీలాద్రి సూర్యనారాయణ స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా కొండపాలెం న్యూ హడ్కో కాలనీ లో వినాయక పూజా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో రాకోటి విజయ్ కుమార్, మంచాల ధనుంజ రావు,ఆర్ పి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బలివాడ కృషితో గరివిడికి క్రీడా మైదానం మంజూరు
### ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన గరివిడి క్రీడాభిమానులు

గరివిడి సెప్టెంబర్, 4 ప్రభాతవార్త

గరివిడి పట్టణానికి ప్రభుత్వం క్రీడా మైదానం మంజూరు చేయడం పట్ల పట్టణ యువత హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది.విశ్వ భారత్ ట్రస్ట్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బలివాడ రమేష్ కృషి తో కూటమి సర్కారు గరివిడి పట్టణానికి ఆనుకొని ఉన్న కోడూరు పంచాయతీ పరిధి అగ్నిమాపక శాఖ కార్యాలయం వెనుక గల స్థలాన్ని ఆటస్థలానికి కేటాయించడం పట్ల స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గరివిడి నడిబొడ్డున ఉన్న ఫేకర్ ఫుట్ బాల్ గ్రౌండ్ స్థలాన్ని ఫేకర్ సంస్థ అమ్మివేయడం తో గరివిడి క్రీడాకారులు కి,విద్యార్థుల కు క్రీడా మైదానం లేని దయనీయ పరిస్థితి ఉత్పన్నమైంది. విద్యార్థులు, క్రీడాకారులు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఫేకర్ సంస్థ యాజమాన్యం కి మొర పెట్టుకున్నా ఫలితం శూన్యం కావడంతో బలివాడ రమేష్ రీ యూనియన్ ఆఫ్ గరివిడి సభ్యులు తో కలసి మంత్రి నారా లోకేష్ కి,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కి విన్నవించారు. వారు వినతులు మేరకు లోకేష్ ఆదేశాలు తో గరివిడి కి ఆటస్థలం మంజూరు అయ్యింది. ఈ మేరకు ప్రభుత్వం నుండి క్రిడా మైదానం మంజూరు ఉత్తర్వులు జారీ అయ్యాయి.క్రీడా వికాస్ కేంద్రం ద్వారా కోడూరు పంచాయతీ లో ఆటస్థలం నిర్మించనున్నట్లు లిఖితపూర్వక ఉత్తర్వులు అందాయి. ఆట స్థలం మంజూరు చేయడం తో బలివాడ రమేష్ కృషి ఫలించిందని ఆయన్ని పలువురు అభినందించారు.

## డ్రగ్స్ రహిత సమాజావిష్కరణకు యువత పాటుపడాలి

గరివిడి సెప్టెంబర్, 4 ప్రభాత వార్త




మాదక ద్రవ్యాలు లేని సమాజ ఆవిష్కరణ కు యువత పాటు పడాలని చీపురుపల్లి ఆర్ డి ఓ ఆశయ్య పిలుపునిచ్చారు. విద్యార్థులు తలచుకుంటే ఎంతటి అసాధ్యానైనా సుసాధ్యం చేయగలరని ఆయన స్పష్టం చేశారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సాయంత్రం డ్రగ్స్ లేని సమాజం,ర్యాగింగ్ రహిత కళాశాల వాతావరణం అన్న అంశాలపై ప్రత్యేక సదస్సు జరిగింది. సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన ఉపన్యసించారు. విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండటం తో పాటు సమాజాన్ని చైతన్య పరచాలని కోరారు.అలాగే కళాశాలలో ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అవంతీస్ కళాశాలలో ర్యాగింగ్ లేకపోవడం ముదావహం అని ఆయన ప్రశ్నించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కర్ రావు అధ్యక్షత న జరిగిన సమావేశంలో చీపురుపల్లి డి ఎస్ పి సూరాడ రాఘవులు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ తో తమ బంగారు భవిష్యత్తు ని నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ తో ఆరోగ్యాన్ని పాడు చేసుకోకూడదని తెలిపారు. కార్యక్రమంలో గరివిడి ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ చింత బంగార్రాజు, చీపురుపల్లి సి ఐ జి శంకర రావు, గరివిడి ఎస్ ఐ బి.లోకేశ్వర రావు,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనా ధికారి గరికపాటి అనీల్ కుమార్ తదితరులు పాల్గొని ర్యాగింగ్, మాధకద్రవ్యాలపై పలు అంశాలు వివరించారు.

## అంతర్ రాష్ట్ర డిఎస్సి ఎన్జీవో బృందం ప్రకృతి సేద్య పరిశీలన



పాచిపెంట, సెప్టెంబర్, 4 ప్రభాత వార్త

ప్రకృతి సేద్యం వలన లాభాలు అంతర పంటల వలన కలిగే ఫలితాలను తెలుసుకోవడం కోసం మహారాష్ట్ర చతిస్గడ్ మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్ నుండి 16 మంది సభ్యులతో కూడిన డీఎస్సీ ఎన్జీవో బృందం పాచిపెంట మండలంలో పర్యటించింది ఈ సందర్భంగా అమ్మ వలస కర్రివలస గ్రామాలలో అమలవుతున్న ప్రకృతి సేద్య పనులను పరిశీలించారు. మహిళా రైతులు ఆల్తి సరస్వతమ్మ లండ సుమలత లతో మాట్లాడి ప్రకృతి సేద్య అనుభవాలను తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాల నుండి ప్రకృతి సేద్యం చేస్తున్నామని ముఖ్యంగా ప్రకృతి సేద్యంలో మొక్కజొన్న మరియు పత్తి పంటలలో ఆకుకూరలు చోడి వేరుశనగ మినుములు వంటివి కంది ఆముదం గట్ల మీద నాటుకోవడం వలన ప్రధాన పంటకు కావలసిన పెట్టుబడి అంతర పంటల ద్వారా సంపాదించవచ్చని గత సంవత్సరం 15 వేల రూపాయలకు పైగా అదనపు ఆదాయాన్ని పొందామని వివరించారు .ఈ సందర్భంగా ప్రకృతి సేద్య రీజనల్ ట్రైనింగ్ ఆఫీసర్ హేమ సుందర్ మాట్లాడుతూ ఏకపంట విధానాన్ని దీనివలన నేల లోపల బయట జీవవైవిధ్యం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రకృతి సేద్యంలో నవధాన్యాలు కీలకమని పశువుల పెంట కనీసం 10 టన్నులు వేసుకోవాలని తదుపరి జీవామృతాలు కషాయాలు తయారు చేసుకుని వాడుకుంటే రసాయన ఎరువులు పురుగుమందులపై ఆధారపడాల్సిన అవసరం లేదని రైతులు బృంద సభ్యులకు వివరించారు. ప్రకృతి సేద్య జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ పురుగులు తెగుళ్ల నివారణకు నీమాస్త్రం పంచ పత్ర కషాయం దశపర్ని వంటి ఉపయోగపడతాయని జిల్లేడు కషాయం పిచికారి చేసుకుంటే జిల్లేడు లో ఉన్నటువంటి పోషకాలు పంటల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని వరి పత్తి పంటలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని జిగురు ఆటలను ఏర్పాటు చేయడం ద్వారా పత్తి పంటలో ఉన్న రసం పీల్చు పురుగులను నివారించవచ్చని తెలిపారు. అనంతరం జీవామృతం తయారీ జిల్లేడు కషాయం తయారీ లను బృంద సభ్యులకు వివరించారు. వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు మరియు ఎంఎస్ఎఫ్ దేవి ప్రసాద్ ప్రకృతి సేద్య ఎం టీ, సి అర్ పి మరియు ఐసిఆర్పీలు పాల్గొన్నారు.

## గాయపడిన గిరిజన యువకుడికి చేయూత..
### 28,200ల ఆర్థిక సహాయం చేసిన స్థానిక వాట్సాప్ గ్రూప్స్ సభ్యులు

కురుపాం, సెప్టెంబర్4 ప్రభాతవార్త



మండల కేంద్రం లోని మంతిని వలసకు చెందిన కోన మురళి ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేసి జీవనం సాగిస్తున్నాడు.ఈ మధ్యన ట్రాక్టర్ ప్రమాదం జరగటంతో మురళి నడుముకి తీవ్రంగా గాయమై మంచానికే పరిమితం కాగా కొడుకు బాధని తట్టుకోలేక తల్లి వరాలమ్మ మృతి చెందింది.వైద్యానికి కూడా ఇబ్బంది పడుతున్న మురళి విషయాన్ని స్థానిక వాట్సాప్ గ్రూప్స్ లో ఆయన్ని ఆదుకోవాలని కోరగా పలు గ్రూప్స్ నుండి సభ్యులు స్పందించి ఆయనకు గురువారం ?28 వేల 200 ను అంద చేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కర్రి శ్రీరామ్మూర్తి నాయుడు, పొట్నూరు రవి కుమార్, ఎస్. రెడ్డి రవి, యస్ సొసైటీ కార్య దర్శి షేక్ గౌస్,లు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## ఎరువులు షాపు తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

దత్తిరాజేరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



మండలపరిధిలో గల మానాపురం.సంతలో ఉన్న కొల్లా నరిసింహ స్వామి ఎరువులు షాపును విజిలెన్స్ సి.ఐ. బి సింహాచలం. ఆకస్మికంగా తనిఖీ చేశారు వ్యవసాయ అధికారి అనురాధతో కలిసి షాపును గురువారం.తనిఖీ చే సారు ముందుగా షాపులో ఉన్న రికార్డులు మరియు స్టాకు.నిల్వ లును పరిశీలించారు గు డవన్.కువెళ్లి ఎరువులును తనిఖీ చేశారు రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలన్నారు

## ఎరువులు షాపులు తనిఖీ చేసిన విజిలెన్స్, వ్యవసాయ అధికారులు



రామభద్రపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

రామభద్రపురం మండలం, రామభద్రపురం గ్రామములో శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, ఎరువులు దుకాణం నందు విజిలెన్స్, ఎన్ఫోర్సమెంట్ మరియు వ్యవసాయ శాఖ వారు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. రికార్డులు మరియు స్టాక్ వివరాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అధిక ధరలు కమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడిన తెలిపారు. రైతులు తప్పనిసరిగా కొనుగోలు చేసిన వాటికి బిల్లు తీసుకోవలెను అని తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ సిఐ గారు బి సింహాచలం సిబ్బంది తిరుపతి రావు,కామేశ్వరరావు గారు వ్యవసాయ శాఖ సిబ్బంది అమరా శివ, ల్జవెంకటరమణ పాల్గొన్నారు.

## ఎల్ఐసీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు..

శృంగవరపుకోట,సెప్టెంబర్4,ప్రభాతవార్త



ఎల్ఐసీ 69వ వార్షికోత్సవ సందర్భంగా ఎస్.కోట ఎల్ఐసీ బ్రాంచ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇన్సూరెన్స్ ఫర్ ఆల్ 2047 విషయంపై నిర్వహించిన పోటీల్లో పట్టణంలో ఉన్న పలు పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.ఇందులో మహంతి కౌముది గ్లోబల్ పాఠశాలకు చెందిన తొమ్మిదివ తరగతి చదువుతున్న ఎండి నిషా ఫాతిమా,పదో తరగతి చదువుతున్న ఎస్.తేజశ్రీ ఉత్తమ ప్రతిభను కనబరిచారు.వ్యాసరచన పోటీల్లో సత్తా చాటిన ఇద్దరకు ఎల్ఐసీ కోఆర్డినేటర్ సతీష్, బ్రాంచ్ మేనేజర్ రాకేష్ వర్మలు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతి మోహంతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కురుపాంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



కురుపాం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురుపూజోత్సవం నిర్వహించారు. గురువారం ప్రధానోపాధ్యాయులు తోట శంకర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించారు.

## సూపర్ స్కూల్గా జమ్మదేవి పేట మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాల

లక్క వరపు కోట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



మండలం లోని జమ్మదేవి దేవి పేట గ్రామ కేంద్రం గా నడప బడుతున్న కొత్తవలస మహాత్మా జ్యోతి బా పూలే బి సి బాలికల పాఠశాల విజయనగరం జిల్లా ఎంజెపీ సొసైటీ లో జరిగే అన్ని కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని అన్ని ప్రాజెక్ట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కారణంగా ఈ పాఠశాల ను సూపర్ స్కూల్ గా గుర్తిస్తూ అవార్డును పాఠశాల స్టేట్ సెక్రటరీ మాదవి లత ప్రదానం చేసారు అని ఈ గుర్తింపు పొందడం తమకు ఆనందం గా వుంది అని పాఠశాల ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో అన్నారు గురువారం అయన విలేకర్ల తో మాట్లాడుతూ విజయవాడ లో గడచిన రెండు రోజులుగా జరిగిన ప్రిన్సిపాల్స్ వర్క్ షాప్ లో స్టేట్ సెక్రటరీ మా జమ్మదేవి పేట పాఠశాల ను సూపర్ స్కూల్ గా ప్రకటించి మాకు ఎంతో సంతోషం కలిగించారు అని ఈ గుర్తింపు ఈ అవార్డు రావడానికి కారణం అయినా సిబ్బంది ని విద్యార్థినిల ను ప్రిన్సిపాల్ అభినందించారు ఈ అవార్డు రావడానికి సిబ్బంది ఎంతో కృషి చేశారు అని లైబ్రరీ ఆక్టివిటీస్ సూపర్ చాలంజ్ లో పాఠశాల సోషల్ ఉపాధ్యాయురాలు స్వప్న ప్రియ కి వావ్ (వెల్త్ అవుట్ ఆఫ్ వేస్ట్) ప్రాజెక్ట్స్ లో భాగంగా 9 వ తరగతి కి చెందిన 6 గురు విద్యార్థినిలకు వారికి గైడ్ చేసిన స్టాఫ్ నర్స్ జి ప్రసన్న కి ప్రిన్సిపాల్ వర్క్ షాప్ లో అవార్డు లు మెమంటో లు లభించి నందుకు ప్రిన్సిపాల్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు త్వరలో ఈ పాఠశాల జూనియర్ కాలేజీ కి అప్ గ్రేడ్ కాబోతుంది అని దీని కోసం కృషి చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కి కృతజ్ఞతలు తెలిపారు.

## సినిమా చూసినందుకు మాజీ డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు
### ప్రముఖ నటుడు ఆర్.నారాయణమూర్తి



సాలూరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

నటుడు నిర్మాత డైరెక్టర్ ఆర్.నారాయణమూర్తి తను నటించిన "యూనివర్సిటీ " సినిమా చూసినందుకు మాజీ డిప్యూటీ సీఎం పీడిక. రాజన్నదొరకు మీడియా ముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు.గురువారం సాలూరు పట్టణానికి చేరుకున్న ఆర్.నారాయణమూర్తి మాజీ ఉప ముఖ్యమంత్రిని కలసి తనసినిమా చూడాలని ఆహ్వానం మేరకు పట్టణ సినిమా లక్ష్మీ థియేటర్లో ఇద్దరూ కలిసి యూనివర్సిటీ పిక్చర్ ను వీక్షించారు. అనంతరం నారాయణమూర్తి మాట్లాడుతు "యూనివర్సిటీ" పేపర్ లీక్ అనే సినిమా తీశానని ఇది ఎడ్యుకేషన్ సంబంధించందని అన్నారు.అలాగే రాజన్నదొరను నా సినిమాను చూడాలని విజ్ఞప్తి చేశానని, ఆయన రావడమే కాకుండా థియేటర్ హౌస్ ఫుల్ చేయించినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసి ఆనందం వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఇలాంటి మంచి సినిమాను ప్రేక్షకులను ఆదరించాలని కోరారు.

## ఇద్దరు హెచ్ఎం లకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు
### ఐదుగురు ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి అవార్డులు

నెల్లిమర్ల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డులు లభించాయి. అలుగోలు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా కాంతారావు మాస్టారికి, పారసాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న సిద్ధాంతం త్రినాథరావుకు ఈ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించాయి. అమరావతిలో ఈనెల 5వ తేదీ శుక్రవారం జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా వీరిద్దరూ అవార్డులు అందుకొని ఉన్నారు. గత మూడు దశాబ్దాలకు పైగా వీరిద్దరూ గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గణిత బోధనలో ఆధునిక తరహాలో మెలకువలను వివరిం చడంతోపాటు ఎన్నో ప్రయోగాత్మక బోధనా అంశాల్లో వారి మార్కు చూపించుకొని జిల్లా రాష్ట్ర స్థాయి ఉన్నతా ధికారులతో ఎన్నోసార్లు ప్రశంసలు అందుకున్నారు. కాగా జరజాపు పేటకు చెందిన మాత రామకృష్ణ, కడలి రమేష్ కుమార్ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు. మాత రామకృష్ణ గత ఐదేళ్లుగా డైట్ లెక్చరర్గా సేవలు అందించి ప్రస్తుతం గుర్ల మండలం చింతలపేట ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. కడలి రమేష్ కుమార్ గరివిడి మండలం తోండ్రంగి ఉన్నత పాఠశాలలో ఇటీవల కాలం వరకు ప్రధానోపాధ్యాయ బాధ్యతలు నిర్వర్తించి ప్రస్తుతం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. అలాగే రామతీర్థం పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఆల్తి వెంకటరమణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణంరాజు, పినతరిమి పాఠశాల సెకండరీ టీచర్ గీత లకు కూడా జిల్లాస్థాయి అవార్డులు దక్కాయి. అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులను సహచర ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

05-09pg10exHMNWJQE.qxd:05-09pg10exHMNWJQE.qxd 1/1/02 7:31 AM Page 1



# వరల్డ్ నం.1 బుమ్రా




## బౌలర్ల ఐసిసి ర్యాంకింగ్స్

## టాప్ లేపిన ముగ్గురు హీరోస్





**న్యూఢిల్లీ:** బౌలింగ్‌లో భారత్‌తో పాటు, వివిధ దేశాలకు ప్లేయర్లు టాప్ రేపారు. ఐసీసీ విడుదల చేసిన బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ముగ్గురు ప్లేయర్లు సత్తాచాటారు. ఈసారి మూడు ఫార్మాట్‌లు టెస్ట్, వన్డే, టీ20లలో ముగ్గురు వేర్వేరు బౌలర్లు ప్రపంచంలో నంబర్ 1 స్థానానికి చేరుకున్నారు. టెస్టుల్లో భారత్‌కు చెందిన జస్ప్రీత్ బుమ్రా, వన్డేల్లో దక్షిణాఫ్రికాకు చెందిన కేశవ్ మహారాజ్, టీ20లో న్యూజిలాండ్‌కు చెందిన జాకబ్ డఫీ అగ్రస్థానంలో ఉన్నారు. భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం టెస్ట్ క్రికెట్‌లో నంబర్ 1 బౌలర్‌గా నిలిచాడు. అతడి వద్ద 889 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. బుమ్రా కెరీర్‌లో అత్యధికంగా 908 రేటింగ్ పాయిం ట్లను 2025లో ఆస్ట్రేలియాపై సిడ్నీ టెస్టులో సాధించాడు. తన స్పెషల్ బౌలింగ్ శైలి, పర్ఫెక్ట్ యార్కర్లకు బుమ్రా ప్రసిద్ధి. అతని బౌలింగ్‌తో ఎన్నోసార్లు మ్యాచ్‌ను మలుపు తిప్పి భారత్‌కు విజయాన్ని అందించాడు. ముఖ్యంగా విదేశీ పిచ్‌లపై అతడి ప్రదర్శన టీమిండియాకు పెద్ద బలంగా మారింది. ఇక వన్డేలో కేశవ్ మహారాజ్ సత్తా చూపించాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా స్పిన్ బౌలర్ కేశవ్ మహారాజ్ నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం అతనికి 671 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. అతని కెరీర్‌లో అత్యధికంగా 741 రేటింగ్ పాయింట్లను 2023లో కోల్‌కతాలో ఆస్ట్రేలియాపై సాధించాడు. మహారాజ్ తన కంట్రోల్డ్ బౌలింగ్, బ్యాట్స్‌మెన్‌లపై ఒత్తిడి పెంచేందుకు పేరుగాంచాడు. వన్డే క్రికెట్‌లో తన ఖచ్చితత్వం, ఓర్పుతో అనేక కీలక మ్యాచ్‌లలో తన జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. అలాగే టీ20లో నంబర్ 1 స్థానాన్ని జాకబ్ డఫీ కైవసం చేసుకున్నాడు. టీ20 అంతర్జాతీయ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ జాకబ్ డఫీ మొదటి స్థానానికి చేరుకున్నాడు. అతని ఖాతాలో 717 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. అతని కెరీర్‌లో అత్యధికంగా 750 రేటింగ్ పాయింట్లను 2025లో హరారేలో దక్షిణాఫ్రికాపై సాధించాడు. డఫీ తన వేగవంతమైన బౌలింగ్, స్వింగ్, డెత్ ఓవర్లలో కంట్రోల్డ్ కు పేరుగాంచాడు. అతని బౌలింగ్‌లో వైవిధ్యం బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెడుతోంది.

## వరల్డ్ నంబర్ 1గా షూటర్ సురుచి



**న్యూఢిల్లీ:** ప్రపంచ నంబర్ 1 మహిళా ఎయిర్ పిస్టల్ షూటర్‌గా 19 ఏళ్ల సురుచి సింగ్ నిలిచింది. తాజా ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ షూటర్‌గా రికార్డుకెక్కింది. ప్రపంచ కప్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన తర్వాత, భారత యువ షూటర్ సురుచి తన కెరీర్‌లో తొలిసారిగా మహిళల ఎయిర్ పిస్టల్‌లో ఈ ర్యాంక్‌ను సాధించింది. 4162 పాయింట్లతో సురుచి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాతి స్థానాల్లో ఉన్న ముగ్గురు చైనా షూటర్లను అధిగమించింది. ఈ సంవత్సరం ఆమె సీనియర్ అంతర్జాతీయ అరంగేట్రం చేసి వరుసగా 3వ్యక్తిగత ప్రపంచకప్ టైటిళ్లను గెలుచుకోవడంద్వారా తన కెరీర్‌కుఅద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఈ విజయం భారత షూటర్ సురుచికి తన తొలి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు సిద్ధమవుతున్న తరుణంలో ఆత్మవిశ్వాసాన్ని మరింతగా పెంచుతుంది. ఇకపారిస్ ఒలింపిక్స్ పతక విజేత మనుభాకర్ ప్రస్తుతం మహిళల ఎయిర్ పిస్టల్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 1988 రేటింగ్‌తో ఆరో స్థానంలో ఉంది. అలాగే ఆసియా ఛాంపియన్ అయిన సిఫ్ట్ కౌర్ సమ్రా, మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ విభాగంలో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మొదటి మూడు స్థానాల్లో ఉన్న ఏకైక భారతీయ షూటర్. ఆమె ప్రస్తుతం 3034 రేటింగ్‌తో ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది. నార్వేకు చెందిన మ్యానిచ్ ప్రపంచ కప్ ఛాంపియన్ జీనెట్ హెగ్ డ్యూస్టాడ్ తర్వాత ఆమె ఉంది.




## హాకీ ఆసియా కప్.. కొరియాతో భారత్ మ్యాచ్ డ్రా

**న్యూఢిల్లీ:** హాకీ ఆసియా కప్-2025, సూపర్ 4లో కొరియాతో జరిగిన మ్యాచ్‌ను భారత్ 2-2తో డ్రా చేసుకుంది. పురుషుల ఆసియా కప్ రాజ్‌గిర్ 2025లో భారత పురుషుల హాకీ జట్టు విజయయాత్రకు అవాంతరం ఏర్పడింది. కొరియా తమ తొలి సూపర్ 4 గేమ్‌ను 2-2తో డ్రాగా ముగించింది. భారత్ తరపున హార్దిక్ సింగ్ (8), మన్దీప్ సింగ్ (53) గోల్స్ సాధించగా, కొరియా తరపున జిహున్ యాంగ్ (12), హైయోన్ హాంగ్ కిమ్ (14) గోల్స్ చేయడంతో, భారత్ ఒకే ఒక్క పాయింట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. రెండవ మరియు ఏడవ నిమిషాల్లో వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకోవడం ద్వారా భారత్ ఆరంభాన్ని ఇచ్చింది.

8వ నిమిషంలో, సుఖ్జీత్ సింగ్ మిడ్‌ఫీల్డ్‌లో బంతిని గెలిచి హార్దిక్ సింగ్ (8)కి ఆడాడు. కొరియా వరుసగా 2 గోల్స్ చేసి పోటీలో ఆధిక్యాన్ని సంపాదించుకుంది. 12వ నిమిషంలో జుగ్‌రాజ్ సింగ్ చేసిన ఫౌల్ కారణంగా కొరియాకు పెనాల్టీ స్ట్రోక్ లభించింది. జిహున్ యాంగ్ (12) షాట్‌తో కొరియా పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. రెండవ క్వార్టర్ రెండు జట్ల మధ్య హోరాహోరీగా సాగింది. 22వ నిమిషంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ లాంగ్ పాస్ ఆడగా కొరియా గోల్ కీపర్ బలమైన సేవ్‌తో ఎదుర్కొన్నాడు. మూడవ క్వార్టర్ కూడా కొరియా స్వల్ప ఆధిక్యంలో నిలిచింది.

53వ నిమిషంలో, సుఖ్జీత్ సింగ్ కొరియా రక్షణ ద్వారా మన్దీప్ సింగ్ (53) కు సరైన పాస్ ఇచ్చి ఆటను మళ్ళీ సమం చేశాడు. ఆ తర్వాత భారతదేశం మరియు కొరియా రెండింటికీ పెనాల్టీ కార్నర్లు వచ్చాయి, కానీ వారు విజయ గోల్ సాధించలేకపోయారు. రెండు జట్లు చాలా పోటీతత్వంతో నాలుగు క్వార్టర్ల తర్వాత డ్రాగా ముగించాయి.

## యుఎస్ ఓపెన్‌లో సెమీఫైనల్‌కు బాంబ్రీ జంట

**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్-2025లో పురుషుల డబుల్స్ విభాగంలో యుకీ భాంబ్రీ-వీనస్ జోడీ తొలి గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్‌కు చేరుకుంది. న్యూజిలాండ్‌కు చెందిన మైఖేల్ వీనస్‌తో కలిసి భంబ్రీ అనుభవజ్ఞులైన ద్వయం నికోలా మెక్టిక్-రాజీవ్ రామ్‌లపై 6-3, 6-7, 6-3 తేడాతో మూడు సెట్ల విజయాన్ని నమోదు చేశాడు. ఇండో కివీ జంట నాల్గవ గేమ్‌లో తొలి బ్రేక్ సంపాదించి, ప్రత్యర్థులపై ప్రారంభంలోనే ఒత్తిడి పెంచడంతో మ్యాచ్‌కు మంచి ఆరంభం లభించింది. వారు మ్యాచ్‌లో తొలి బ్రేక్ పాయింట్‌ను వదులుకోవడంతో తదుపరి ఆటలోనే వారికి సవాలు ఎదురైంది, కానీ చివరికి వారు దానిని కాపాడుకుని తమ ఆధిక్యాన్ని కొనసాగించారు. తొమ్మిదవ గేమ్‌లో ఇండో కివీ జంట మరో బ్రేక్ పాయింట్ అవకాశాన్ని కాపాడుకుంది. కొద్ది పోరాటం తర్వాత మ్యాచ్ యొక్క ప్రారంభ సెట్‌ను కైవసం చేసుకున్నారు. రెండు జతలు ఒక్కొక్క బ్రేక్ కోల్పోవడం, ఇతర సర్వింగ్ గేమ్‌లలో కూడా సుఖంగా కనిపించకపోవడంతో రెండవ సెట్‌లో కూడా సర్వ్‌లతో ఈ పోరాటం కొనసాగింది. అయితే, రెండు జతలు ఒకరి బలమైన రిటర్న్ గేమ్‌ను మరొకరు రద్దు చేసుకున్నారు మరియు రెండవ సెట్‌లో టైబ్రేక్‌ను బలవంతంగా సాధించారు, దీనిని రాజీవ్ మరియు మెక్టిక్ 8-6 తేడాతో గెలుచుకున్నారు. చివరి సెట్‌లో ఏడవ గేమ్ వరకు ఎటువంటి బ్రేక్‌లు ఇవ్వలేదు. కానీ, పరిస్థితులు మారిపోయాయి, ఇండోకివీ జంట చివరి సెట్‌ను గెలుచుకుని కీలకమైన 5-3 ఆధిక్యాన్ని సాధించింది, ఏడు బ్రేక్ పాయింట్లను కాపాడుకుని చివరికి గేమ్‌ను కైవసం చేసుకుని చివరి నాలుగు స్థానాల్లో చోటు సంపాదించాడు.



## క్వాలిఫయర్స్‌లో విజయంతో ప్రారంభించిన భారత్

### 2-0 తేడాతో బహ్రెన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి అండర్ 23, ఆసియా కప్-2026 క్వాలిఫయర్స్ ప్రచారాన్ని భారత్ విజయంతో ప్రారంభించింది. ఖతార్‌లోని దోహాలో గురువారం జరిగిన మ్యాచ్‌లో బహ్రెయిన్‌పై 2-0 తేడాతో భారత్ ఫుట్‌బాల్ జట్టు గెలుపొందింది. గ్రూప్ బీ యొక్క మొదటి ఆటలో భారత్ మూడు పాయింట్లను నమోదు చేయడంతో ముహమ్మద్ సుహైల్, చింగాంగ్‌బామ్ శివల్డో సింగ్ రెండు గోల్స్ చేశారు. 31వ నిమిషంలో సుహైల్ అద్భుతమైన సోలో స్ట్రైక్‌తో భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. రెండవ అర్ధభాగంలో, సయ్యద్ మహమూద్ అల్మూసావి ఆఫ్‌సైడ్ కారణంగా గోల్ చేయకపోవడంతో, బహ్రెయిన్ ఈక్వలైజర్ కోసం తీవ్రంగా ప్రయత్నించింది. చివరి నిమిషంలో శివల్డో చేసిన గోల్‌తో భారత్ మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. కాగా బ్లూ కోల్ట్స్ ఈ టోర్నమెంట్‌కు ఎప్పుడూ అర్హత సాధించలేకపోయింది. చరిత్ర సృష్టించే ప్రతిభ ఉన్న భారత జట్టుకు ఇది జీవితకాల అవకాశం. గ్రూప్ విజేతలు మరియు 11 గ్రూపుల నుండి ఉత్తమంగా రెండవ స్థానంలో నిలిచిన నాలుగు జట్లు ఎఎఫ్‌సి అండర్ 23 ఆసియా కప్ 2026కి అర్హత సాధిస్తాయి. సౌదీ అరేబియా ఇప్పటికే ఆతిథ్య దేశంగా టోర్నమెంట్‌కు అర్హత సాధించింది. క్వాలిఫయర్స్‌లో మిగిలిన 15 స్థానాల కోసం మొత్తం 44 జట్లు పోటీపడుతున్నాయి, ఒక్కొక్కటి నాలుగు గ్రూపులుగా విభజించబడ్డాయి.

## జీఎస్టీ మార్పులు రియాల్టీ, నిర్మాణరంగాలకు ఊతం!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కేంద్రం ప్రభుత్వం జీఎస్టీలో మార్పులు చేస్తూ ప్రకటించిన రెండు శ్లాబుల నిర్ణయం రియల్ ఎస్టేట్‌కు ఊతం లభిస్తుందని రియాల్టీ రంగ అంచనా. నిర్మాణరంగంలోని పలు వస్తువుల ధరలకు సంబంధించిన శ్లాబ్‌ను మార్చడంతో ఇన్‌పుట్ ఖర్చులు తగ్గుతాయని పేర్కొంటున్నారు. భారత్, ఆగ్నేయాసియా, పశ్చిమ ఆసియా, ఆఫ్రికా సీబీఆర్ఈ అధ్యక్షుడు, సీఈవో అన్షుమాన్ జీఎస్టీ మార్పుతో వ్యయ ప్రభావాలను హైలెట్ చేశారు. సిమెంట్, స్టీల్, ఇతర ఇన్‌పుట్స్ సాధారణంగా మొత్తం నిర్మాణ వ్యయంలో 40నుంచి 45 శాతం వాటా కలిగి ఉంటాయని తెలిపారు. దాంతో తగ్గింపు ప్రాజెక్ట్ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుందని పేర్కొన్నారు. డెవలపర్లు ఇప్పుడు పొదుపులో కొంత భాగాన్ని గృహ కొనుగోలుదారులకు బదిలీ చేయవచ్చని, దాంతో గృహాలను కొనుగోలు చేసే అవకాశం పెరగడంతో అన్నిరంగాల్లో డిమాండ్‌ను పెంచుతుందన్నారు. పండుగ సీజన్‌లో సరైన సమయంలోనే జీఎస్టీ సంస్కరణలు వచ్చాయి. గృహాభివృద్ధి, మౌలిక సదుపాయాల ఆధారిత ఆర్థిక వృద్ధిపై ప్రభుత్వ విస్తృత దృష్టికి ప్రభుత్వ చర్యలు ఊతమిస్తాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. హీరానందాని గ్రూప్, నరేడ్కో నేషనల్ ఛైర్మన్ నిరంజన్ హిరనందని కేంద్రం నిర్ణయాన్ని భారతీయ వినియోగదారులకు 'పండుగ కానుక'గా, ఆర్థిక వ్యవస్థకు వ్యూహాత్మక ప్రోత్సాహకంగా అభివర్ణించారు. 'అందరికీ గృహనిర్మాణం' అనే ప్రభుత్వ కల సాకారానికి ఊతమిస్తుందని తెలిపారు. డెవలపర్లకు మాత్రమే కాకుండా వినియోగదారులకు, గృహనిర్మాణ రంగానికి దేశ దీర్ఘకాలిక వృద్ధికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇలాంటి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, నరేడ్కో జాతీయ అధ్యక్షుడు జీ హరిబాబు మాట్లాడుతూ జీఎస్టీ హేతుబద్ధీకరించడం రియల్ ఎస్టేట్,నిర్మాణరంగం, అనుబంధ రంగాల పరిశ్రమలకు ఉపశమనం కల్పిస్తుందని హరిబాబు తెలిపారు.

## మారుతి సరికొత్త 'విక్టోరిస్'

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ..దేశీయ మార్కెట్లోకి సరికొత్త 'విక్టోరిస్' మోడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మధ్యస్థాయి ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను ప్రవేశపెట్టినట్టు కంపెనీ ఎండీ, సీఈవో హిసాచీ టకెచి తెలిపారు. ప్రస్తుతం సంస్థ ఫ్రాంక్స్, బ్రెజ్జా, జిమ్నీ, గ్రాండ్ విటారా మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్న విషయం తెలిసిందే. గడిచిన నాలుగేండ్ల కాలంలో కంపెనీ మొత్తం విక్రయాల్లో ఎస్‌యూవీ వాటా మూడింతలు పెరిగి 8.9 శాతం నుంచి 28 శాతానికి ఎగబాకిందన్నారు. ఈ నేపథ్యంలో ఎంట్రీఎస్‌యూవీని ప్రవేశపెట్టినట్టు చెప్పారు. హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్, హోండా ఎలివేట్‌లకు పోటీగా సంస్థ ఈ నూతన మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు ధర సంస్థ వెల్లడించలేదు. అయినప్పటికీ ఈ కారును తీర్చిదిద్దడానికి రూ.1,240 కోట్ల మేర పెట్టుబడి పెటినట్టు ప్రకటించింది.

## జీఎస్టీతో ఇవి కార్ల సేల్స్‌కు బూస్టప్..!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జీఎస్టీ రేట్‌శ్లాబ్‌ల హేతుబద్దీకరణతో విద్యుత్ కార్లకు మంచి మద్దతు లభించింది. దీనివల్ల ఇఎంఐల భారం కూడా తగ్గుతుందని, కార్ల మొత్తం విలువలపై విధించే జీఎస్టీ కూడా ఐదుశాతానికి కుదించడంతో దేశంలో విద్యుత్ వాహనాలకు డిమాండ్ పెంచే లక్ష్యంతోనే కేంద్రం ఈనిర్ణయం తీసుకుందని అంచనా. ప్రస్తుతం 18శాతం ఉన్న జిఎస్టీని ఇకపై ఐదుశాతానికి తెచ్చారు. అయితే చిన్న స్థాయి పెట్రోలు డీజిల్‌కార్లనుంచి పోటీ మాత్రం తప్పదన్న అంచనాలున్నాయి. ఈకార్లకు 18శాతం జీఎస్టీ అమలవుతోంది. జీఎస్టీ మండలి సమావేశానికి ముందు విద్యుత్‌కార్లు 20 లక్షలు, 40 లక్షలు పైబడిన వాటికి 18శాతం ఉంటుం దని, 40లక్షల కార్లకు 28శాతం ఉంటుందన్న అంచనాలు వెలువడ్డాయి. అయితే అందరి అంచనాలు తల్లకిందులుచేస్తూ ఈవీ పరిశ్రమకు మద్దతిస్తూ ఐదుశాతానికి తెచ్చింది. ఈవీకార్లపై ఐదుశాతం జిఎస్టీని వసూలు చేయడం అనేది కర్బన ఉద్గారాలను తగ్గించేదిశగా కేంద్రం వెళుతోందని తెలుస్తు న్నదని, ఇది స్వాగతించాల్సిన తరుణమని టాటా ప్యాసింజర్‌విద్యుత్‌కార్ల విభాగం ప్రెసిడెంట్ శైలేష్‌చంద్ర అన్నారు. మహీంద్ర మహీంద్ర ఈడీ సిఇఒ రాజేష్ జెజూరికర్ మాట్లాడుతూ ఐదుశాతం జీఎస్టీ ఆమోదనీయ నిర్ణమని అన్నారు. భారత విద్యుత్ ఆటోమొబైల్ డివిజన్‌కు ఈ నిర్ణయం ఇపుడు ఎంతో అవసరం అని ప్రభుత్వం ఈదిశగానే నిర్ణయించిందన్నారు. నిజానికి టాటామోటార్స్,వమీంద్ర అండ్ మహీంద్రాలే దేశంలో ఈవీఇకార్ల ఉత్పత్తిలో ముందున్నాయి. అయితే లగ్జరీ కార్ల తయారీ సంస్థలు వోల్వో కార్ ఇండియా జ్యోతి మల్హోత్ర మాట్లాడుతూ ఈవీ విబాగంలో ఐదుశాతం జిఎస్టీ విధింపు అనేది విద్యుత్ ఇంధనాన్ని ప్రభుత్వం ప్రోత్స హిస్తున్నట్లయిందన్నారు.



వాణిజ్యం

## దీపావళి కొనుగోళ్లకు కేంద్రం జిఎస్టీ గిఫ్ట్!

**ముంబయి,సెప్టెంబరు 4:** జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణతో రానున్న దీపావళి సామాన్లు అందుబాటుధరల్లోకి వస్తాయని ట్రేడర్లఅంచనా. ఇక పండగ విక్రయాలు కొంతమేర ఊపందుకుంటాయని అంచనా. ప్రత్యేకించి మిఠాయి బాక్సులు, పూజా సామగ్రినుంచి ఆభరణాలు, వంటింటి సామాన్లు కార్లు ఇలా ఒకటేమిటి దీపావళి షాపింగ్‌కార్ట్‌లో అన్నీ కూడా కొంత ధరలు తగ్గుతాయని అంచనా. జిఎస్టీ మండలి ప్రకటించిన జిఎస్టీ 2.0 సంస్కరణలు పన్నుల వలయాన్ని మరింత సులభతరంచేసింది. ఒకరకంగా చెప్పాలంటే దీపావళి గిఫ్ట్ అనే బడా పారిశ్రామికవేత్తలు కూడా పేర్కొంటున్నారు. కేవలం రెండే రెండు శ్లాబ్‌లు అంటే ఐదు, 18శాతం మాత్రమే ఉంటాయి. 40శాతం మాత్రం విలాసవస్తువులకోసం కొత్తశ్లాబ్ సృష్టించారు. దీపావళి బాస్కెట్‌లో మిఠాయిలు, పండుగ తినుబండారాలు మరింత చౌక అవుతాయి. యుహెచ్‌టి పాలు, పన్నీరుపై జీఎస్టీ తొలగించగా వెన్న, నెయ్యి, జున్ను వంటి వాటిని 14నుంచి ఐదుశాతానికి తెచ్చారు. ఇక తీపితినుబండారాలు, కన్ఫెక్షనరీ ఉత్పత్తులు,చాకొలేట్లు, కోకో ఆధారిత ఉత్పత్తులు, ఐస్‌క్రీమ్‌లు గతంలో 18శాతం ఉంటే ఇపుడు ఐదుశాతానికి వచ్చాయి. ఐస్‌క్రీమ్, ఇతర శీతల ఉత్పత్తులుకూడా ఐదుశాతానికి వచ్చాయి. స్నాక్స్, నమ్‌కీన్స్ భుజియా, మిక్స్‌ర్లు, పాస్తా, బిస్కట్లు, కేకులు, పాస్ట్రీస్, బేకరీ ఉత్పత్తులు అన్నీ కూడా ఐదుశాతం కిందకే వచ్చాయి. డ్రైఫ్రూట్స్ అంటే ఆలమండ్స్, పిస్థాచియోస్, క్యాష్యూస్, డ్రైడ్ ఫిగ్స్, డేట్స్, సిట్రస్ పండ్లు 12శాతం కాకుండా ఐదుశాతానికి వచ్చాయి. పండ్ల రసాలు, జామ్‌లు, స్క్వాష్‌లు, కొబ్బరినీళ్లు వంటి కూడా ఐదుశాతానికి వచ్చాయి. కొవ్వొత్తులు, చేతితయారీ కొవ్వొత్తులు, హరికేన్ లాంటర్లు, ఇతర లైటింగ్ ఉత్పత్తులు కూడా ఐదుశాతానికి చేరాయి. చెక్క, రాయి, ఇత్తడి, సిరమిక్, గ్లాస్, ఇతర లోహ విగ్రహాలు, సుందరీకరణ ఉత్పత్తులుకూడా ఐదుశాతంలోనే ఉన్నాయి. ఇక కాస్మెటిక్స్, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు సబ్బులు, షాంపూలు, హెయిరాయిల్, టూత్‌పేస్ట్, టాల్కమ్ పౌడర్, షేవింగ్‌క్రీమ్‌లపై ఐదుశాతం జీఎస్టీమాత్రమే ఉంటుంది.

## జిఎస్టీ మార్పులు స్వాగతించిన కార్పొరేట్ దిగ్గజాలు



**ముంబయి, సెప్టెంబరు 4:** ప్రధాని మోదీ ప్రకటించిన దీపావళి కానుక అద్భుతంగా ఉందని, ప్రతి భారతీయుడికి ఇది అతిపెద్ద దీపావళి కానుక అని దిగ్గజ పారిశ్రామికవేత్త హర్ష్ గోయెంకా కొనియాడారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ప్రతి భారతీయుడికి ఇది అతిపెద్ద దీపావళి గిఫ్ట్. నిత్యావసర వస్తువులు, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు చెందిన పరికరాలపై జీఎస్టీ తగ్గింది. ఇప్పుడు కిరాణ సామగ్రి తక్కువగా దొరుకుతుంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చు చాలా వరకు తగ్గుతుంది. విద్య అందుబాటు ధరలో లభిస్తుంది. రైతులకు మద్దతు లభిస్తుంది. మొత్తంగా తదుపరి జీఎస్టీ అంటే జీవన సౌలభ్యం + ఆర్థిక వ్యవస్థకు ఊతం అని హర్ష్ గోయెంకా పోస్ట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా సైతం స్పందించారు. వేగవంతమైన సంస్కరణల వినియోగం, పెట్టుబడులు వృద్ధికి మార్గాలు. వీటి ద్వారా ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తుంది. ప్రపంచ వేదికలపై భారత దేశ స్వరం ఎక్కువగా వినిపిస్తుంది. ఈ సందర్భంగా లే.. మేలుకో గమ్యం చేరే వరకు విశ్రమించొద్దు అనే స్వామి వివేకానంద మాటలు గుర్తు చేసుకోవాలి. దయచేసి మరిన్ని సంస్కరకణలు తీసుకురండి అని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ఆటోమొబైల్ రంగానికి మంచి ఊతం లభిస్తుందని, జీఎస్టీ తగ్గింపులతో విద్యుత్‌కార్ల కొనుగోళ్లుకూడా పెరుగుతాయని మహీంద్ర అంచనావేసారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.